RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :204 శుక్రవారం , నవంబర్ 14, 2025, పేజీలు -20 వెల :5/-

## పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ

వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ

అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్

అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం

ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం

హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు

ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత,వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం -మిగతా2లో

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదలయింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీక రణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. 2లో

## జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి




-కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో లెక్కింపు

-పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభం

-42 టేబుళ్ల ఏర్పాటు చేసినట్లు

ఆర్వో కర్ణన్ వెల్లడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపునకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆర్వో కర్ణన్ తెలిపారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలోని డీఆర్సీ సెంటర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్ల ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. -మిగతా2లో

## హైదరాబాద్‌లో హై అలర్ట్

•సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు

•పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు




తెలంగాణ పత్రిక ప్రతినిధి: భాగ్యనగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో మెట్రో నగరాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. బస్టాండ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , శంషాబాద్ ఎయిర్ పోర్టులలో విస్తృత తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మతపరమైన ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిటీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్‌పై పోలీసులు నిఘా పెంచారు. ఇక.. దేశంలో ఎక్కడ, ఏ ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి -మిగతా2లో

## ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా

విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా -మిగతా2లో

## ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి



-కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి

-అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను మిగతా2లో

## అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి

కేంద్రానికి మరోమారు లేఖ రాసిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల -మిగతా2లో

## జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుంది

రూ.3.48వేల కోట్ల అప్పులతో ఆర్థిక అత్యాచారం

సిఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ దాసోజు విమర్శలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఎన్ని అక్రమాలు చేసినా జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. బైపోల్స్‌లో ఎంఐఎం కూడా అక్రమాలకు పాల్పడి కాంగ్రెస్‌కు సహకరించిందని ఆరోపించారు. పోలీసులు బోగస్ ఓటింగ్‌కు సహకరించటం ప్రత్యక్షంగా చూశామన్నారు. కాగ్ రిపోర్ట్ సీఎం రేవంత్ రెడ్డి -2లో

## జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల భవిష్యత్

హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి

గెలుపుపై ఎవరి అంచనాలు వారివే

ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం మరో 24 గంటల్లో తేలనుంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా 2లో

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ

మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్డ్పారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. -మిగతా2లో



## పేలుడు ఘటనలో 13కు చేరిన మృతుల సంఖ్య

చికిత్స పొందుతూ మరొకరు మృతి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీలో పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మరణించారు. దీంతో పేలుడు ఘటనలో మరణించిన వారి సంఖ్య 13కి పెరిగింది. సోమవారం సాయంత్రం ఢిల్లీలోని -మిగతా2లో



## ఢిల్లీలో మరోమారు పేలుడు శబ్దం

ఉలిక్కిపడ్డ మహిపాల్‌పూర్ ప్రాంత ప్రజలు

బస్సు టైర్ పేలినట్లు అధికారుల గుర్తింపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఢిల్లీలో పేలుడు ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘటనతో ఢిల్లీ వాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీ కుట్రకు ఉగ్రవాదులు ప్లాన్ చేశారని తేలడంతో నగర వాసులు భయంతో వణికిపోతున్నారు. ఈ క్రమంలో ఎలాంటి పేలుడు శబ్దం వినిపించినాఉలిక్కి పడుతున్నారు. తాజాగా ఢిల్లీలో తాజాగా భారీ -మిగతా2లో

-మొదటి పేజీ తరువాయి

### జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తాంఅని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

## హైదరాబాద్‌లో హై అలర్ట్

దేశంలో ఎక్కడ, ఏ ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లో ఉండటం తీవ్ర కలకలం రేపుతున్న విషయం. ఎన్ఐఏ, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు రాష్ట్రంలో తనిఖీలు చేయగా.. అనుమానిత వ్యక్తులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఉగ్రవాద ఆరోపణలతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. గత అర్ధరాత్రి సయ్యద్ ఇంట్లో సోదాలు జరిపిన గుజరాత్ పోలీసులు.. పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఈగా... రెండు రోజుల క్రితం ఢిల్లీలో భారీ పేలుడు ఘటన దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద నిలిచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీ బ్లాస్ట్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది.

### ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా

పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.

## అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడంతో 14,519 మంది రైతులకు లాభం చేకూరిందని మంత్రి తెలిపారు. కనీస మద్దతు ధర కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు ఔంఈఇఆ, ఔఅఅఈ సంస్థలకు అనుమతి
ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి అనేది రైతులకు నష్టం చేకూరుస్తుందని, ఆ పరిమితిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతం సడలించి, ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని కేంద్రానికి సూచించారు. పత్తి మొక్కజొన్న, సోయాబీన్ రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుంది

అప్పులు భారీగా తెచ్చిన రేవంత్.. ఆర్థిక అత్యాచారానికి పాల్పడ్డారంటూ వ్యాఖ్యలు చేశారు. అనుభవం లేని ముఖ్యమంత్రి ఉంటే.. ఇంతకంటే ఏం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌ను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. హైడ్రా పేరుతో ఆర్ఆర్ టాక్స్‌తో దోపిడీ జరుగుతుందని ఆరోపణలు గుప్పించారు. రెండేళ్ళల్లో రూ.3.48వేల కోట్ల అప్పులు తెచ్చారన్నారు. పార్టీ ఫిరాయింపుల విచారణ సందర్భంగా సందర్శకులు, మీడియాపై నిషేధం సరికాదని అన్నారు. ఇది అసెంబ్లీ స్పీకర్, ముఖ్యమంత్రి రేవంత్ సొంత వ్యవహారం కాదని చెప్పుకొచ్చారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు ఉంది వ్యవహారం అంటూ కామెంట్స్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు , మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్సీలకు ప్రవేశాన్ని నిషేధించడం ఏంటని ప్రశ్నించారు. కేసు వాదిస్తున్న అడ్వకేట్లను సెల్ ఫోన్‌లు తీసుకురావద్దని హుకుం జారీ చేయటం సరికాదన్నారు. స్పీకర్ కార్యాలయం విడుదల చేసిన బులెటిన్ రాజ్యాంగ విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టులో ఫుల్ బెంచ్ వాదనలు జరిగినప్పుడు కూడా సెల్ ఫోన్లు అనుమతిస్తారని తెలిపారు. తక్షణమే బులెటిన్ ఎత్తి వేయాలని స్పీకర్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. ఫిరాయింపు విచారణను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రజలు ప్రత్యక్ష్యంగా వీక్షించే అవకాశమివ్వాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల వాదనల గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వ్యాఖ్యలు చేశారు.

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్ఠతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

-మొదటి పేజీ తరువాయి: మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది. రేవంత్ రెడ్డి విజన్ బోల్డ్, క్లియర్, అచీవబుల్ అని సిస్కో మాజీ సీఈఓ, టెక్ దిగ్గజం జాన్ ఛాంబర్స్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విజన్ పారదర్శకంగా, సాహసోపేతంగా, సాధించగలిగేలా ఉంది. ఆయన చెప్పిన ప్రాజెక్టులు, వాటి సామాజిక ప్రభావం ఎంతో ప్రేరణాత్మకంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిదా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం. . డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా-భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

# ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

-మొదటి పేజీ తరువాయి: బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వటంల్ల÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిథానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తున్నాయి. పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

# జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల భవిష్యత్

-మొదటి పేజీ తరువాయి: సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచేదెవరో శుక్రవారం తేలనుంది. ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమాలో అధికార కాంగ్రెస్ ఉంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రాజకీయ పార్టీల భవిష్యత్ తేల్చనుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ , ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. బిజెపి కూడా గెలిచి తీరాలన్న పట్టుదలతో పోరాడింది. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. సాధారణంగా ఎక్కడైనా ఉప ఎన్నికలో భారీగా పోలింగ్ శాతం నమోదు అవుతుంటుంది. కానీ జూబ్లీహిల్స్‌లో మాత్రం ఒక్క శాతమే ఓటింగ్ పెరగడంతో.. గెలుపు ఎవరిని వరిస్తుందా అనేది తెలియని పరిస్థితి. తామే గెలుస్తామంటూ కాంగ్రెస్ పార్టీ, కాదు కాదు తామే గెలుస్తామంటూ బీఆర్ఎస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సర్వేలు అన్నీ తమ వైపే ఉన్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా.. సైలెంట్ ఓటింగ్ జరిగిందని.. తద్వారా తమ విజయం ఖాయమని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. మొత్తంగా శుక్రవారం మధ్యాహ్నం తుది ఫలితం వెల్లడయ్యే వరకు ఉత్కంఠ తప్పని పరిస్థితి. ఇప్పటికే అధికారులు ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో లెక్కింపు ప్రారంభం కానుంది. పది రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉప ఎన్నికలో లక్షా 94 వేల 632 ఓట్లు పోలయ్యాయి. వీటిని పది రౌండ్లుగా 42 టేబుళ్లపై లెక్కింపు జరుపనున్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, ఆ తర్వాత 103 హోం ఓటింగ్‌లను లెక్కించిన తర్వాత ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. సాధారణంగా 14 టేబుళ్లపై కౌంటింగ్ జరుగుతుంది. ఉప ఎన్నిక కావడం, ఉద్యోగులు అందుబాటులో ఉండడంతో ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేసి త్వరగా లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉదయం 8.45 గంటలకల్లా తొలి రౌండ్ ఫలితం వెల్లడి కానుంది. మధ్యాహ్నం ఒంటి గంటలోపే తుది ఫలితాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని మొత్తం 10 రౌండ్లుగా కొనసాగించనున్నారు. ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించనున్నారు. ఎన్నికల బరిలో 58 అభ్యర్థులతో పాటు నోటాకు పోలైన ఓట్ల సంఖ్యను అధికారులు వెల్లడించనున్నారు. కాగా కౌంటింగ్ కేంద్రంలో పటిష్టమైన మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. దీనికితోడు సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, సాయుధ బలగాలతో 24గంటల పహారా ఉండనుంది. స్టేడియానికి 100 మీటర్ల మేరలో ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. ఎన్నిక ఏదైనా మా వైఖరిలో తేడా ఏమీ ఉండదని జూబ్లీహిల్స్ ఓటర్ మరోసారి నిరూపించారు. ప్రతిసారీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ 50 శాతానికి మించడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 47.49 శాతం పోలింగ్ నమోదు కాగా.. తాజాగా ఉప ఎన్నికలో 48.49 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక్కడ కేవలం ఒక్కశాతం మాత్రమే పోలింగ్ శాతం పెరగడం గమనార్హం. ఉప ఎన్నిక సమయానికి నియోజకవర్గంలో మొత్తం 4.01 లక్షల ఓటర్లు ఉండగా.. లక్షా 94వేల 631 మంది మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు. కేవలం 48.49 శాతం పోలింగ్ మాత్రమే నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు బుధవారం అధికారికంగా ప్రకటించారు. 99,771 మంది పురుషులు ఓటు వేశారు. బస్తీల్లో ఉండే ఓటర్లు ఓటేసేందుకు ఆసక్తి చూపగా, అపార్ట్‌మెంట్లలో ఉన్న ఓటర్లు చాలావరకు ఓట్లు వేయనట్లు తెలుస్తోంది. మరోవైపు కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత ఓటు వేసేందుకు ఉత్సాహం కనబర్చారు. అయితే పోలింగ్ శాతం తగ్గడానికి కారణాలు లేకపోలేదని విశ్లేషకుల అంచనా.. ప్రైవేట్ ఉద్యోగులకు సెలవులు లేకపోవడం, ఓటింగ్ శాతం పెంచడంలో అధికారుల ప్రచార లోపం, పోలింగ్ బూత్‌ల వరకు ఓటర్లను రప్పించడంలో రాజకీయ పార్టీలు విఫలం అయ్యాయనే ఆరోపణలున్నాయి.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

-మొదటి పేజీ తరువాయి: కాగా.. 2025 ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలుకానుంది.

## ఢిల్లీలో మరోమారు పేలుడు శబ్దం

-మొదటి పేజీ తరువాయి: ఢిల్లీలో పేలుడు ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ఘటనతో ఢిల్లీ వాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీ కుట్రకు ఉగ్రవాదులు ప్లాన్ చేశారని తేలడంతో నగర వాసులు భయంతో వణికిపోతున్నారు. ఈ క్రమంలో ఎలాంటి పేలుడు శబ్దం వినిపించినా ఉలిక్కి పడుతున్నారు. తాజాగా ఢిల్లీలో తాజాగా భారీ శబ్దం కలకలం రేపింది. గురువారం ఉదయం ఢిల్లీలోని మహిపాల్‌పూర్ ప్రాంతంలో రాడిసన్ హోటల్ సమీపంలో పెద్ద శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. మరోసారి పేలుడు జరిగిందని ఆందోళన చెందారు. అయితే, అది పేలుడు కాదని అధికారులు తేల్చారు. ఆ శబ్దం బస్సు టైర్ పేలడం వల్ల వచ్చిందిగా తేల్చారు. ఢిల్లీ అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 'మహిపాల్‌పూర్ ప్రాంతంలో రాడిసన్ హోటల్ సమీపంలో భారీ శబ్దం వచ్చిందంటూ అగ్నిమాపక శాఖకు ఉదయం 9:18 గంటలకు ఫోన్ కాల్ వచ్చింది. అప్రమత్తమైన అధికారులు, సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, ఆ శబ్దం టైరు పేలడం వల్ల వచ్చింది. పేలుడు కాదు' అని తెలిపారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

### పేలుడు ఘటనలో 13కు చేరిన మృతుల సంఖ్య

-మొదటి పేజీ తరువాయి: సోమవారం సాయంత్రం ఢిల్లీలోని చారిత్రక కట్టడం ఎర్రకోట సమీపంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. సాయంత్రం 7 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలుడు జరిగింది. ఈ ఘటనలో అక్కడికక్కడే తొమ్మిది మంది మరణించారు. మరో 20 మంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరుసటి రోజు ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. ఇప్పుడు మరో వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మిగతావారికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది.

# జీవన్ రెడ్డిని కలిసిన కలివి వనం చిత్ర దర్శకుడు



**జగిత్యాల పట్టణం**
**(తెలంగాణ పత్రిక) నవంబర్ 13**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కలివి వనం సినిమా దర్శకుడు రాజ్ నరేంద్ర మాజీ మంత్రి జీవన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణం కాపాడాలని కాన్సెప్ట్ తో సినిమా తీయడం అభినందనీయం. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రకృతిని ఏ విధంగా పరిరక్షింప చేయాలని భావంతోని కలివి వనం అనే సినిమా తీయడం దర్శకుడు రాజ్ నరేంద్ర ను అభినందించవలసిన విషయం సమాజం అనేది పర్యావరణంతో ముడిపడి ఉందని చెప్పక తప్పదు. అడవులు గాని గుట్టలు గాని ప్రకృతి మనకు పరిణవిస్తుండే మారుతున్న పరిస్థితులు కాలానికి అనుగుణంగా అటవీ సంపదను హరించడం ఒకవైపు ఇంకోవైపు పర్యావరణ ప్రధానంగా గుట్టలు ఉంటేనే వాటిపై చెట్లు ఉంటాయి మట్టి కొరకు గుట్టలను త్రవ్వి తీయడం ముఖ్యంగా మన జగిత్యాల జిల్లా కేంద్రం తీసుకుంటే జగిత్యాల జిల్లా కేంద్రానికి నలువైపులా ప్రకృతి రమణీయంగా గుట్టలతో నిండి ఉంటుండే అలాంటిది గుట్టలు మట్టి కోసం తవ్వడంతో చెట్లు వృక్షాలు నిర్వీర్యం అవుతున్నాయి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెట్లు, గుట్టలు చెరువులు అన్యక్రాంతం కాకుండా కాపాడుతున్న క్షేత్ర స్థాయిలో పరిరక్షణ కావడం లేదు. దర్శకుడు రాజ్ నరేంద్ర ఇలాంటి కాన్సెప్ట్ తీసుకొని పర్యావరణం పై సినిమా రూపకంగా చూపించడం హృదయ పూర్వక అభినందించ విషయం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రిని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఇలాంటి సినిమాలకు 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు.

# ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి సన్మాన సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,

**తెలంగాణ దినపత్రిక : నవంబర్ 13.**
**బోధన్ పట్టణం:**

బోధన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము శరత్ రెడ్డి ఆధ్వర్యంలోని గురువారం రోజున బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సాలాదారుడుగా పదవి పొందిన సందర్భంగా నిజామాబాద్ మొట్టమొదటిసారిగా విచ్చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గారికి పాత కలెక్టర్ గ్రౌండ్ లో ఘనంగా సన్మాన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు బోధన్ నియోజకవర్గం నుండి 1200 వందల ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, 31 వాహనంలో భారీ ఎత్తున వెళ్లి ఘనంగా సన్మాన సభలో



పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులైన. తూము. శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శిల శంకర్ , శ్రీకాంత్ గౌడ్, ఎబిల్యే గంగారం, హనుమంతరావు ,పాషా బాయ్,



దాము, దబ్బు బాయ్, విష్ణు విష్ణు వర్ధన్ రెడ్డి, లింగారెడ్డి, శంకర్, బిహార్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంద్రేశం రహదారి మరమ్మతులకు 60 లక్షలు-త్వరలో రహదారి విస్తరణ పనులు

**పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 13 తెలంగాణ పత్రిక**

పటాన్చెరు నుండి ఇంద్రేశం మీదుగా పెద్దకంజర్ల వరకు ప్రయాణించే ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభమవనున్నాయని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన పటాన్చెరు పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుండి ఇంద్రేశం మీదుగా పెద్దకంజర్ల వరకు రూ.60 లక్షల నిధులతో చేపట్టనున్న బీటీ ప్యాచ్ వర్క్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ం

ఇంద్రేశం, రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్నకంజర్ల, ఐనోలు, బచ్చుగూడెం, పోచారం గ్రామాలతో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల ప్రజలు ఈ రహదారినే ప్రధాన మార్గంగా వినియోగిస్తున్నారని చెప్పారు. గతంలో ఇంద్రేశం-పెద్దకంజర్ల రహదారి విస్తరణకు రూ.22 కోట్ల నిధులు కేటాయించినప్పటికీ, కొన్ని అనివార్య కారణాల వలన ఆ కేటాయింపులు రద్దు కావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులతో చర్చలు జరిపి తిరిగి



రహదారి అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం రూ.20 లక్షల ప్రభుత్వ నిధులతో బీటీ ప్యాచ్ వర్క్ పూర్తి చేసి, త్వరలో పూర్తి స్థాయి రహదారి విస్తరణ పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

# ఏఐసీసీ కార్యదర్శి 'జెట్టి'కి శుభాకాంక్షలు తెలిపిన మందలపు సాయిబాబు చౌదరి



**కూకట్‌పల్లి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)**

సీనియర్ నాయకులు జెట్టి కుసుమకుమార్ ఏఐసీసీ కార్యదర్శిగా బాధ్యతలు తీసుకుని తెలంగాణకు విచ్చేసిన సందర్భంగా నగరంలోని గాంధీభవన్ లో గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాయిబాబు చౌదరి మాట్లాడుతూ, క్రమశిక్షణ, పట్టుదలతో పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకుసాగుతూ కుసుమకుమార్ జాతీయ స్థాయిలో రానిస్తున్నారని కితాబిచ్చారు. ఏఐసీసీ కార్యదర్శిగా కుసుమకుమార్ బాధ్యతలు స్వీకరించడం పట్ల సాయిబాబు చౌదరి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చిట్టినేని రామకృష్ణ, కనిగంటి ప్రభాకర్, మన్నే సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పోరాటం ద్వారా సాధించుకున్న సిమెంట్ హమాలీ కార్మికులు.

**నర్సంపేట నవంబర్ 13 తెలంగాణ పత్రిక**



గత 20 రోజులుగా నర్సంపేట డివిజన్ అంబుజా, ఎసిసి, సురక్ష సిమెంట్ నర్సంపేట డివిజన్ డీలర్ల వద్ద పనిచేయుచున్న హమాలీ కార్మికులకు, యజమానులకు మధ్య పని విధానంలో వచ్చిన సమన్వయ లోపం కారణంగా గత కొన్ని సంవత్సరములుగా పనిచేయుచున్న హమాలీ కార్మికులను వద్దని నూతనంగా డీలర్ షిప్ తీసుకున్న సాగర్ రెడ్డి బీహార్ లేబర్ తో పని చేయించుకుంటానని ఆలోచన ఉన్నందున మా హమాలీ పనులను మేమే చేసుకుంటామని గత 20 రోజులుగా హమాలీ కార్మికులు ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేయగా గురువారం రోజు కార్మిక సంఘ నాయకులు, కార్మికులు డివిజన్ డీలర్ సాగర్ రెడ్డి . గోదం యజమాని చంద్రశేఖర్ సేటు , మోతే జైపాల్ రెడ్డి సమక్షంలో పని విధానం గురించి చర్చలు జరిగి గత కొన్ని సంవత్సరములుగా సిమెంట్ డీలర్ వద్ద పనిచేయుచున్న హమాలీ కార్మికులు యధావిధిగా గతం నుండి పనిచేసిన హమాలీ కార్మికులే పనులు చేయాలని, డీలర్ షిప్ యజమానికి పనులకు ఎలాంటి ఆటంకం జరగకుండా హోమాలి కార్మికులు పనులు చేయాలని ఒప్పందం చేసుకోవడం జరిగినది. నర్సంపేట డీలర్ సాగర్ రెడ్డి కి హమాలీ కార్మిక సంఘం ఏఐఎఫ్టియు (న్యూ) హమాలీ కార్మికులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. ఈ చర్చలలో కార్మిక సంఘం ఏఐఎఫ్టీయూ (న్యూ) రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేశం, హమాలీ ముఠా పెద్దమనిషి సంఘం పట్టణ కార్యదర్శి మెరుగు జనార్ధన్, సిమెంట్ నర్సంపేట డివిజన్ డీలర్ సాగర్ రెడ్డి, గోదాం యజమాని చంద్రశేఖర్ సెట్, మోతే జైపాల్ రెడ్డి హమాలీ కార్మికులు ఇప్ప బాబు, ఐలయ్య కుమారస్వామి, రమేష్, రణధీర్, మధు, కడారి సదయ్య, ఆరేల్లి యాకయ్య, జెట్టిగట్టయ్య, వాసం యాకన్న, పులుసం శ్రావణ్, నాలం సతీష్, తోగరాజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు. విప్లవాభివందనాలతో...కామ్రేడ్ మోడం మల్లేశం ఏఐఎఫ్ టి యు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.

# 2024 ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.



**ఎస్ టియు మండల అధ్యక్షులు సందీప్. :**
**తెలంగాణ పత్రిక రేగోడు నవంబర్ 13:**

2024 ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఈఓ గురునాథ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ టి యు మండల అధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ 2024 సంవత్సర ఉపాధ్యాయుల సర్వీస్ బుక్ ఎంట్రీ ఐఎఫ్ ఎంఎస్ ఎడిటింగ్ ఆరు రోజుల వేతనం గురించి పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు మండల ఉపాధ్యక్షులు ఆదిత్య గౌడ్, ఎస్ టి యు మండల ప్రధాన కార్యదర్శులు నరేష్, పూజ, ఎస్ టి యు మండల కార్యదర్శులు అనూష, స్రవంతి పాల్గొన్నారు.

# విద్యార్థుల పరీక్ష ఫీజు పైనా మండల విద్యాశాఖ అధికారికి మెమోరాండం అందజేత.



**తెలంగాణ దినపత్రిక : నవంబర్ 13.**
**బోధన్ పట్టణం :**

తెలంగాణ విద్యార్థి పరిషత్ బోధన్ డివిజన్ అధ్యక్షులు మీసాలే నాగేష్ మట్లాడుతు పరీక్ష ఫీజు పెరుతో దోపిడి చెయ్యడం సరికాదని అయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్ష ఫీజు 125 రూపాయలు మాత్రమే కాని ప్రైవేట్ స్కూల్ వారు 1000 నుండి 2000 వరకు వాసులు చేస్తున్నారు అని అయన అన్నారు , దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ స్కూల్ పైన చర్యలు తీసుకోవాలని అలగే పదవ తరగతి పరీక్ష ఫీజుల పేరుతో తీసున్న డబ్బులని ఎగ్జామ్ ఫీజు డబ్బులు తీసుకోని మిగతా డబ్బులు పేరెంట్స్ కి ఇవ్వాలని అయన అన్నారు, లేని యెడల డి ఈ ఓ గారికి కలెక్టర్ గారి దృష్టికి కుడా ఈ విషయాన్ని తీసుకుని వెళ్తామని అయన అన్నారు. పదో తరగతి పరీక్ష ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడే ప్రైవేట్ స్కూల్ పైనా చర్యలు తీసుకోవాలాని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ బోధన్ డివిజన్ కార్యదర్శి నిఖిల్, టీజీవీపీ బోధన్ పట్టణ కార్యదర్శి వీరేష్, మరియ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంఎల్ఏ సంజయ్.



**జగిత్యాల పట్టణం**
**(తెలంగాణ పత్రిక) నవంబర్ 13**

జగిత్యాల పట్టణ 15వ వార్డు శంకులపల్లి లో మేప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి,వార్డు లో 15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, డిఇ ఆనంద్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్, మెప్మ ఎఓ శ్రీనివాస్, ఎఇ లు అనిల్, శరన్,కుసరి అనిల్, కూతురు శేఖర్, లింగారెడ్డి, ఏనుగుల రాజు,ఏనుగుల రవి,మున్సిపల్ అధికారులు వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్


## కార్తీక మాసం పురస్కరించుకుని కూసునూరు పార్వతీ పరమేశ్వర దేవాలయమును దర్శించుకున్న. తాజా మాజీ శివకుమార్ పటేల్

(తెలంగాణ దిన పత్రిక రైకోడు మండల్ :నవంబర్ 13 న్యూస్ )

రైకోడు మండల్ లోని మారుమూల గ్రామము అయినా కూసునూరు గ్రామంలో చారిత్రక దేవాలయం పార్వతి పరమేశ్వర దేవాలయం కోరిన కోరికలు తీరుస్తారని ఆ ప్రాంత ప్రజల నమ్మకం. ఆ స్థల పురాణం చెబుతోంది. కార్తీక మాసం సందర్భంగా శివకుమార్ పటేల్ దంపతులు దేవాలయంలో పూజలు నిర్వహించడం జరిగింది.



## రైతులకు ఇబ్బంది లేకుండా చూడండి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లాలో గురువారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని బ్యాగులు టాపర్లు అందుబాటులో ఉంచాలని, ధాన్యం చివరి వరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వరి ధాన్యాన్ని ఎండబెట్టుకోవడానికి కాపర్లు కూడా ఇవ్వాలని లేదంటే వారికి వరి ధాన్యాన్ని నింపుకోవడానికి సంచులు సరైన పద్ధతిలో ఇవ్వాలని ఆయన తెలిపారు. వర్షాలు ఎక్కువ పడినందున మొలకలు ముక్కిపోయిన వడ్లు అని ఏమీ తేడా లేకుండా అన్ని కొనుగోలు చేయాలని ఆయన అందుబాటులో ఉన్నటువంటి అన్ని వరి ధాన్యం కేంద్రాల్లో ఇటువంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సంవత్సరం కొనుగోలు లాగానే అన్ని కొనుగోలు పత్తిని కూడా ఊహించని రకంగా కొనుగోలు చేసి రైతులను ఇబ్బంది పెట్టి ప్రకారం చేస్తున్నారని అలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతిని కూడా ఎవరి పత్తిని వారి పేరు మీద వేసుకునేలా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రైతులను ఇబ్బంది పెడితే ఎవరైతే ఇబ్బంది పెడుతున్నారు వారికి తగిన గుణపాఠం చెప్పవలసిందేనని ఆయన డిమాండ్ చేశారు.

## నష్టపోయిన పత్తి పంట రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి..



(తాజా మాజీ శివకుమార్ పటేల్ )
తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ : నవంబర్13 న్యూస్ ప్రతినిధి.)

రైకోడ్ మండలంలోని అనేక గ్రామాలు పత్తి పంటను ప్రజలు ప్రధాన పంటగా పండించడం జరిగింది. అకాల వర్షాల కారణాలతో పత్తి రైతులు నష్టపోయారు. అనుకున్న దిగుబడి రాకపోవడంతో నష్టాలు చవిచూడడం జరిగింది. కావున నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ పత్రిక ద్వారా శివకుమార్ పటేల్ ప్రభుత్వంకు తెలియపరచడం జరిగింది.

### జాతీయ 58వ గ్రంథాలయ వారోత్సవాలు

## 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు

సంగారెడ్డి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....



జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి
58 వ జాతీయ గ్రంథాలయ
వారోత్సవములు, తేది: 14.11.2025 నుండి 20.11.2025 వరకు

| క్ర.సం. | తేది | నిర్వహించే కార్యక్రమములు |
|---|---|---|
| 1 | 14.11.2025 | [illegible] |
| 2 | 15.11.2025 | [illegible] |
| 3 | 16.11.2025 | [illegible] |
| 4 | 17.11.2025 | [illegible] |

జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి యందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వారం రోజుల పాటు తేది:14.11.2025 నుండి 20.11.2025 వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయము, సంగారెడ్డి వేదికగా నిర్వహించబడును. జిల్లా గ్రంథాలయ సంస్థ, అధ్యక్షులు మరియు కార్యదర్శి గారి అధ్వర్యంలో తేది:14.11.2025 నాడు ఉదయం 11.30 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమము ముఖ్య అతిదుల చేతుల మీదుగా జరుపబడును. ఈ కార్యక్రమాన్ని పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు.

# వియత్నాంలో ఏఐ శిక్షణ ఇస్తున్న గీతం అధ్యాపకుడు వియెన్ డాంగ్ కళాశాలలో రెండు వారాల కృత్రిమ మేధస్సు కార్యశాల






పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 13 తెలంగాణ పత్రిక

హైదరాబాద్ గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాంలోని హో చి మిన్ నగరంలో విద్యా శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. నవంబర్ 10 నుంచి 22 వరకు ఆయన వియెన్ డాంగ్ కళాశాలలో 'కృత్రిమ మేధస్సు బిల్డర్ బూట్ క్యాంప్– చేయడం ద్వారా నేర్చుకోండి, ఆలోచించడం ద్వారా నిర్మించండి' అనే రెండు వారాల ఆచరణాత్మక కార్యశాలను నిర్వహిస్తున్నారు.ఈ శిబిరంలో విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, పరిశోధనా మనోభావం పెంపొందించడం లక్ష్యంగా డాక్టర్ నిరంజన్ ప్రాయోగిక పద్ధతుల్లో శిక్షణ ఇస్తున్నారు. "కోడ్ మరియు సృజనాత్మకత ద్వారా ఆలోచనలను సజీవంగా చేయగలిగే క్షణం ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం" అని ఆయన తెలిపారు."నిజమైన అభ్యాసం ఉత్సుకత, ధైర్యం కలిసినప్పుడే జరుగుతుంది. ప్రయత్నించేందుకు, విఫలమవడానికి, మళ్లీ నేర్చుకోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది. వియత్నాంలో నేను చూసిన ఉత్సాహం ఈ నమ్మకాన్ని మరింత బలపరిచింది," అని డాక్టర్ నిరంజన్ అన్నారు.వియెన్ డాంగ్ కళాశాల ఆతిథ్యం, సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, "అర్థవంతమైన మార్పు కోసం, తదుపరి తరం ఏఐ ఆవిష్కర్తలను తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావడం గౌరవంగా భావిస్తున్నాను" అని పేర్కొన్నారు.దాదాపు 26 ఏళ్ల బోధనానుభవం కలిగిన డాక్టర్ నిరంజన్, గతంలో కూడా వియెన్ డాంగ్ కళాశాలలో జావా, ఫ్లట్టర్, కృత్రిమ మేధస్సు అంశాలపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో, విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడంలో ఆయన కృషి వియత్నాం విద్యా రంగంపై దీర్ఘకాల ప్రభావాన్ని చూపుతోంది.అంతర్జాతీయ స్థాయిలో విద్యా కార్యక్రమాల్లో డాక్టర్ నిరంజన్ చురుకుగా పాల్గొనడం వల్ల గీతం విశ్వవిద్యాలయానికి గ్లోబల్ స్థాయిలో ప్రతిష్ఠ పెరుగుతోంది. ఆయన కృషి ఆవిష్కరణ, సహకార స్ఫూర్తిని సరిహద్దులు దాటి వ్యాప్తి చేయడంలో మైలురాయిగా నిలుస్తోంది.

## వడ్డేపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు



కూకట్‌పల్లి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును వివేకానందనగర్ కాలనీలోని నివాసంలో గురువారం భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు, సీనియర్ నాయకులు డి.నర్సింగ్ రావు ప్రభృతులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా అల్లూరి రామరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయడంతోపాటు సనాతన ధర్మాన్ని పరిరక్షించేందుకై వడ్డేపల్లి రాజేశ్వరరావు అహర్నిశలు కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. ప్రజలందరినీ కలుపుకుని ముందుకుసాగుతున్న వడ్డేపల్లి రాజేశ్వరరావుకు ఉజ్వల భవిష్యత్తు ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నర్సంపేట రూరల్ మండలం మాజీ జెడ్పీటిసి మేఘ్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన.. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ..

నర్సంపేట నవంబర్ 13 తెలంగాణ పత్రిక



నర్సంపేట రూరల్ మండలం మాజీ జడ్పీటిసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర అజ్మీరా మేఘ్య నాయక్ తండ్రి అజ్మీర వ్యాగ్యనాయక్ మృతి చెందగా గురువారం రోజు వారి స్వగృహం పర్ష నాయక్ తండాలో వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను సందర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి గోపాల్ రెడ్డి ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మచ్చిక నరసయ్య ,పార్టీ సీనియర్ నాయకులు ఎం వి రామారావు , మాజీ కౌన్సిలర్లు నాగిశెట్టి ప్రసాద్ , మండల శ్రీనివాస్ , బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు యువరాజు,క్లస్టర్ బాధ్యులు కడారి కుమారస్వామి, మునేందర్ ,బిక్షపతి,రామ్ లాల్, మాజీ సర్పంచ్లు గాంధీ,అజ్మీరా పాపయ్య , మాజీ ఎంపిటిసి లు,గ్రామ పార్టీ అధ్యక్షులు వార్డు అధ్యక్షులుసంపంగి సాలయ్య,పట్టణ పార్టీ నాయకులు కొంకిస కుమార్ పాల్గొన్నారు.

## జానకి రఘునాథ పుష్కరిని గుండం జాతర

సదాశివపేట,నవంబర్ 13,(తెలంగాణ పత్రిక)



జానకమ్మ రఘునాథ స్వామి వారల ఆరాధన ఉత్సవము ప్రతి సంవత్సరాల సారంగా ఆరాధనాత్సవము శ్రీశ్రీశ్రీ సిద్దరాజ ప్రభు గార్ల పుత్రుడు శ్రీ జ్ఞానరాజు మహారాజు మన ప్రభు సంస్థాన్ గార్ల ఆశీర్వాదర్మలచే సుసంపన్నముగా జరుపబడుచునయున్నది. శ్రీశ్రీశ్రీ బాలమార్తండ సర్వతో ముఖ యాగ్ జి మహారాజు మార్గ దర్శకత్వంలో మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించబడుతాయని నరసింహారావు కులకర్ణి తెలిపారు. శుక్రవారం నాడు పల్లకి సేవ ఊరేగింపు శనివారం నాడు బాలమార్చండ సర్వతో ముఖ యాగ్ జి సమక్షంలో హరికథ కాలక్షేపము ఆదివారం నాడు రుద్రాభిషేకము భజన కార్యక్రమం మహాప్రసాద్వితరణ సాయంత్రం అగ్నిగుండము గోపాలకాల హారతులు పలక్షేమ ఊరేగింపు తో ఉత్సవాలు ముగించబడతాయని తెలిపారు.ఈ జాతర ఉత్సవంలో సదాశివపేట పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

డ్రైవర్స్ అందరికీ ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి
ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.
డ్రైవర్స్ అందరికీ యూనియన్ గుర్తింపు కార్డులు పంపిణీ
సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్

సదాశివపేట, నవంబర్ 13,(తెలంగాణ పత్రిక)



అసంఘటిత రంగ కార్మికుల కొందరికి సమగ్ర చట్టం చేయాలని కార్ డ్రైవర్స్ అందరికీ ఇఎస్ఐ,పీఫ్ సౌకర్యాలు కల్పించాలని, ఇల్లు లేని వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈరోజు సదాశివపేట పట్టణంలో కార్ డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు చేసుకొని సిఐటియు జెండాను ఆవిష్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కారు డ్రైవర్స్ అందరూ వారి సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అన్నారు. డ్రైవర్ సమస్యలను పాలకవర్గాలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు దేశ సంపదలో కీలక పాత్ర పోషిస్తున్న డ్రైవర్ వారి యొక్క జీవితాలు అభివృద్ధి కావడం లేదు అన్నారు ఏ చిన్న యాక్సిడెంట్ జరిగిన డ్రైవర్స్ పైనే నెపం మోపుతున్నారు రోడ్లు సరిగా లేకపోవడం వల్లనే యాక్సిడెంట్ అవుతున్నాయని విషయాన్ని ప్రభుత్వాలు గమనించాలి అన్నారు కేరళ తమిళనాడు రాష్ట్రాల మాదిరిగా ఈ తెలంగాణ రాష్ట్రంలో కూడా అసంఘటిత రంగ కార్మికులకు అందరికీ సమగ్ర చట్టం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి ప్రజలను తీసుకురావడంలో ప్రముఖ పాత్ర డ్రైవర్స్ అన్నారు. డ్రైవర్ సోదరులకు అందరికీ కేరళ రాష్ట్రంలో మాదిరిగా ఇఎస్ఐ, పిఫ్,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చాలామంది డ్రైవర్స్ ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇండ్లు లేని డ్రైవర్స్ అందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు డ్రైవర్స్ అందరికీ సిఐటియు యూనియన్ గుర్తింపు కార్డులను ఆయన పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎండి నజీర్ , కబీర్ పటేల్ శివకుమార్ శ్రావణ్ మునీర్ సత్తార్ ఇబ్రహీం మై బల్లి, రాజు, వెంకన్న ,మేరజ్ ,సంతు స్వామి తదితరులు పాల్గొన్నారు..

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సదాశివపేట, నవంబర్ 13,(తెలంగాణ పత్రిక)

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి, చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ప్రతి రైతు చెమటతో పండించిన ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.అకాల వర్షాలతో ఇబ్బంది పడుతున్న రైతులు, ఇంకా ఇబ్బంది పడకుండా కొనుగోలు కేంద్రాల్లో తగినంత గన్ని బ్యాగులు, బరువులు, గోడౌన్ సౌకర్యాలు, తూకం పరికరాలు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు ధాన్యం కొలత, రవాణా, నిల్వ, చెల్లింపుల ప్రక్రియలో పారదర్శకత తప్పనిసరిగా పాటించాలని, రైతులను ఎక్కడా ఇబ్బంది పెట్టకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ధాన్యం చెల్లింపులు ఆలస్యం కాకుండా బ్యాంకులతో



సమన్వయం చేయాలని సూచించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ దలారి వ్యవస్థ లేకుండా చేసి, ధాన్యం ఉత్పత్తులో దేశానికి ఆదర్శనంగా తెలంగాణ నిలిచిందని అన్నారు.ఆలస్యం కాకుండా వెంటనే రైతుల ఖాతాలోజమ చెసిన వ్యక్తి కెసిఆర్ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ పాండు నాయక్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి ,మాజీ రైతు రైతు సమన్వయ సమితి చైర్మన్ అమరేందర్ రెడ్డి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు ,చిలమల్లన్న ,మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ ,అగ్రికల్చర్ ఏవో రమేష్ ,ఏఈఓ శ్రీదేవి ,కౌన్సిలర్లు పిల్లోడి వీరేశం ,సమీ ,తాజా మాజీ ఎంపీటీసీలు సుధాకర్ ,అహ్మద్ ,రవి ,శివకుమార్, అశోక్ ,మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి, నవీన్ ,నరేష్ గౌడ్ ,దశరథ్ ,సంగన్న ,మానయ్య ,చంద్రన్న ,సళావుద్దీన్ ,సిద్దన్న ,నల్లోల్ల కుమార్ ,శేఖర్ ,రాములు ,నాయకులు నగేష్ కురుమ ,రాజశేఖర్ రెడ్డి ,శ్రీరాములుగౌడ్ ,గోపాల్ రెడ్డి ,శంభుప్రసాద్ ,శ్రీశైలం ,తొంటరాజు ,అక్షయ్ ,నయూమ్ తదితరులు ఉన్నారు.

# సీసీఐ రీజనల్ ఆఫీసు ముందు ధర్నాను జయప్రదం చేయండి





తల్లాడ (తెలంగాణ పత్రిక) నవంబర్ 13

తల్లాడ స్థానిక కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించటం జరిగింది ఈ సందర్భంగా పలు విషయాలు రైతు సంఘానికి రైతులు తెలియజేశారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్ బొంతు రాంబాబు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ప్రారంభించి 50 రోజులైనా నేటికీ 1500 కింటాల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారని ఈ కొనుగోలు కేంద్రం పరిధిలో సుమారు 6 నుంచి 8 మండలాలు రైతులు పత్తిని తీసుకొస్తున్నారని నిబంధనల పేరుతో రిజెక్ట్ చేస్తున్నారు గత్యంతరం లేని రైతులు పత్తిని నాలుగు నుండి ఐదు వేల వరకు దళారులకు రైతులు అమ్ముకోవాల్సిన పరిస్థితి వస్తుందని నిబంధనలను సడలించి పత్తిని కొనుగోలు చేయాలని ఎకరానికి 12 గంటల పత్తిని కొనుగోలు చేయాలని తేమ శాతాన్ని సడలించాలని కేంద్ర ప్రభుత్వం రైతులను వ్యవసాయ రంగం నుంచి తప్పించి వ్యవసాయాన్ని కార్పొరేటర్లకు కట్టబెట్టే విధానాలపై రైతులందరూ ఐక్యంగా పోరాటం చేయాలని అమెరికా నుంచి పత్తి దిగుమతులను ప్రోత్సహించటం వలన దేశీయ పత్తి రైతులు నష్టపోవాల్సి వస్తుందని అన్నారు ఈనెల 26న కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ వ్యతిరేక విధానాలపై తల్లాడ లో జరిగే నిరసన ప్రదర్శనలో రైతులందరూ పాల్గొనడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు తెలియజేయాలని నవంబర్ 14వ తేదీన సిసిఐ రీజనల్ ఆఫీసు వరంగల్ ముందు జరిగే ధర్నాను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు నిబంధనలు సడలించే వరకు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే పోరాటాన్ని రైతులందరూ పాల్గొనాలని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి నల్లమోతు మోహన్ రావు అయినాల రామలింగేశ్వరరావు పులి కృష్ణయ్య గుంటుపల్లి వెంకటయ్య చల్లా నాగేశ్వరరావు పారసాని వెంకటయ్య కుప్పాల నాగేశ్వరరావు దగ్గుల నారాయణరెడ్డి బెల్లంకొండ వీర సైదులు దుగ్గిదేవర మురళీకృష్ణ మూలగుండ్ల నాగేశ్వరరావు వేల్పుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కార్యాలయం ముందు బిసి జేఏసీ ధర్మదీక్ష నిరంతరం




సంగారెడ్డి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి........

సంగారెడ్డి జిల్లా కార్యాలయం ముందుస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్మదీక్ష నిర్వహించారు. బీసీలకు రిజర్వేషన్లు సాధించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని జిల్లా వైస్ చైర్మన్ ప్రభు గౌడ్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చేవరకు మా యొక్క ధర్మదీక్ష ఆగేది లేదని ఇలాంటి అప్పుడు ఎవరు పట్టించుకోకపోతే అసెంబ్లీ వరకు కూడా వెళ్లి మా యొక్క దీక్షను చేపడతామని ఆయన తెలిపారు. 42 శాతం ఉన్న బీసీలకు తక్కువ అవకాశాలు ఇచ్చి అదే రెడ్డిలకు గాని రావు గాని ఎక్కువ అవకాశాలు ఇస్తున్నారు ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఎప్పుడైనా మోసపోయేది బీసీలే వారికి రిజర్వేషన్లు అమలులో తికమక పెట్టడం ప్రభుత్వానికి చేటవుతుందని ఆయన తెలిపారు. ప్రతి విలేజ్ లో మా యొక్క బీసీల యొక్క సత్తా చాటించి ఏ ఒక్కరు కూడా ఓటు వేయకుండా బీసీల 42 శాతం వచ్చేవరకు మేము ప్రతి విలేజ్లో తిరిగి వారి యొక్క ఓట్లను కూడా ఆపుతామని ఆయన విమర్శించారు. తప్పకుండా బీసీ రిజర్వేషన్ ఇస్తేనే స్థానిక సంస్థల ఎన్నికలు పోయేది లేదంటే మేము దీక్షలో కొనసాగుతామని వారు తెలియజేశారు.

## జర్నలిస్టుల సంరక్షణ చట్టం అమలు చేయాలి

## జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందజేయాలి



జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కిషన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం

(తెలంగాణ పత్రిక) నవంబర్ 13

ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు,సంక్షేమ ఫలాలు అందించాలని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కోరారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడీటేషన్లు వెంటనే ఇవ్వాలని, ప్రతి మూడు నెలలకోసారి పొడిగించకుండా వెంటనే అక్రిడీటేషన్ కమిటీలను నియమించి, జనవరి మొదటి రోజున కార్డులు అందించాలని విజ్ఞప్తి చేశారు.రైల్వే పాసులను పునరుద్దరించాలని, హెల్త్ కార్డులివ్వాలని,కోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేయకుండా జగిత్యాల జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేలా జిల్లా కలెక్టర్ కూ ఆదేశాలు ఇవ్వాలని కోరారు.ఇటీవల జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల సంరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలనీ వారు ప్రభుత్వానికి విన్నవించారు.జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ ఫలాలు అందించేలా ముఖ్యమంత్రి,మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లాలోని ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు చొరవ చూపాలని కిషన్ రెడ్డి, శ్రీనివాస్ లు కోరారు.

# డబుల్ బెడ్ రూమ్ లలో మౌలిక వసతుల కోసం కృషి చేస్తా...!



బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

తెలంగాణ పత్రిక, దుండిగల్, నవంబర్ 13:

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని డి. పోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ వెల్లడించారు.11వ బ్లాక్ వాసులు పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, తమ ఇళ్ల సముదాయాలలో ఉన్న ఖాళీ స్థలంలో పార్క్, దేవాలయం నిర్మించాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ,"బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు నిరుపేదలకు అందించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేవలం గృహాలు కాదు ఎ స్వాభిమానం, గౌరవానికి నిదర్శనం. ఆ ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడేందుకు పార్కులు, ఆధ్యాత్మిక శాంతి కోసం దేవాలయాల నిర్మాణం కూడా చేపడతాం," అని తెలిపారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ పరిధిలోని అనేక డబుల్ బెడ్ రూమ్ సముదాయాల్లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ వంటి వసతులను కల్పించామని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 11వ బ్లాక్ అధ్యక్షులు వినోద్ నాయక్, కమిటీ సభ్యులు రాజు, చాంద్, గౌస్, గజేంద్ర, జావిద్, మిథున్, దీపిక, సునీత తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముడా ప్రభుత్వాల మనసులు మార్చు.!



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బిసి జేఏసీ నాయకులు.

జగిత్యాల పట్టణం

(తెలంగాణ పత్రిక) నవంబర్ 13

రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జగిత్యాల బీసీ జేఏసీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసారు. బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ పిలుపు మేరకు జగిత్యాల బీసీ నాయకులు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందు కోసం రాజ్యాంగ సవరణ చేసైనా సరే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచి రిజర్వేషన్ల ప్రక్రియ అమలయ్యేలా చర్యలు చేపట్టాలనే డిమాండ్ లతో తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాలలో భాగంగా ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ధర్మ పోరాట దీక్షలు చేపట్టాలని బిసి జేఏసీ నిర్ణయించింది.అందులో భాగంగా తహసీల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.అనంతరం బీసీ సంక్షేమ సంఘం నాయకులు చింతల గంగాధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కేటాయించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందంటూ చెబుతూనే చట్టబద్ధత లేని 9 జీవో పేర కాలయాపన చేస్తున్నారని, మేం రిజర్వేషన్లు ప్రకటించాం, కేంద్రం ఆమోదించడమే తరువాయి అంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడంతోనే సరిపోతుందని, ఇరు పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటుంది తప్ప రిజర్వేషన్ ప్రక్రియ ముందుకు సాగడం లేదని వాపోయారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు చింతల గంగాధర్, హరి అశోక్ కుమార్, గంగం జలజ, గంగిపెల్లి వేణుమాధవ్,తదితరులు పాల్గొన్నారు.

# బిసి ధర్మ పోరాట దీక్ష కు టిడబ్ల్యుజేఏ మద్దతు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, బిసిల కు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42శాతం రిజర్వేషన్ లు పెంచడానికి, పార్లమెంటు లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షేడ్యూల్ లో చేర్చాలని, బిసి ధర్మ పోరాట దీక్ష కు మహబూబాబాద్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మద్దతు తెలుపుతూ, పోరాట దీక్ష లో పాల్గొని బిసి ప్రజానీకానికి రిజర్వేషన్ పై జరుగుతున్న అంశాలపై టిడబ్ల్యుజేఏ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్ తన మద్దతు తెలుపుతూ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ పార్టీల బిసి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం నిత్యం కృషి చేస్తున్నది



**వాంకిడి, నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):**

వాంకిడి మండలం ఖిరిడి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సేండే హనుమంతు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ అదే వసంత్ రావు రేషన్ షాపులో రేషన్ లబ్ధి దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో పాటు ఉచిత సంచులను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పెద్ద ఎత్తున రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని నేతలు అన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి...



**42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కు వినతి.**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 13**

42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో బీసీ లకు 42% విద్యా, ఉద్యోగాలు,స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ బిల్లుల 9వ షెడ్యూల్ చేర్పు మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు గురించి 42% బీసీ రిజర్వేషన్ సాధన సమితి తరుపున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టుతునట్లూ తెలిపారు,రాష్ట్ర ప్రభుత్వం బిల్ నెం. 3 మరియు 4 ద్వారా మార్చ్ 2025 లో విద్యా ఉద్యోగాలు మరియు స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ను 42 శాతానికి పెంచుతూ ఆమోదించింది. ఈ బిల్లులు గవర్నర్ ఆమోదం పొందిన తర్వాత కేంద్రానికి పంపబడి గత ఏడు నెలలుగా కేంద్రం వద్ద 9వ షెడ్యూల్లో చేర్చడానికి పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి పెంచి 9 వ షెడ్యూల్డ్ అమలు చేయించే బాధ్యతను తనపై వేసుకొని ఆ దిశగా చర్యలు చేపట్టాలి. ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని మనవి చేస్తున్నాము,రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో ఈ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. 42% రిజర్వేషన్స్ లో ఉప వర్గీకరణ చేయాలి. అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా చూడాలని,కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 20,000కోట్ల ఖర్చు చేస్తామని ప్రకటించినా,మొదటి సంవత్సరంలో కేటాయించిన 9,200 కోట్లు తక్షణమే అనగా ఈ ఆర్థిక సంవత్సరంలోగా ఖర్చు చేయాలని మరియు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో చేసిన అన్ని హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని నామినేటెడ్ పోస్టులు, కమిషన్లు బోర్డులు మరియు సలహా మండలలో 90 శాతం ప్రాతినిథ్యం బీసీ,ఎస్సీ,ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో అన్ని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు మరియు సలహా మండలలో 90% ప్రాతినిత్యం బీసీ, ఎస్సీ ,ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.ఇది సామాజిక న్యాయం సమాన అవకాశాలు తగు ప్రాతినిథ్యం రాజ్యాంగ స్ఫూర్తి కి అనుగుణమని మేము గట్టిగా నమ్ముతున్నాము. విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతూ నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్,ఉపాధ్యక్షుడు కొప్పు సురేష్ మహరాజ్,వంగూరు మండలం అధ్యక్షుడు రవి మహారాజ్ దాసర్ల వెంకటస్వామి రాష్ట్ర బీసీ సంఘం నాయకులు,అమిక భగవంత్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,శరత్ బాబు సామాజిక ఉద్యమ కారులు, తిరుపతయ్య యాదవ్,యాధయ్య యాదవ్, అప్పలి శ్రీను, తిరుపతయ్యా, రమేష్,శివ,హరి,నవీన్ రజక డిఎస్పీ - బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

### ఓరుగల్లు బిడ్డ మాస్టర్ ఆఫ్ లా లో గోల్డ్ మెడల్ అందుకున్న కలకోల అనిల్

# న్యూఢిల్లీ వేదికగా అనిల్ కీ గోల్డ్ మెడల్ సత్కారం

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నంబర్ 13**

ఇంటర్నేషనల్ లా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ న్యూ ఢిల్లీలో గల ఈ యూనివర్సిటీలో ఎల్ ఎల్ ఎం చదువును పూర్తి చేసినందుకు న్యూఢిల్లీ లో వరంగల్ జిల్లాకు చెందిన కలకోల అనిల్ కు బంగారు పథకం తో పాటు సత్కారం లభించింది. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులైన కలకోల అశోక్ బాబు, తల్లి కలకోల రేణుక వారి ఆనందానికి హద్దులు లేకుండా సంబురపడ్డారు. ఈ సందర్భంగా తమ బిడ్డ అత్యున్నత స్థానానికి చేరుకొని గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా గ్రామస్తులంతా ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుండి కష్టపడి న్యాయవాది వృత్తిలో పేదవారికి ఎంతోమందికి సహాయ సహకారాలు అందిస్తున్న తమ కుమారుని నిర్విరామ కృషికి దక్కిన గౌరవం అంటూ తల్లిదండ్రులు ఉద్వేగ్న భరితంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్ అందుకున్న అనిల్ మాట్లాడుతూ ఏడవ తేదీ నవంబర్ 2025న



న్యూఢిల్లీలోని ఇంటర్నేషనల్ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్నేహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు, కుటుంబ సభ్యులతో పాటు పలు సంస్థలు ఆయనకు సత్కారం చేయనున్నాయి. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదంటూ ప్రతిభకు ఉన్న గౌరవాన్ని ఆయన మాటల్లో చెప్పలేనిది అంటూ సంతోషంతో పొంగిపోయారు. ఇది జీవితంలో మరిచిపోలేనిది అంటూ ఉద్విగ్న భరితంగా మాట్లాడారు. ఈ



కార్యక్రమంలో చీఫ్ గెస్టా వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా సిపి రాధాకృష్ణన్, హర్యానా గవర్నర్ ప్రొఫెసర్ ఆషీమ్ కుమార్ ఘోష్ తదితరులు పాల్గొన్నారు.

## హలో బిసిచలో కామారెడ్డి దీజ ఆక్రోశ సభను విజయవంతం చేయాలి



**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నంబర్ 13**

42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో జస్టిస్ ఈశ్వరయ్య చీఫ్ జస్టిస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్, చిరంజీవిలు ఐఏఎస్ రిటైర్డ్ బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్, డాక్టర్ విశారదన్ మహరాజ్ బీసీ ఎస్సీ ఎస్టీ - జేఏసీ రాష్ట్ర కన్వీనర్ , బాలరాజు గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ స్టేట్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు నేడు వరంగల్ జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించి కామారెడ్డి బీసీ ఆక్రోష సభ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయుటకు 9వ షెడ్యూల్లో చేర్చాలని మరియు కామారెడ్డి డిక్లరేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తేదీ:15 నవంబర్ 2025 నా కామారెడ్డిలో జరగబోయే బీసీ ఆక్రోశ సభ లో వరంగల్ జిల్లా లోని బీసీ, ఎస్సీ, ఎస్టి ప్రజలు విద్యావంతులు మేధావులు వివిధ సామాజిక వేదికలలో పనిచేస్తున్న నాయకులు విద్యార్థులు మహిళలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని 42 శాతం బీసీ రిజర్వేషన్లను విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించుకోవాలని బీసీ ఎస్సీ ఎస్టీ- %జీూజ% ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య పద్మశాలి గారు మరియు డాక్టర్ కూరపాటి రమేష్ రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ కోఆర్డినేటర్ మేకల సుమన్ మరియు, డాక్టర్ కే వీరస్వామి ఇంటలెక్చువల్ ఫోరం చీఫ్ కోఆర్డినేటర్ ఇస్లావత్ మోహన్ నాయక్ సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మూడు వీరన్న నాయక్ జిల్లా నాయకులు హనుమకొండ జిల్లా కార్యదర్శి గుగులోతు రాజన్న నాయక్ ఆర్గనైజర్ గొల్లపల్లి సురేష్ గౌడ్ జిల్లా పద్మశాలి సంఘం నాయకులు మాటేటి బాలకృష్ణ కిరణ్ పద్మశాలి, ఎం జె ఎస్ జిల్లా అధ్యక్షులు సిలువేరు రవి,వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ కట్కూరి సునీల్, కెమ్ సత్తి నాగరాజు జిల్లా నాయకులు రొడ్డ మురళీకృష్ణ, దామెర శ్రావణ్ ఇల్లందుల సుమన్ జన్ను కళ్యాణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి సన్మాన సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,

**తెలంగాణ దినపత్రిక : నవంబర్ 13.**

**బోధన్ పట్టణం:**



బోధన్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము శరత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మున ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు గా పదవి పొందిన సందర్భంగా నిజామాబాద్ మొట్ట మొదటిసారిగా విచ్చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి పాత కలెక్టర్ గ్రౌండ్ లో ఘనంగా సన్మాన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు బోధన్ నియోజకవర్గం నుండి వందలాది ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పదుల సంఖ్యలో వాహనంలో భారీ ఎత్తున వెళ్లి ఘనంగా



సన్మాన సభలో పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులైన. తూము.శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శిల శంకర్ , శ్రీకాంత్ గౌడ్, ఎమ్ బిల్యే గంగారం, హనుమంతరావు , పాషా మొహమద్దీన్, దాము, దబ్బు బాయ్, విష్ణు వర్ధన్ రెడ్డి, లింగారెడ్డి, శంకర్, బిహార్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పై దాడులను ఖండిస్తూ డిమాండ్.

**బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య**

**కోదాడ:నవంబర్13(తెలంగాణ పత్రిక)**

నిర్మల్ కోర్టులో ఒక కేసులో నిందితులను సరెండర్ చేస్తున్న న్యాయవాది పి.అనిల్ కుమార్ కారుపైన పోలీసులు జరిపిన దాడిని ఖండిస్తూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య మాట్లాడుతూ న్యాయవాదులు తమ విధి నిర్వహణలో భాగంగా సరెండర్ చేస్తుంటే పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని న్యాయవాది అనిల్ కుమార్ ను దుర్భాషాలాడుతూ కులం ప్రస్తావన తెచ్చి దురుసుగా ప్రవర్తించడం మరియు కోర్టు ప్రాగణంలోనే అతని కారు ను ధ్వంసం చేయడం అత్యంత దారుణమైన చర్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులంటే సులకన చేసేలా పోలీసుల వ్యవహారం ఉందన్నారు. పోలీసులు చేసే అనేక చర్యలను ఖండిస్తూ వారి చర్యలకు వ్యతిరేకంగా, ప్రశ్నిస్తూ పని చేసే న్యాయవాదుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీయడంలో భాగంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఇలాంటి దాడులు న్యాయవాదులపైన జరిగినట్లు కాదని మొత్తం న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యం పై జరిగే దాడిగా భావించాలని ఇలాంటి చర్యలను ప్రజలందరూ ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. నిర్మల్ కోర్టులో అడ్వకేట్ కారు పై




దాడి చేసి అతని పట్ల దురుసుగా ప్రవర్తించి దౌర్జన్యం కు పాల్పడిన పోలీసులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పి. అనిల్ కుమార్ కుటుంబానికి రక్షణ కల్పించాలని మరియు కేంద్ర ప్రభుత్వం వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు నాగుబండి కృష్ణమూర్తి, వెంకటేశ్వరరావు,నయిమ్, హుస్సేన్, నవీన్,చలం,కె. మురళి సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, రంజాన్ పాషా,ఈదుల కృష్ణయ్య,యశ్వంత్ రామారావు, ఉదారు శ్రీనివాస్,నాళం రాజన్న, రియాజ్,దొడ్డ శ్రీధర్,తాటిమురళి,గోవర్ధన్,మీరా,బాలయ్య,శరత్,పాషా,శ్రావణ్,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వం.

**-వరదలో బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. గతంలో ఫోటోలకు పరిమితమైన నేపథ్యం. ప్రమాదం జరిగిన అనతికాలంలో బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వ చిత్తశుద్ధి కనపడింది. జిల్లా ప్రజల పక్షాన మీడియా సమావేశంలో ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు.**

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 13





వరదల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం సత్వరమే ఆర్థిక సహాయం అందిచడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ఈ మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ కలసి మాట్లాడారు. మొంథా తుఫాన్ కారణంగా హనుమకొండ, వరంగల్, కాజీపేట ప్రాంతాల్లో తీవ్రంగా దెబ్బతిన్న ప్రజల ఇళ్లకు నష్టపరిహారం మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఇళ్లను ముఖ్యమంత్రి గారే క్షేత్ర స్థాయిలో పరిశీలించి, బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారం అనతికాలంలోనే వరద సహాయం అందజేశారు. మొత్తం రెండు జిల్లాలకు గాను హనుమకొండ జిల్లాకు రూ. 7.03 కోట్లు, వరంగల్ జిల్లాకు రూ. 5.05 కోట్లు, మొత్తం రూ. 12.08 కోట్ల వరద సాయం మంజూరు చేయడం జరిగింది. ప్రత్యేకంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 48 కాలనీలు నీట మునిగాయి. మొత్తం 4,790 ఇళు వరద నీటిలో దెబ్బతిన్నాయి. ఆ నష్టానికి ప్రభుత్వం రూ. 7,18,50,000 నిధులు విడుదల చేసింది. ఈ సంఖ్యలు కేవలం అంకెలు కాదు ఇవి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. అక్టోబర్ 31న వర్షాలు పడితే, నవంబర్ 11 నాటికే నిధులు నేరుగా మంజూరు చేయడం ఇది మా ప్రభుత్వ స్పందన ఎంత వేగంగా ఉందో చెప్పే సాక్ష్యం ఇది. మునుపటి ప్రభుత్వాల కాలంలో ఇలాంటి పరిస్థితులు వచ్చినప్పుడు, కేవలం పేపర్ ప్రకటనలతోనే హామీలు ఇచ్చి, ప్రజల కష్టాలను మరచిపోయారు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కాదు, చర్యలతో చూపిస్తోంది. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు ప్రజలకు న్యాయం చేయాలనే, వారి పక్కన నిలబడాలనే ప్రజా ప్రభుత్వం ధృఢసంకల్పం. జిల్లా ప్రజా ప్రతినిధులు అందరం కలిసికట్టుగా పని చేసి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం.గతంలో వరదలలో సహాయం పేరిట దోచుకున్న పరిస్థితి. బాట పేరుతో ప్రజలను మళ్లీ మోసం చేయడానికి బయలుదేరిన కవిత. మీ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిని అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదు అని ఎమ్మెల్యే నాయిని అన్నారు. వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం బాధాకరం తప్పకుండా ఏర్పాటు చేస్తానని ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగత అభివృద్ధి ఆలస్యం ఉన్న పిల్లలకు సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య





సంగారెడ్డి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

మానసిక వికలాంగత తో బాధపడుతున్న పిల్లలు మన సమాజంలో అంతర్భాగం. వారికి సమాన అవకాశాలు కల్పించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని హాస్టల్ గడ్డలో ఉన్న సహారా ప్రాథమిక పునరావాస కేంద్రం లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు ... ఇలాంటి సమగ్ర పునరావాస కేంద్రాలు ఏర్పాటు తో వికలాంగత పిల్లలకు ప్రయోజనం కలుగుతుంది అని అన్నారు . పిల్లల కోసం సంస్థ చేపడుతున్న ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, బిహేవియర్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ వంటి సేవలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సమాజంలోని అంచున ఉన్న పిల్లలకు ప్రేమ, శ్రద్ధ, విద్య, ఆరోగ్యం అందించాలనే సంకల్పాన్ని బలపరుస్తూ సహారా కేంద్రం సేవలు వారి జీవితాలలో వెలుగులు నింపుతున్నాయి అని కలెక్టర్ అన్నారు. సహారా కేంద్రం ఆదర్శప్రాయంగా ఉంది అని అభిప్రాయపడ్డారు. సహారా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రతిమా రెడ్డి, డైరెక్టర్ శంకర్లు కేంద్రం కార్యకలాపాలను కలెక్టర్ కు వివరించారు . ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ... త్వరలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల కోసం ఇన్‌క్లూజివ్ స్కూల్ ప్రారంభించే ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని వారు వెల్లడించారు. సాధారణ విద్యార్థులు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలు కలిసి చదివే విధంగా ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ పద్ధతిని అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో 50 మందికి పైగా పిల్లలు వివిధ థెరపీలను పొందుతున్నారని తెలిపారు. ఇతర సేవలతో పాటు, సహారా సంస్థ ఒక ఇన్‌క్లూజివ్ ఆసుపత్రిని కూడా నిర్వహిస్తోంది. ఇక్కడ పిల్లలు, పెద్దలు అందరూ వైద్య, మానసిక, శారీరక పునరావాస సేవలు పొందుతున్నారు. అలాగే వికలాంగుల నైపుణ్యాభివృద్ధి కోసం వృత్తి శిక్షణా కేంద్రం ద్వారా హస్తకళలు, కంప్యూటర్ నైపుణ్యాలు, చిన్న వ్యాపార శిక్షణ వంటి కోర్సులు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, తల్లిదండ్రులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం బిఎస్ఎఫ్ఐ నాయకులు కర్ల ప్రేమానంద్.






కోదాడ : నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని డ్రగ్స్ అవగాహన పై గురువారం కోదాడ పట్టణంలో లోటస్ స్కూల్ నందు బిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యాంటి డ్రగ్స్ ఎవర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమానంద్ మాట్లాడుతూ. మాదకద్రవ్యాల ప్రభావం నుంచి సమాజాన్ని దూరంగా ఉంచడం కోసం ప్రతి యువకుడు బాధ్యత తీసుకోవాలని విద్యార్థులతో పాటు తమ స్నేహితులను కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సమాజంలో మద్యపానం, ధూమపానం, గంజాయికి నో చెప్పి ఆరోగ్యవంతమైన, చైతన్యమయమైన భారత నిర్మాణానికి తోడ్పడాలని వారు ఆకాంక్షించారు. అలాగే మాదకద్రవ్యాల వాడకం నేటి యువతలో వేగంగా పెరుగుతోందని, అది వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబం, సమాజం మొత్తానికి ముప్పుగా మారుతోందని తెలిపారు. డ్రగ్స్, సిగరెట్, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉంటేనే మన ఆరోగ్యం, భవిష్యత్తు కాపాడబడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో లోటస్ స్కూల్ చైర్మెన్ నంద కిషోర్, కరస్పాండెంట్ బి రామారావు, డైరెక్టర్ శేఖర్, టి.అంజయ్య ప్రిన్సిపాల్ డి సైదులు మరియు బిఎస్ఎఫ్ఐ కోదాడ నియోజకవర్గ ఉపాధ్యకులు హేమంత్ క్రిష్ణ, అంచ శివ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## గణపవరంలో డాక్టర్ అందే శ్రీ ఘనంగా సంతాప సభ.



కోదాడ : నవంబర్ 13(తెలంగాణ పత్రిక)

కోదాడ మండలం గణపవరం గ్రామంలో గ్రంథాలయం సెంటర్ వద్ద గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి రచయిత డాక్టర్ అందె శ్రీ సంతాప సభ లో నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోదాడ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామి రెడ్డి. మాట్లాడుతూ అందే శ్రీ మరణం తెలంగాణ సాహితీ రంగానికి రాష్ట్రానికి తీరనిలోటని. ఆయన ప్రజా ఉద్యమాల్లో తెలంగాణ ఆవిర్భావంలో చేసిన కృషికి గుర్తింపుని ఇచ్చారు. ఆయన పాటలు రచనలు యువతకు స్ఫూర్తినిస్తాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జాబిశెట్టి నాగప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండి చిన కోటయ్య, బల్గూరి దుర్గయ్య, జే ఈ గ్రంథాలయ చైర్మన్ వట్టికూటి వెంకటేశ్వర్లు, కొండ నరసింహారావు, పెదమర్తి బుచ్చాలు, సంపటం శ్రీను, కొండ ధనమూర్తి, బండి సత్యం, గురవయ్య, వెంకటేశ్వర్లు, వట్టే వెంకన్న, గోపిరెడ్డి, గోపయ్య, నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది. తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




ముధోల్:13నవంబర్(తెలంగాణ పత్రిక)

బైంసా పట్టణంలోని అపెక్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండల కేంద్రంలోని నూర్ పాలీ క్లినిక్ లో చేపట్టిన ఉచిత వైద్య శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు సనోబర్ రహమాన్, చిన్నపిల్లల వైద్య నిపుణులు జీషాన్ లు రోగులకు వైద్య పరీక్షలను చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. గర్భిణులకు వైద్య పరీక్షలను నిర్వహించడంతోపాటు అపెక్స్ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ ప్రత్యేక శ్రద్ధ ఉంటుందన్నారు. బిపి షుగర్, దీర్ఘకాలికంగా ఉన్న రోగులకు పరీక్షలను చేసి మందులను పంపిణీ చేశారు. చిన్నపిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 100మంది రోగులకు ఉచిత పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మైనోద్దీన్ సిద్ధికి, మండల గ్రామీణ వైద్యుల అధ్యక్షులు చాతదుర్గ ప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షఫీవుల్లాఖాన్ లు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని కంప్యూటర్ ఆపరేటర్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ చారి డిమాండ్ చేశారు



సంగారెడ్డి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......

నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో పాఠ్యపుస్తకాలు తరలించే క్రమంలో జరిగిన దురదృష్టకర సంఘటనలో విద్యార్థులు గాయపడిన విషయాన్ని కారణంగా చూపుతూ, ఎంఐఎస్ కోఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, సీఆర్‌పీ లను టర్మినేట్ చేయడం తీవ్రంగా ఖండనీయమని రాయికోడ్ మండల సమగ్ర శిక్ష సిబ్బంది పేర్కొన్నారు.ప్రమాదానికి కారణం అయినా వారికి కాకుండా పైఅధికారి ఆదేశం పాటించి పుస్తకాలు ఇచ్చిన వారిని గత దశాబ్ద కాలంగా తక్కువ వేతనాలతోనూ, అంకితభావంతోనూ సేవలందిస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులపై ఇలాంటి చర్యలు నిరుత్సాహపరుస్తాయని, నిజానిజాలను వెలికితీసి సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాయికోడ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో, రాయికోడ్ ఎంఐఎస్ కోఆర్డినేటర్ మోహన్ గారు,సీఆర్‌పీలు రాజు గారు, దత్తు గారు, మెసెంజర్ నిర్మల గారు తదితరులు పాల్గొన్నారు.సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాయికోడ్ మండలం, సంగారెడ్డి జిల్లా.

తెలంగాణ పత్రిక



## బీసీ ధర్మ పోరాట దీక్షకు అంబేద్కర్ సంఘం మద్దతు



కామారెడ్డి, నవంబర్ 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కేంద్రంలోనీ నిజాంసాగర్ చౌరస్తాలో చెప్పటిన 42 రిజర్వేషన్ బీసీ ధర్మ నిరహా దీక్షకు మద్దతు తెలిపిన అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తోల గంగారాం. వారు మాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్ పెంచాలని పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చలని లేని పక్షంలో పెద్ద ఎత్తులో ధర్నాలు రాస్తారోకోలు కేంద్ర మంత్రులు, ఎంపీ ల, ఎంఎల్ఏ ఇల్లు ముట్టడీలు చేపడుతాము అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సప. శివరాములు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు లేగ్గేల.రాజు, కుంబల లక్ష్మణ్ యాదవ్, యూత్ అధ్యక్షులు నాగరాజు, రాజక సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, సిపిఎం చంద్రశేఖర్, వెంకట్ గౌడ్, వడ్ల సాయి కృష్ణ, బీసీ సంఘం నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణగా నిర్మల్ పోలీసులు

-నారి శక్తి సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ



-ముధోల్:13నవంబర్(తెలంగాణ పత్రిక)

డయల్ 100 కు కాల్ చేయడం తో ముధోల్ పోలీస్ నారిశక్తి బృందం సమయ స్ఫూర్తితో స్పందించి ఆత్మహత్యకు యత్నించిన మహిళ ప్రాణాల్ని కాపాడారు. వివరాల్లోకెళ్తే ముధోల్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ కుటుంబ సమస్యలతో బాధపడుతూ గ్రామ శివారులోని చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించింది. ఈ సమాచారం డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న ముధోల్ పోలిస్ నారిశక్తి బృందం సమయస్ఫూర్తితో స్పందించి తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని ఆ మహిళను రక్షించారు. ముధోల్ పోలిస్ స్టేషన్ లో ఆమెకు కౌన్సిలింగ్ ఇచ్చి, కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈసందర్భంగా ఎస్పీ జానకి షర్మిల గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడార. మహిళలు ఎలాంటి సమస్యలు వచ్చినప్పుడు తక్షణ సహాయం కోసం డయల్ 100 కు ఫోన్ చేయాలన్నారు. పోలీస్ శాఖ ప్రజల రక్షణగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా ముధోల్ సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సిస్ పర్యవేక్షణలో నారిశక్తి బృందం వెంటనే స్పందించి మహిళ ప్రాణాలను కాపాడడంతో ఎస్పీ నారిశక్తి బృందాన్ని అభినందించారు.

## నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇండ్ల పథకం

-లక్కం నాంపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 13



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు లక్కం నాంపల్లి పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ఇన్నాళ్లుగా పూరి గుడిసెలో జీవనం సాగిస్తూ, ఒక సొంత ఇంటి కోసం ఎదురు చూస్తున్న వారికోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో మేలు చేస్తుందని అన్నారు సొంత ఇంటి కల నిజమై ఆనందంతో మురిసిపోతున్న కుటుంబసభ్యులు, తమ జీవితంలో వెలుగు నింపుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తు ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి నిరుపేద కుటుంబాలు సొంత ఇల్లు కలను సాకారం చేసుకుంటున్నాయని రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా సాగుతూ, గ్రామీణ కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలను నింపుతున్నాయంటూ ఆనందం వ్యక్తం చేస్తూ రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమ వ్యక్తం చేశారు.

## ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే ప్రజా ప్రభుత్వం : మంత్రి పొంగులేటి





- మంగాపురం తండా అభివృద్ధికి ?7.65 కోట్లు
-బుద్దారం గ్రామాభివృద్ధికి ?12.24 కోట్లు
-సీసీ రోడ్ల శంకుస్థాపన, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

(తెలంగాణ పత్రిక నవంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నేలకొండపల్లి: రాష్ట్రంలో ప్రతి పేదింటికి వెలుగులు తెచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆయన నేలకొండపల్లి మండలంలో పర్యటించి మంగాపురం తండా, బుద్దారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంగాపురం తండాలో ?30 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి, గత 20 నెలల్లో ?57 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. మంగాపురం-నాచేపల్లి మధ్య ?4.50 కోట్లతో బీటీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయని, రావిగూడెం-మంగాపురం తండా మధ్య ?2.22 కోట్లతో బీటీ రోడ్డు పనులు పూర్తయ్యాయని వివరించారు. అదనంగా ?7 లక్షలతో అంగన్‌వాడీ భవనం నిర్మాణం కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. మొత్తం మంగాపురం తండా అభివృద్ధికి ?7.65 కోట్ల నిధులు మంజూరు చేశామని వెల్లడించారు.బుద్దారం గ్రామంలో ?26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించామని, నేలకొండపల్లి-గంద్రాయి బీటీ రోడ్డు పై ?7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని చెప్పారు. గత 22 నెలల్లో బుద్దారం గ్రామాభివృద్ధికి మొత్తం ?12.24 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తయిందని, రైతులకు మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు క్వింటాల్‌కు ?500 బోనస్ అందిస్తున్నామని చెప్పారు. రైతు భరోసా కింద ?9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌లో సన్నబియ్యం సరఫరా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పేదల గృహ నిర్మాణ పథకాలను విస్మరించిందని విమర్శించిన మంత్రి, ప్రజా ప్రభుత్వం మొదటి ఏడాదిలోనే 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేసిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ మూడు విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. నేలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 58 మంది లబ్ధిదారులకు ?20.29 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ మరమ్మతులు చేయించిన.. 1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం..

నర్సంపేట నవంబర్ 13 తెలంగాణ పత్రిక





దోమల నివారణకై డ్రైనేజీ కాలువలో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ కొట్టించండీ అని పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలియజేసిన..మున్సిపల్ అధికారులు మాత్రం పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు..ఈ సందర్భంగా 1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ పరిధి 1వ వార్డులోని పలు గల్లీలో మిషన్ భగీరథ వాటర్ పైప్లైన్ లీకేజ్ కావడంతో..ఇళ్లలోకి మంచి నీళ్లు రావట్లేదు అని మా దృష్టికీ వార్డు ప్రజలు తీసుకురావడంతో..మున్సిపల్ అధికారులకు పలుమార్లు విషయాని తెలియచేయడంతో...శిరంశెటి నగేష్ ,దంచనాదుల రాజు ,కొల్లాపురం సాంబయ్య ,గట్ల సందీప్ ,కాసుల విజయ , ఎంసిపిఐయు కాలనీ లో సరోజన ఇంటి ముందు లీకేజీల మర్మతులు చేయించడం జరిగిందని అన్నారు..గత నెల రోజుల కింద వార్డుల్లో ఎక్కడ చెత్త అక్కడే ఉంది డ్రైనేజీలు సరిగా తీయడం లేదు %డ% రోడ్డుకు ఇరువైపుల పిచ్చి మొక్కలు పెరిగి.. గల్లీలో ఇక్కడే ఉంది అని పేపర్ ప్రకటనలు ఇవ్వగా.. పేపర్ ప్రకటనలు ఇచ్చిన మరసటి రోజు అక్కడక్కడ డ్రైనేజీలు తీసి మురికి డ్రైనేజ్ కాలువ పక్కనే వేసి వెళ్ళినారు.. తీసిన ఊరికి చెత్త ఎత్తుకొని పోకపోవడంతో..మళ్ళీ డ్రైనేజీ చెత్త కాలువలోనే పడింది..కావున డ్రైనేజీ కాలువ తీసి ఏం లాభం కమిషనర్ చెప్పాలని...తీసిన మరుసటి రోజే చెత్తను డంపింగ్ యార్డ్ కు పంపాలని కోరారు..అదేవిధంగా డ్రైనేజీ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలని దోమల నివారణకై పాగింగ్ కొట్టించాలని మున్సిపల్ అధికారులకు పలుమార్లు చెప్పిన పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు..కావున దయచేసి ఇప్పటికైనా ప్రజల ఆరోగ్యం కొరకై వెంటనే డ్రైనేజ్ కాలవల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి దోమల నివారణకు ఫాగింగ్ కొట్టించాలని మున్సిపల్ అధికారులను మళ్లీ కోరుతున్నాను అని తెలియజేశారు..

## విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వృద్ధికి స్ఫూర్తి కార్యక్రమం జిల్లా కలెక్టర్ డా.సత్య శారద

-రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో స్ఫూర్తి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్.
-మానసిక దృఢత్వాన్ని పెంపొందేంచే మూడు షార్ట్ ఫిలిం లను విద్యార్థులతో కలిసి వీక్షించిన కలెక్టర్....

వరంగల్ నవంబర్ 13 తెలంగాణ పత్రిక





విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వృద్ధికి, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే “స్ఫూర్తి” కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు.వరంగల్ నగర పరిధి రంగశాయిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, జిల్లా పరిషత్తు సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి లతో కలసి హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారు భవిష్యత్తులో ఏం కావాలనుకున్నారో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవాలన్నారు. ఈ సందర్భంగా మానసిక దృఢత్వాన్ని కల్పించే మూడు వీడియోలను ప్రదర్శించి అందులో ఉన్న నీతిని కలెక్టర్ విద్యార్థుల నుండి రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు భయం వీడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయి లో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధంగా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు. విద్యార్థులలో ధైర్యం లోపించడం వలన సరైన విద్యను అభ్యసించలేకపోతున్నారని, సమాజంలో జరుగుతున్న ప్రతి విషయం పట్ల ధైర్యం ప్రదర్శించినప్పుడే విద్యార్థుల్లో నిజమైన సృజనాత్మకత వెలుబడుతుందన్నారు. ఆరోగ్యకరమైన పిల్లలను నిర్మించడానికి, శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధిపై దృష్టి సారించి గురువారం రోజు స్ఫూర్తి కార్యక్రమం ద్వారా దాదాపు 100 పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ రంగాల నిష్ణాతులతో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు, పోటీతత్వం, అడ్డంకులు, సవాళ్లు, సమయం స్ఫూర్తి, ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడం పై వివరించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న స్ఫూర్తి కార్యక్రమాన్ని త్వరలో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలలకు విస్తరిస్తామని అన్నారు. విద్యార్థి వారి నుండి భయాన్ని తొలగిస్తే వారు మరింత సృజనాత్మకంగా తెలివిగా తీర్చి దిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.అంతకుముందు ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్, ఫిర్యాదుల పెట్టెలో ఫిర్యాదులను, మధ్యాహ్న భోజనం, రాగి జావా నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా ఫిర్యాదుల పెట్టెలో వేయాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. మెనూ పాటిస్తూ నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు వనజ, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత, ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే

# ఎలాంటివి అక్రమ రవాణా జరగడానికి వీలు లేదు

-జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు, సాయుధ పోలీసులతో నాకాబందీ..

-జిల్లా ప్రజల శాంతి, భద్రతల పరిరక్షణలో భాగంగా నాకాబందీ..

-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఐపిఎస్

జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక ప్రతినిధి నవంబర్ 13,

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ – ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండడం వలన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిషేధించబడిన గంజాయి, గుట్కా, అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలు, పిడిఎస్ రైస్ వంటి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఏవైనా వస్తువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ గారు తెలియజేశారు. ప్రజల శాంతి, భద్రతల రక్షణలో భాగంగా అంతర్ రాష్ట్ర నేరస్తులు, పేలుడు స్వభావం గల మందుగుండు సామగ్రి జిల్లాలోకి అక్రమంగా రాకుండా ప్రతి రోజు వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిర్దిష్ట ప్రాంతాలను ఎంపిక చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే నిన్న తేది: 12.11.2025 రాత్రి 9.00 గంటల నుండి 1.30 గంటల వరకు,





చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి–65 పై సుమారు 80 మంది పోలీస్ సిబ్బందిని వివిధ బృందాలుగా విభజించి నాకాబందీ కార్యక్రమం చేపట్టి, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో మొత్తం 850 వాహనాలను తనిఖీ చేసి, ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా కారులో తరలిస్తున్న మద్యం స్వాధీనం చేయడంతో పాటు, మద్యం సేవించి వాహనాలు నడిపిన 9 మందిపై డీడీ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నాకాబందీ కార్యక్రమం జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో అదనపు ఎస్పీ రఘునందన్ రావు, జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ పట్టణ ఇన్‌స్పెక్టర్ శివలింగం, బొల్లారం ఇన్‌స్పెక్టర్



రవీందర్ రెడ్డి, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, సదాశివపేట ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్, నారాయణఖేడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సాయుధ విభాగం సిబ్బంది, మరియు వివిధ సబ్‌డివిజన్‌లకు చెందిన ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ స్పందన - అంబేద్కర్ నగర్ కాలనీలో నీటి సరఫరా



వాంకిడి, నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):-

వారం రోజులుగా వాంకిడి లోని అంబేద్కర్ నగర్ కాలనీలో నీటి సరఫరా నిలిచి పోయిందనే తెలంగాణ పత్రిక బుధవారం ప్రచురితం చేసిన వార్తపై వాంకిడి గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు. బోర్వెల్ మోటర్ చెడి పోయి నీటి



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
www.telanganapatrika.in
13 Nov 2025 - Page 9

అంబేద్కర్ కాలనీ లో వారం రోజుల నుండి నీటి సరఫరా బంద్

-కాలనీ వాసులు నీళ్ళ కోసం పరేషాన్ అవుతున్నా ఇంకా కళ్ళు తెరవని పంచాయతీ అధికారులు

**తెలంగాణ పత్రిక కథనానికి స్పందన**

సరఫరా ఆగిపోవడంతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పత్రికలో కథనం ప్రచురితమైన వెంటనే అధికారులు చర్యలు



తీసుకొని గురువారం ఉదయం 9 గంటలకు ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేశారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. బోర్వెల్ మోటర్ ను త్వరగా బాగుచేసి కుళాయి ద్వారా నీటిని అందజేయాలని , భవిష్యత్తులో మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని కాలనీ వాసులు గ్రామపంచాయతీ అధికారులను కోరారు. కాలనీ వాసులు తెలంగాణ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోటగిరిలో విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష రుసుము చెల్లింపు

కోనేరు శశాంక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 13.

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో కోటగిరి మండల కేంద్రంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఎన్నారై కోనేరు శశాంక్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ ఉన్నత పాఠశాలలు కోటగిరి, ఎత్తోండ, కస్తూర్బా గాంధీ పాఠశాల కోటగిరి విద్యార్థులందరికీ 10వ తరగతి సంవత్సరం ఎగ్జామ్ రుసుము 197 మంది విద్యార్థిని విద్యార్థులకు 29వేల 965 రూపాయలు చెల్లించడం జరిగిందని కోటగిరి మండల బిజెపి అధ్యక్షుడు వేముల నవీన్ తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వేముల నవీన్ మాట్లాడుతూ.... మండలంలోని మూడు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన 197



మంది విద్యార్థులు విద్యార్థులకు సంబంధించిన ఫీజు రూపాయ లను మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్ కు అందించడం జరిగిందన్నారు. ఎగ్జామ్స్ రాసే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ లు కోనేరు ట్రస్ట్ తరఫున అందజేస్తామని తెలిపారు. పేద విద్యార్థుల చదువుల కోసం ఎల్లప్పుడు కోనేరు ట్రస్ట్ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో



పాఠశాలలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయునిరాలు కోటగిరి రుద్రూర్ బిజెపి మండలాల అధ్యక్షులు వేముల నవీన్ ఆలపాటి హరికృష్ణ పుల్లెల మోహన్రావు నాగేల్లి శ్రీనివాస్ వడ్ల శ్యామ్ విలాస్ ఏడ్డెడి రాజు మామిడి సాయిలు కన్నం దావులయ్య బ్యాగరి లక్ష్మణ్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలే పల్లిలో సీసీఐ కేంద్రం ప్రారంభించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 13

పత్తి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల కేంద్రంలోని పోలేపల్లి గేట్ సమీపంలో శ్రీ అభిషేక్ కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా నరసింహ,వైస్ చైర్మన్ గూడురు భాస్కర్ రెడ్డి, కె ఎన్ ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించడం జరిగింది. రైతులకు పత్తిపై మద్దతుధర గిట్టుబాటు అవడం లేదని, దీని మద్దతుధర పెంచాలని రాబోయే పార్లమెంటు సెషన్ లో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీతో సమన్వయం చేసుకుంటూ పత్తి మద్దతు ధర పెంచే విషయంపై చర్చను లేవదీసి, ధర పెంపునకు కృషి



చేస్తాము. తేమ పేరుతో రైతులను అనవసరంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు. ప్రతి సిసిఐ కేంద్రం వద్ద వచ్చే అభ్యంతరాలను పరిష్కరించేందుకు స్థానిక వ్యవసాయ, అధికారులతో కమిటి ఏర్పాటు చేశాము. రైతులకు ఎవరైనా అన్యాయం చేయాలని చూస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వ్యవసాయ అధికారి వద్ద తేమ యంత్రాలు ఏర్పాటు చేశామని, రైతుల పొలాల వద్ద తేమ శాతం



పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇంటి వద్దే ఆన్ లైన్ లో స్లాట్ బుకింగ్ ఎలా చేసుకోవాలి అనే దానిపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించడం జరిగింది. పత్తి రైతులకు నష్టం చేయాలని ఏ అధికారి ప్రయత్నించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగన్. ఫరీద్. శ్రీశైలం. శ్రీకాంత్. రమేష్. ప్రసాద్. కొండల్ రెడ్డి. కొమ్ము మహేష్. దినేష్ సాగర్. తదితరులు ఉన్నారు.

# రోగులు కోలుకోవడంలో ఫిజియోథెరపీ కీలకం

## డాక్టర్ భాస్కర్ రావు

-ఘనంగా కిమ్స్ ఫిజియోథెరపీ గ్రాడ్యుయేషన్



సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 13:

రోగులు కోలుకోవడంలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా. భాస్కర్ రావు. గురువారం కిమ్స్ హాస్పిటల్స్ లో కిమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ 2020 బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతను ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలన్నారు. రోగికి శస్త్ర చికిత్సలు చేసిన తర్వాత పూర్తి పాత్ర ఫిజియోథెరపిస్టులదే అన్నారు. కిమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ 2020 బ్యాచ్ విద్యార్థుల కృషి, సహనం మరియు నిబద్ధతను కొనియాడారు. కరోనా మహమ్మారి వంటి కష్టకాలంలో కూడా వారు తమ విద్యను విజయవంతంగా పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. కిమ్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు, డా. హరిని చెబ్రోలు మాట్లాడుతూ పట్టభద్రులను అభినందిస్తూ, వైద్య సేవల్లో దయ, నిష్ఠ, మరియు వృత్తి నైపుణ్యాన్ని కాపాడాలని సూచించారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అకాడెమిక్స్ డా. మనిమాలా రావు, డా. రాజ్ గోపాల్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మాట్లాడుతూ ఎక్కువగా ప్రమదాలుజరిగినప్పుడుచేసిన శస్త్రచికిత్సలలో తర్వాత ఈ ఫిజియోథెరపీ వల్లే వాలు త్వరగా కోలుకోవడానికి అస్కారం ఉంటుంది. అలాగే మెదడు సంబంధిత వ్యాధులకు కూడా ఈ ఫిజియోథెరపీ చాలా ఉపయోగపడు తుందన్నారు. పక్షవాతం వచ్చినప్పుడు చికిత్స తర్వాత పూర్తిగా ఫిజియో మీదనే ఆధారపడి వారు సాధారణంగా అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ఇక్కడ మీరు నేర్చుకున్న పలువురికి ఉపయోగపడేవిధంగాఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోడా. భారత్ కాంత్ రెడ్డి, సిఓఓ, కిమ్స్ హాస్పిటల్స్, డా.ఐ. వెంకటేశ్వర్ల, ప్రిన్సిపల్, కిమ్స్ ఫిజియోథెరపీ కళాశాల మరియు అధ్యాపక బృందం డా.సుధీంధ్ర, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మక్కజొన్న రైతులను ఆదుకోవాలని

# సీఎంకు బీజేపీ ఎమ్మెల్సీ అంజిరెడ్డి లేఖ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 13 తెలంగాణ పత్రిక



మొక్కజొన్న రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని, కౌలు రైతులు పండించిన మక్కలను కూడా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని బీజేపీ ఎమ్మెల్సీ డా. చిన్న మైల్ అంజిరెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరగగా, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పరిధిలో సుమారు 3.20 లక్షల మంది రైతులు ఈ పంట పండించారని తెలిపారు. వీరిలో చాలా మంది కౌలు రైతులే ఉండగా, క్రాప్ సర్వేలో పంట నమోదు కాకపోవడం వల్ల వారి మక్కలను మార్కెట్ యార్డుల్లో కొనుగోలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతుల శ్రమను దళారులు దోచుకుంటున్నారని, కౌలు రైతులు కేవలం రూ.1700కు అమ్ముకోవాల్సి వస్తోందని చెప్పారు. “ప్రతీ ఎకరానికి 18 క్వింటాళ్లు మాత్రమే కొంటాం అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు కోతలు పెడుతున్నారు? రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనాలి,” అని ఆయన ప్రశ్నించారు. మొక్కజొన్నకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ.2400గా నిర్ధారించినప్పటికీ, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రూ.330 బోనస్ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అడ్డికి పావుశేరు చొప్పున అమ్ముకునే దుస్థితి ఏర్పడిందని, వారి కష్టానికి తగిన న్యాయం జరగలేదని అంజిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. “కౌలు రైతులు పండించిన మక్కలను కూడా మద్దతు ధరతో ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి,” అని ఆయన డిమాండ్ చేశారు.

# బొల్లారంలో ఆస్తి పన్ను వసూళ్లు ముమ్మరం



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 13 తెలంగాణ పత్రిక

బొల్లారం మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ బి. కిషన్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ సెక్షన్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల యజమానులు ఆస్తి పన్ను చెల్లించడంలో ముందుకు వచ్చారు. అమరా ల్యాబ్ తరఫున శ్రీ శ్యాంసుందరరావు రూ.1,68,582, మీనాక్షి షెల్టర్ తరఫున శ్రీ ఇమాం బక్షి రూ.3,02,003 చెక్కుల రూపంలో మున్సిపాలిటీకి చెల్లించారు. ఆస్తి పన్ను బకాయిలు ఉన్న పరిశ్రమల యజమానులు, గృహ యజమానులు తక్షణమే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ బి. కిషన్ పిలుపునిచ్చారు. ఆస్తి పన్ను ఆన్లైన్‌లో గానీ, చెక్కు, డీడీ లేదా మున్సిపల్ కార్యాలయం, వార్డ్ ఆఫీసర్ల వద్ద ఉన్న హ్యాండ్ హెల్డ్ మిషన్ల ద్వారా గానీ చెల్లించవచ్చని రెవెన్యూ ఆఫీసర్ టి. నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి. కిషన్‌తో పాటు మేనేజర్ మల్లికార్జున స్వామి, రెవెన్యూ ఆఫీసర్ టి. నర్సింహులు, ఏఈ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి బీసీ గురుకుల పాఠశాలలో ఘోరం.

-కర్రతో విద్యార్థులకు చితకబాదిన ఉపాధ్యాయుడు...




-తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) నవంబర్ 13

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి బీసీ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులపై ఓ ఉపాధ్యాయుడు తీవ్రంగా కొట్టడంతో విద్యార్థులకు ఒంటిపై వాతలు వచ్చేవరకు కొట్టిన సంఘటన జరిగింది.క్లాస్ రూమ్ లో విద్యార్థులు నవ్వుతున్నారని ఆ ఉపాధ్యాయుడు ఆగ్రహానికి లోనయ్యాడు. విచక్షణ రహితంగా తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని చితకబాదిన సంఘటన కల్వకుర్తి బీసీ బాలుర గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. దాదాపుగా క్లాస్ రూమ్ లో అందరికీ కర్రతో చితక బాధడంతో విద్యార్థులకు వాతలు రావడం జరిగిందని, వెంకటేష్ అనే ఉపాధ్యాయుడు తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఎటువంటి సబ్జెక్టు బోధించే వాడు కాదని, అయిన విద్యార్థుల పట్ల ఇలా ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించడంలో గురుకుల పాఠశాల సిబ్బందిపై చర్య తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.విద్యార్థులపై ఉపాధ్యాయుడు వెంకటేష్ విచక్షణారహితంగా కొట్టడం పట్ల తోటి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు ఆగ్ర వ్యక్తం చేశారు.ఇలా చేస్తే పాఠశాలలకు వెళ్లాలంటేనే విద్యార్థులంతా భయభ్రాంతులకు గురవుతున్నారని గతంలో కూడా కొంతమంది విద్యార్థులపై ఇలాగే చేశాడని ఆరోపణలు కూడా ఉన్నాయి. కార్యక్రమంలో బిఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## " కాలభైరవ స్వామి జన్మదిన వేడుకలు సంపూర్ణం"

-ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే
-పెద్ద సంఖ్యలు దర్శించుకున్న భక్తులు

ఎల్లారెడ్డి, నవంబర్13(తెలంగాణ పత్రిక):



రామారెడ్డి మండలం ఇసన్నపల్లి-రామారెడ్డి గ్రామాల్లో వెలసిన శ్రీ కాలభైరవస్వామి జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు.ఐదు రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి.గురువారం ఉదయం శ్రీకాలభైరవ స్వామి విగ్రహాన్ని రెండు గ్రామాల్లోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు.వేడుకలకు హాజరైన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని లాగారు.ఆలయ ప్రాంగణంలో ఏర్పటు చేసినా దక్షయజ్ఞం అగ్ని గుండాలను కౌలాస్ మహంత్ ఆధ్వర్యంలో రామారెడ్డి వీరశైవులు జంగం ప్రభాకర్ స్వామి నిర్వహించారు.భక్తులు ఓం భైరవ అంటూ అగ్ని గుండాలు దాటారు. అనంతరం గర్భగుడిలోని స్వామి మూలవిరాట్‌ను ఎమ్మెల్యే దర్శించుకొని పూజలు చేశారు. ఐదు రోజుల పాటు జరిగిన ఉత్సవాల భక్తులకు ఎలాంటి సమస్యలు లేకుండా సకల ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ నిర్వహకులు ప్రభు తెలిపారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల నుండి భక్తులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## సామాజిక రచయిత అందేశ్రీకి ఘననివానుల సమర్పణ




పెద్ద గూదూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

ల మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికల )యందు, సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో కాళోజి నారాయణ రావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా అందెశ్రీ కి నివాళులు కూడా అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య హాజరై నివాళులు అర్పించినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాటి అమృత, రామయ్యలు మాట్లాడుతూ.. కాళోజి తెలంగాణ ప్రజల ప్రతి ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా, రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం, కవిత్వం రాసిన ప్రజాకవి, హక్కులడిగిన ప్రజల మనిషి, ఉద్యమం నడిపిన ప్రజావాది అన్నారు. అందెశ్రీ తెలంగాణ రచయిత, తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీతం రచించాడు. అందే శ్రీ తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించారు. అందుకుగాను 2025 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా కోటి రూపాయల పురస్కారం అందుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న ఉపాధ్యాయులు వి. ప్రసాద్, ఆల్ ఇండియా ఆదివాసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు అయిలబోయిన వీరయ్య, ఎ.రమాదేవి, సిహెచ్ ఉమారాణి, ఎం శ్రీను, ఏ విజయ, పి. అమృత, విజయ, సుధాకర్, సిహెచ్. స్వప్న, బి. ఝాన్సీరాణి, బి జానయ్య, జి భారతి, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ బస్టాండ్ కోసం వరంగల్ ప్రజల ఆత్మ గౌరవ పోరాట మహా ధర్నా

-కార్యక్రమంలో పాల్గొన్న..బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

-వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 13 తెలంగాణ పత్రిక





భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వరంగల్ బస్టాండ్ కోసం వరంగల్ ప్రజల ఆత్మ గౌరవ పోరాట మహా ధర్నా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మహా నగరం తరువాత మహా నగరంగా పిలువబడే నగరం వరంగల్, ఇదివరకు అధికారంలో ఉన్న బిఆర్ ఎస్ ప్రభుత్వం కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కానీ వరంగల్ జిల్లా అభివృద్ధి చేయడంలో విఫలం అయ్యింది.ఉమ్మడి వరంగల్ జిల్లాలో బస్టాండ్ నిర్మాణం కోసం పనులను వేగవంతం చెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు, ముఖ్యంగా మా నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మధ్యతరగతి,పేద కుటుంబాలు నిత్యం బస్ లో ప్రయాణం చేస్తూ బస్టాండ్ నిర్మాణం సరిగా లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి బస్టాండ్ నిర్మాణ పనులను వేగవంతం చెయ్యాలని భారతీయ జనతా పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నర్సంపేట నియోజకవర్గ నాయకులు, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికల అడ్వెంచర్ క్యాంప్‌కు కలెక్టర్ పి.ప్రావీణ్య అభినందన

-ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థినుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం

-సంగారెడ్డి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......





సంగారెడ్డి జిల్లా ,పుల్కల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులు, సంగారెడ్డి మండలం లోని మంజీరా పర్యాటక కేంద్రంలో నిర్వహించిన ఒక రోజు అడ్వెంచర్ హంట్ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రకృతి సోయగాల మధ్య విద్యార్థినులు గుడారాలు వేసుకుని ఒక రోజు బస చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య స్వయంగా అడ్వెంచర్ క్యాంప్‌ను సందర్శించి విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ .ఇలాంటి అడ్వెంచర్ కార్యక్రమాలు విద్యార్థుల్లో ధైర్యసాహసాలు, ఆత్మవిశ్వాసం, బృందస్ఫూర్తిని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. జీవితంలో ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి, వాటిని భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలి. ఈ తరహా అనుభవాలు మీ వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయి అని విద్యార్థినులకు సూచించారు. అమ్మాయిలు, శక్తి, ధైర్యం, సాహసానికి పరిమితులు లేవు. నేటి సమాజంలో ఆడబిడ్డలు అంకితభావంతో ముందుకు సాగి, విద్య, ఉద్యోగం,వ్యాపారం వంటి ప్రతి రంగంలో ప్రతిభను నిరూపిస్తున్నారు. మహిళలు స్వయం ఉపాధి లేదా ఉద్యోగాల ద్వారా ఆర్థికంగా ఎదగడం దేశ అభివృద్ధికి కూడా దోహదం చేస్తుంది అని తెలిపారు. ప్రకృతి వాతావరణంలో నిర్వహించిన ఈ అడ్వెంచర్ హంట్ కార్యక్రమం విద్యార్థినుల్లో ఉత్సాహం, మానసిక ప్రశాంతత, సృజనాత్మకతను పెంచిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏం ఇ ఓ శంకర్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలికలలో సృజనాత్మకతను పెంపొందించాలి:

## -జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

-మానసిక ఒత్తిడిని తగ్గించే వినూత్న కార్యక్రమాలు చేపట్టాలి...
-ఓపెన్ టెన్త్, ఇంటర్ లో మంచి మార్కులు సాధించాలి...
-మెనూ ప్రకార మహారాపదార్థాలు అందించాలి..

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 13:








బాలికలలో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించే వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు.

నిమ్బోలి అడ్డ ప్రభుత్వ బాలికల వసతి గృహం (జువెనైల్ జస్టిస్ శాఖ)లో నావార్థ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల అభిరుచి మేరకు వసతి గృహంలో నిరుపయోగంగా ఉన్న వస్తువులను సృజనాత్మకతో ఉపయోగ కరమైన కొత్త వస్తువులను తయారుచేసే విధంగా ప్రత్యేక తర్ఫీదు అందించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమాలు చేపట్టడంతో బాలికలలో సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు మానసిక ఒత్తిడిని తగ్గించవచ్చని సూచించారు.నావార్థ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ పిల్లలతో మాట్లాడుతూ విద్య ఒక విలువైన ఆయుధమని ఓపెన్ టెన్త్,ఇంటర్ చదువుతో పాటు ఎంచుకున్న అంశంలో శ్రద్ధగా కష్టపడి పనిచేయాలని ప్రోత్సహించారు.అదేవిదంగా ఇక్కడ అందిస్తున్న కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్, బ్యూటీషియన్,మగ్గం వర్క్, కోర్సులతో పాటు ఈ నావార్థ కార్యక్రమం కూడా బాలికలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ శ్రద్ధపెట్టాలని అన్నారు.తదుపరి భోజనశాల, వంటగదిని పరిశీలించి గదులను పరిశుభ్రంగా ఉంచాలని,ఆహార పదార్థాలను రుచి చూసి మెనూ ప్రకారం అందించాలని అలాగే బాలికలకు అందుతున్న సదుపాయాలను తెలుసుకున్నారు.అలాగే బాలికలకు ఆరోగ్య పరీక్షలు ఎప్పటికప్పుడు చేపట్టాలని, వసతి గృహంలో గదులతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు మైథిలి, వయోవృద్ధుల శాఖ ఎడి రాజేందర్, జాయింట్ డైరెక్టర్ ఎఫ్ఎం మంజుల, వైద్యురాలు డాక్టర్ జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట నవంబర్ 13 తెలంగాణ పత్రిక



వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురజాల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సిరిపురపు నరసయ్య , పత్రి సారంగపాణి కి 1 లక్ష 22 వేల 400 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు . కొక్కు అనిల్ కి 75000 /చెక్కు పోటు సునీత కి 30000/చెక్కు అందజేసిన కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు గజ్జిరాజు. ఏఎంసి డైరెక్టర్ డక్క శ్రీనివాస్. గాదె సాంబయ్య గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ గౌడసంఘం అధ్యక్షులు గుడిశాల శ్రీనివాస్ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మంచిగా కుమారస్వామి. కక్కర్ల సూరయ్య అల్లి రాజకుమార్ ఏకాంబరం. మంచిగా రవి.తదితరులు పాల్గొన్నారు

# గంజాయి, డ్రగ్స్,నగదు స్వాధీనం

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 13:



తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ సమీపంలోని కెబీఆర్ పార్క్ బంజారా హీల్స్‌లో గంజాయి డ్రగ్స్ అమ్మకాలు జరుగు తున్నాయనే సమాచారం మేరకు హైదరాబాద్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ సీఐ చంద్రశేఖర్ గౌడ్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు.ఈ దాడిలో 2.50 కేజీల గంజాయి,రెండు గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్,రూ. 5500 నగదును స్వాధీనం చేసుకున్నారు. రెండు సెల్ ఫోన్లు,రెండు బైక్‌లను కూడ సీజ్ చేశారు.ఈ కేసులో పి. వేమేష్, కె.దేవి చరణ్, వై.హేమంత్‌లను అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.ఈ దాడిలోసీఐతోపాటు కానిసేబుళ్లు కిరణ్, శ్రీకాంత్,సాయి కుమార్, ప్రసాద్‌లు పాల్గన్నారు.గంజాయి, డ్రగ్స్‌తో పాటు ముగ్గురు నిందితులను అమీర్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్‌అప్పగించారు..

# బీసీ బిల్లు కోసం జాతీయ స్థాయిలో ఉద్యమాలు నిర్వహించాలి

**-పార్లమెంట్ బిల్ ఆమోదానికి రాజకీయ పార్టీలు చొరవ తీసుకోవాలి**
**-టీజేఏసీ మహబూబాబాద్ జిల్లా చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, బీసీలకు రాజ్యాధికారం, జనాభాకు అనుగుణంగా చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలంటే పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదం ద్వారానే సాధ్యమని, దానికోసం జాతీయ స్థాయి ఉద్యమాన్ని నిర్మించాల్సిన సమయం ఆసన్నమైందని, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) మహబూబాబాద్ జిల్లా చైర్మన్ డాక్టర్ డోలి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గూడూరు మండల బీసీ జేఏసీ ఆధ్వర్యం లో గురువారం బీసీ ధర్మ పోరాట దీక్షను నిర్వహించారు. ఈ దీక్షలను డాక్టర్ డోలి సత్యనారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక ఓటర్లు బీసీ కులాల వారే అనే విషయం పాలకవర్గ ప్రభుత్వాలకు తెలుసని, కానీ వారికి రాజ్యాధికారం ఇవ్వడానికి మాత్రం అంగీకరించడం లేదన్నారు. బీసీ కుల గణన విషయంలో ప్రజలను మభ్యపెడుతూ తప్పుదోవ పట్టించి వారిని మరిపించి మురిపించే ప్రయత్నం చేయడం తప్పా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు బీసీ కులగణాన కలగానే మిగిలిపోయిందని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపునిచ్చిన బీసీ కులాలకు రాజ్యాధికారం కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశంలో 1931లో తొలిసారిగా



జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైందని, ఆ సమయం లో మన దేశానికి అన్ని ఆధారాలు లేవన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రతి పదేళ్లకోసారి జనాభా గణాన చేపట్టాలని అంగీకరించారన్నారు. అయితే జనం లెక్కల ప్రక్రియ కొనసాగుతుండగా కుల గణన అంశం చర్చకు రాకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. 75 ఏళ్లు గడచిన నేటికీ బీసీ కుల గణన చేపట్టడం లేదని విమర్శించారు. దేశ జనాభాలో 75 శాతం మంది బీసీ కులాలకు చెందిన వారు ఉన్నారని, రాజ్యాధికారాన్ని అనుభవిస్తున్న వారిలో 75 శాతం మంది అగ్రవర్ణాలకు చెందిన వారే కావడం శోచనీయమన్నారు. అగ్రవర్ణాల ఆధిపత్యంతో అణిచివేతకు గురవుతున్న బీసీలంతా ఒకే గొంతుకతో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలు. ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో 50 శాతం రిజర్వేషన్లను సాధించుకునే అంతవరకు దశలవారీగా పోరాటాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర , జిల్లా నాయకులు ముంజాల రాజేందర్, పెద్దకాసు కుమారస్వామి, వేముల వెంకన్న, జెర్రిపోతుల వెంకన్న, పింద్రాల రాందాసు, పుట్ట ఐలయ్య, పొడిశెట్టి సురేష్ ,సామాజిక అధ్యయన



వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య, టిడబ్ల్యూజేఏ జిల్లా అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్, బీసీ జేఏసీ మండల చైర్మన్ చీర బిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణు, టీయూడబ్ల్యూజే( ఐజేయు) మండల అధ్యక్షుడు గుర్రపు యకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షుడు ముక్తవరం సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రావుల సత్యనారాయణ, బీసీ జేఏసీ నాయకులు చిలుపూరి వెంకన్న, సమ్మెట సుధాకర్, మాదాసు రమేష్, నూకల ఉపేందర్, నూకల సురేందర్, బుడిగే సతీష్ , చిట్టె వెంకటేశ్వర్లు, గుండెబోయిన మల్లేష్, రాసమల్ల వెంకటేశ్వర్లు, తండా శ్రీహరి, ఎలమందల ఉప్పలయ్య, సంపంగి రామచందర్, ధోని యాదగిరి, సమ్మెట కొమ్మాలు, మంగ చేరాలు, కోరే కొమరయ్య, మండల కొమురయ్య, మండల ఉపేందర్, ముంజాల సంజీవ, తంగళ్ళపల్లి కృష్ణ , వంగపండ్ల మల్లేష్, పాపని శ్రీనివాస్, పొన్నోజు నవీన్, రాసమల్ల రాములు, రాసమల్ల యాకయ్య, పగిడిపాల మల్లయ్య, ముంజాల సదానందం, భీమగాని యాదగిరి, గడ్డల శ్రీనివాస్, అగల్దివిటి బాలరాజు, తదితరులు పాల్గొనగా, గోపా జిల్లా కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్ నిమ్మరసం అందజేసి దీక్షను విరమింప చేశారు.

# రైస్ మిల్లర్లు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలులో మోసం చేయకుండా చర్యలు తీసుకోవాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్**



-సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 13, తెలంగాణ పత్రిక

సిరిసిల్ల బివై నగర్లో అమృత్‌లాల్ శుక్ల కార్మిక భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఐకెపి సెంటర్లలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి, గన్నిసంచులు అందుబాటులో ఉంచాలని కోరారు.రైస్ మిల్లర్లు రైతుల వద్ద నుండి ప్రతి సంచికి రెండు నుండి మూడు కిలోల వరకు అదనంగా ధాన్యం తీసుకుంటూ దోపిడీ చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, రైతులకు న్యాయం చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది.గత సీజన్‌లో సేకరించిన సన్నబియ్యానికి బోనస్‌ను ప్రభుత్వం తక్షణమే అందించాలని, అలాగే ధాన్యం కొనుగోలు ఆలస్యం వల్ల రైతులు వర్షాల భయంతో ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన తెలిపారు.ప్రైవేట్ వ్యాపారులు తేమ పేరుతో ఒక కింటకు 8 కిలోల వరకు కోతలు విధిస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని, ఇలాంటి మోసగాళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, రైస్ మిల్లుల లైసెన్సులు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, కోడం రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నారం నరసయ్య, సూరం పద్మ, గురుజాల శ్రీధర్, శ్రీరాముల రమేష్ చంద్ర తదితరులు కూడా హాజరయ్యారు.

# జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి పడావో బిబేటి బచావో

సంగారెడ్డి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం లో భాగంగా, నంది కంది గ్రామపంచాయతీ లో మరియు జిల్లా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బాల్య వివాహలనిర్మూలన పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సమన్వయ కర్త పల్లవి మాట్లాడుతూ బాల్య వివాహలు నిషేధ చట్టం 2006 గురించి, పోష్ యాక్ట్ , పోక్స్ యాక్ట్,హెల్ప్ లైన్



నంబర్స్, సోషల్ మీడియా, ఆడపిల్లల ప్రాముఖ్యత, విద్య యొక్క ప్రాముఖ్యత మరియు తదితర అంశాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త,



పంచాయతీ సెక్రెటరీ, మెడికల్ ఆఫీసర్, పాఠశాల ప్రిన్సిపాల్, జెండర్ స్పెషలిస్ట్, హెల్త్ ఎడ్యుకేటర్, ఏ యన్ యమ్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్ , స్కూల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



కామారెడ్డి ,నవంబర్ 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తాడ్వాయి మండలం బ్రహ్మణపల్లి గ్రామంలో 12 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న అంగన్‌వాడీ భవనానికి గురువారంశంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో బ్రహ్మణపల్లి గ్రామానికి ఒక్క డబుల్ బెడ్‌రూమ్ ఇల్లుకూడా మంజూరు కాలేదు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, కేవలం ఈ గ్రామానికే 31 ఇళ్లను ఆమోదించగా, అందులో 21 ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి అని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లు కుడా వెంట వెంటనే లభిధారుల బ్యాంక్ ఖాతాలో జమ అవుతున్నాయి అని గుర్తుచేశారు. ప్రభుత్వంతో మాట్లాడి నియోజకవర్గాన్ని మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు తీసుకుని రావడానికి కృషి చేస్తున్నాను అని తెలిపారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరడం జరిగింది. అలాగే ఆయన పేర్కొన్నారు "ప్రతి పేద కుటుంబం సొంత ఇల్లు కలిగి ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. అంగన్‌వాడీ భవనం, గ్రామ పంచాయితీ భావన నిర్మాణాలు, సీసీ రోడ్లు, హెల్త్ సబ్ సెంటర్లు, ఇండిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ముందుకు సాగుతున్నాయి అని ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలిపారు.

# పోలీస్ స్టేషన్ రైటర్లు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

**-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి, నవంబర్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోని పోలీస్స్టేషన్ రైటర్లు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న రైటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

**బాధ్యతతో వ్యవహరించాలి**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూరైటర్లు స్టేషన్లలో బాధ్యతతో వ్యవహరించాలన్నారు. విధులు, బాధ్యతలు, రికార్డ్ నిర్వహణ, వృత్తి నైపుణ్యాలపై ఎస్పీ రాజేష్ చంద్ర పలు సూచనలు అందజేశారు. ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. తప్పులు లేకుండా డాక్యుమెంట్లు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువజనోత్సవాల్లో రభింద్ర విద్యార్థుల ప్రతిభ



ముధోల్: 13నవంబర్(తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లాలో జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో ముధోల్ రభింద్ర హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచిన ట్లు ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ తెలిపారు. జిల్లాస్థాయి 2006 యువజనోత్సవాలు భాగంగా వైజ్ఞానిక ప్రదర్శన యువజన సాంస్కృతి పోటీల్లో విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు. వాయిస్ కంట్రోల్ రోబోట్ ను రూపొందించి ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ విద్యార్థులు చేసిన అద్భుతమైన ప్రదర్శనను తిలకించి,విద్యార్థులు దాగివున్న ప్రతిభను బయటకు వెలికి తీసేందుకు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రశంస పత్రాలు అందుకోవడంతో పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్, చైర్మన్, పోతన్న యాదవ్ , భీం రావు దేశాయ్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా ఎన్నికైన సంపత్ కు అభినందనల వెల్లువ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ లో బిఏఫైనలియర్ చదువుతున్న సామల్ల సంపత్ గుజరాత్ లోని రామచంద్రనాథ్ నార్త్ గుజరాత్ విశ్వవిద్యాలయంలో అక్టోబర్ 31 నుంచి ఈనెల తొమ్మిదో



తేదీ వరకు జరిగిన ఫ్రీ రిపబ్లిక్ డే శిక్షణ శిబిరంలో పాల్గొన్నాడు. శిక్షణ పూర్తి చేసుకొని బుధవారం తిరిగి రాగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి విజయలక్ష్మి శిక్షణ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ కవాతులో పాల్గొనడానికి ఎంపిక అవుతారని తెలిపారు కళాశాల నుండి విద్యార్థి సామల సంపత్ ఎంపిక కావటం గర్వకారణం అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.ప్రభాకర్ ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు టి.ఎస్.కే.సి.కోఆర్డినేటర్ డాక్టర్.జై. శ్రావణ్ కుమార్, వి.వాణి,డాక్టర్.ఆది విష్ణు, డాక్టర్.కె. వి.బిక్షమయ్య, మనోహర్,జగన్నాథం మహేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, భార్గవి, రమ్య, రవీందర్, తదితర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం అభినందించారు.

# కోదాడలో మద్రాస్ ఫిల్టర్ కాపీ కేఫ్ ప్రారంభం.

కోదాడ : నవంబర్ 13 ( తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణంలో జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో నూతనంగా మద్రాస్ ఫిల్టర్ కాఫీ కేఫ్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. గురువారం కేఫ్ నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ ఎండి. జాకీర్ షేక్. ఆరిఫ్ షేక్. అసిఫ్ లతో కలిసి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన, రుచికరమైన కాఫీని వినియోగదారులకు అందించి వారి మన్ననలు పొంది వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం కేఫ్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ రామారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కారింగుల అంజన్



గౌడ్,అల్తాఫ్ హుస్సేన్, పైడిమరి సత్తిబాబు, ఓరుగంటి ప్రభాకర్, షేక్ షఫీ, కొండలరావు, బాబా తదితరులు పాల్గొన్నారు.

## పెండిన వడ్లను వెంటనే లారీల్లో రైస్
# మిల్లులకు తరలించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , నవంబర్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలింగం పేట మండలం ఎల్లారాం గ్రామం లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలిస్తున్న కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. గురువారం లింగం పేట మండలం ఎల్లరాం గ్రామం లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వరి ధాన్యాన్ని హమాలీలు సంచులలో నింపి ప్యాక్ చేస్తున్న తీరును స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా తో మాట్లాడుతూ ఎక్కడి నుండి వచ్చారు అని అడిగి తెలుసుకొని త్వరగా వడ్లను సంచుల్లో నింపి త్వరగా లారీ లలో లోడ్ చేయాలనీ, త్వరితగతిన పూర్తి చేయాలని, ట్యాబ్ ఎంట్రీ లు అవుతున్నాయా, పెమెంట్ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాస వనభోజనాలను
# విజయవంతం చేయాలి.



కోదాడ : నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)

కాకతీయ కమ్మ సంక్షేమ సంఘ కార్తీక మాస వనభోజనాలను విజయవంతం చేయాలని ఆ సంఘ నాయకులు నలజాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పట్టణంలో కార్తీక మాసం వనభోజనాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ నిర్వహించి ఆయన మాట్లాడారు. కోదాడ మండలం దోరకుంట గ్రామ పరిధిలోని ఎర్నేని వెంకటరత్నం బాబు మామిడి తోటలో ఈనెల 16 ఆదివారం కార్తీక మాస వనభోజనాల సందర్భంగా ఉసిరి చెట్టు పూజలు వనభోజనాలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ముత్తవరపు రామారావు, డాక్టర్ ఏటుకూరి రామారావు, సాతులూరి హనుమంతరావు, కర్రి సబ్బారావు, చిట్టిబాబు,పోటు కోటేశ్వరరావు, పెద్ది అంజయ్య , తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలసిన

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)



ఉమ్మడి ఖమ్మం జిల్లా,
రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,తో పాటు పాల్వంచకు చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం కల్లూరు మండలం పరిధి,నారాయణపురం గ్రామంలోని,పొంగులేటి, స్వగృహంలో ఆయనను కలసి ఇందిరమ్మ గృహాల నిర్మాణాలపై,జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి,నవీన్ యాదవ్, గెలుపు పై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి,మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, వై. వెంకటేశ్వరరావు,ఉండేటి శాంతి వర్ధన్,సామా వెంకటరెడ్డి,డిష్ నాగేశ్వరరావు,అజ్మీర జగదీష్, బావ్ సింగ్,చిట్యాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చదువుల్లోనూ, ఆటల్లోనూ ఆణిముత్యాలను వెలికి తీయండి..

తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి..

వీణవంక ప్రతినిధి, నవంబర్ 13 ( తెలంగాణ పత్రిక).





వీణవంక మండల పరిధిలోని చల్లూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలను గురువారం తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సందర్శించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని కార్యక్రమాలైన చల్లూరు టాక్స్, న్యూస్ ఛానల్, టి ఈ డి - ఈడి, ఇంగ్లీష్ క్లబ్, గార్డెన్, ఆర్ట్ క్రాఫ్ట్, ఎగ్జిబిషన్ పలు అంశాలపై, పాఠశాల ప్రధానోపాధ్యాయులను, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థుల ఎల్ ఈ పి, ఎఫ్ ఎన్ ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం పక్కనే ఉన్న ప్రైమరీ స్కూల్ ను సందర్శించారు. ప్రీ ప్రైమరీ విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు. చివరగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. విద్యార్థులను ఆటలలో, చదువులలో, అన్ని రంగాలలో ప్రతిభావంతులుగా, జాతి రత్నాలుగా తీర్చిదిద్దాలని, ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాంఖాడే, డీఈఓ శ్రీరాం మొండయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, డిసిఈబి భగవతయ్య, తహసిల్దార్ అనుపమ రావు, ఎంపీఓ సురేందర్, ఎంఈఓ శోభారాణి, జి సి ఈ సి కృపారాణి, హెచ్ఎం సంపత్ కుమార చారి, ఉపాధ్యాయ బృందం, ఎం ఆర్ సి ఇంచార్జ్ నాగిరెడ్డి, ప్రైమరీ స్కూల్ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్బా ఈ కంపును మేం భరించుకోలేకపోతున్నాం: విద్యార్థులు

-చెత్త కుప్పల ముందు చదువులమ్మ ఒడికి
-పారిశుధ్యం అస్తవ్యస్తం
-రహదారుల వెంట దుర్గంధం
-ప్రతిరోజూ శుభ్రం చేయని సిబ్బంది

నార్సింగి నవంబర్ 13 తెలంగాణ పత్రిక





మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో కృషి విజ్ఞాన్ స్కూల్ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. స్కూల్ ముందు చెత్త ఉంటే,అది దుర్వాసన,ఆరోగ్యం సమస్యలు,మరియు పాములు,తేళ్లు వంటి జంతువులకు ఆవాసంగా మారే ప్రమాదం ఉందినీ ముఖ్యంగా పిల్లల చుట్టూ చెత్త ఉంటే అది వారి ఆరోగ్యానికి హానికరంనీ తల్లి తండ్రులు ఆరోపిస్తున్నారు. స్కూల్ పరిసర ప్రాంతాలలో ప్రజల్లో అవగాహన లోపంతో ఎక్కడబడితే అక్కడ చెత్త పడేస్తున్నారు. దీనికి తోడు పంచాయతీ సిబ్బంది ప్రధాన రోడ్లను శుభ్రం చేస్తున్నారే తప్పితే ఖాళీ స్థలాల్లో వేస్తున్న చెత్తను పట్టించుకోవడం లేదు. దీంతో సందు రోడ్ల పక్కన మధ్యన చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నామని అన్నారు. స్కూలు చుట్టుపక్కనంలో చెత్త సేకరించి ప్రధాన స్కూల్లో రహదారిలో ఉన్నటువంటి చెత్త సేకరించకపోవడంతో ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండడం వల్ల పందులు స్వైరంలా మారి దుర్వాసన దోమల బెడద పెరుగుతోందని తల్లిదండ్రులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమలు,బ్యాక్టీరియాకు అనువైన వాతావరణాన్ని సృష్టిస్తాయిని దీని ఫలితంగా వైరల్ జ్వరం,జలుబు-దగ్గు, డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధుల ప్రబలే అవకాశం ఉంటుంది కాబట్టి సంబంధిత అధికారులు స్పందించి ప్రతిరోజూ చెత్తను తొలగింపజేస్తూ రోడ్లను శుభ్రంగా ఉంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు కోరుతున్నారు.

# ఈనెల 17 న చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ ర్యాలీని విజయవంతం చేయండి

-ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, ములకలపల్లి రవి మాదిగ
-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



జస్టిస్ బి ఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 17న చలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కరపత్రాన్ని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో దాసరి శ్రీను మాదిగ ఎం.ఎస్.పి జిల్లా నాయకులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జి ములకలపల్లి రవి మాదిగ, విచ్చేసి కరపత్రాన్ని విడుదల చేసి అనంతరం వారు మాట్లాడుతూ, ఈ దాడి జరిగి నెలరోజు గడిచిన ఈ దేశంలో ఉన్న చట్టపరమైన వ్యవస్థలన్నీ నిందితుడిపై తగిన చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందడం జరిగింది, దాడికి పాల్పడినందుటిని మీద పోలీసులు ఇంకా కేసు పెట్టలేదు అంతేగాక ఇది న్యాయవ్యవస్థలోనే అత్యంత పాశువికమైన దాడిగా అయినప్పటికీ ఇప్పటివరకు న్యాయవ్యవస్థలో సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు తీసుకోలేదు అంతేకాకుండా జాతీయ మానవనుల కమిషన్ కూడా ఈ ఘటనపై సుమోటోగా సీరియస్ తీసుకోలేదు,కనుక దేశంలో ఉండబడే దళితులంతా ఈ నెల 17న తలపెట్టిన జంతర్ మంతర్ వద్ద దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ యొక్క కార్యక్రమంలో సమన్వయకర్త జిల్లా సమన్వయకర్త కొత్తపల్లి సోమయ్య మాదిగ, నల్లగట్ల వెంకన్న మాదిగ, దేపంగి రమణయ్య మాదిగ,ఈసంపల్లి కృష్ణ మాదిగ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు, ఎంఎస్పి నాయకులు గంగపురి శ్రీను మాదిగ, బొక్క వినేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ భద్రాచలం అధ్యక్షులు, లక్ష్మీదేవపల్లి మండల ఇంచార్జ్, కొప్పుల రమేష్ మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు, హుస్సేన్ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు, చెంగల గురునాథం మాదిగ, చాపల మడుగు వెంకటేశ్వర మాదిగ, ములకలపల్లి సుదర్శన్ మాదిగ, దాసరి సారధి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి






-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , నవంబర్ 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలోని అమృత గ్రాండ్ హోటల్లో గురువారం రైతు ఉత్పత్తిదారుల సంస్థల వ్యాపార వైవిధ్యీకరణ సామర్థ్య నిర్మాణ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎన్డిసిసిసంయుక్తంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు , కామన్ సర్వీస్ సెంటర్లు వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులు ,సహకార సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత షేర్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్ ఖర్చుల నిధులను సమర్థంగా వినియోగించుకుని ఎఫ్ బి ఓల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐ సి ఎండైరెక్టర్ గణేశన్ , ఎన్డీసీసీ రీజినల్ డైరెక్టర్ సర్దూల్ , కామారెడ్డి జిల్లా సహకార అధికారి, అలాగే ఐసిఎంఎన్డీసీసీ అధికారులు, ఎంపిక చేయబడిన పిఎసిసిఎస్సంస్థల అధ్యక్షులు, డైరెక్టర్లు ప్రతినిధులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

మణుగూరు నవంబర్ 13,తెలంగాణ పత్రిక

మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో ప్రతిష్టించిన శ్రీ వైకుంఠ సీతారామా చంద్రస్వామి వారి దేవాలయం అర్చకులు బాలాజీ శర్మ నివాసంలో మాలదారులు, భక్తుల మధ్య కోలాహలంగా బుధవారం రాత్రి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. అర్చకులు బాలాజీ శర్మ గురుస్వామి 24వ పడి సందర్భంగా మణికంఠుడికి మహా పడిపూజ అత్యంత వైభవపేతంగా జరిపించారు. ముందుగా మహాపడి పద్దెనిమిది మెట్ల ముందు గౌరమ్మను చేసి కలశ పూజ చేశారు. అయ్యప్ప సోదరులైన అగ్రజా గణాధిపతి గణపయ్యకు, సుబ్రహ్మణ్యం స్వామికి అష్టోత్తర నామాలతో పూజలు చేశారు. అనంతరం హరిహర పుత్రుడైన అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన రోజు బుధవారం కావడంతో ఉదయం పంచామృతాలతో అభిషేకం చేశారు. కన్నె స్వాములతో పద్దెనిమిది మెట్లపై పెట్టిన దీపాలను వెలిగించారు. శ్రీ వైకుంఠ సీతారామా చంద్రస్వామి వారి ఆలయం అధ్యక్షులు సారంపెల్లి రాంరెడ్డి పీఠం గురుస్వాములు ఎస్వీ నాయుడు, అశోక్ నాయుడు ఆధ్వర్యంలో అయ్యప్ప సోదరుల భజన పాటలతో అలరించారు. మహాపడి కార్యక్రమంలో



గురుస్వాములు భక్తి రంజింప చేసే పాటలు పాడి స్వాములకు ఉత్తేజాన్ని నింపారు. దుర్గామాత, శివయ్య, అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు భక్తిలో లీనమై అయ్యప్ప స్వామిని మేలుకొల్పే విధంగా పెడతుల్లు ఆడుతూ నృత్యాలు చేశారు. గురు స్వాములు పాడిన భజన పాటలకు మాల ధరించిన స్వాములు, మాల ధరించని భక్తులతో మండపం అంతా అయ్యప్ప శరణు ఘోషతో సందడి వాతావరణం నెలకొంది. అర్చకులు బాలాజీ శర్మ గురు స్వామి దంపతులు రాత్రి 10 గంటలకు మహాపడి వెలిగించిన అనంతరం స్వాములకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం వివిధ పీఠాల నుండి



వచ్చిన గురుస్వాములను శాలువాతో సత్కరించారు.

**అలవోకగా తీసుకెళ్లేందుకు వీలుగా పదునెట్టెంబడి**

శ్రీ వైకుంఠ సీతారామా చంద్రస్వామి వారి ఆలయం అర్చకులు గురుస్వామి బాలాజీ శర్మ దాతల సహకారంతో పంచలోహ విగ్రహాలు, ఆకర్షణీయంగా పదునెట్టంబడి తయారు చేయించారు. పదునెట్టంబడితో పాటు పంచలోహ విగ్రహాలు కూడా అందిస్తున్నామని అర్చకులు తెలిపారు. మహా పడి పూజలు నిర్వహించుకునే స్వాములు ఎక్కడికైనా అలవోకగా తీసుకెళ్లేందు అనువుగా ఉన్నాయన్నారు. ఎవరికైనా కావాలంటే అర్చకులు బాలాజీ శర్మ వచ్చి ఉచితంగా మహాపడి పూజలు చేస్తారని అర్చకులు మీడియాకు తెలిపారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం పేదల నేస్తం!







-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
-పాలేరు రిజర్వాయర్‌లో చేప పిల్లల విడుదల
- రాబోయే రోజుల్లో రొయ్య పిల్లల పంపిణీకి మంత్రి భరోసా

(తెలంగాణ పత్రిక నవంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి : పేదల పక్షపాతిగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామ రిజర్వాయర్‌లో చేప పిల్లలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి 22 నెలలుగా పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పాలన సాగిస్తోందని చెప్పారు. పేదల జీవనోపాధి కష్టాలపై దృష్టిపెట్టి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మత్స్యకార సోదరుల అభ్యర్థన మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 101 మీడియం, మేజర్ రిజర్వాయర్లలో పెద్దసైజు రొయ్య పిల్లలను రాబోయే 15 రోజుల్లో విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టుగా ఉన్న పాలేరు రిజర్వాయర్‌లో ఇప్పటికే రెండు సార్లు చేప పిల్లల విడుదల చేసినట్లు గుర్తుచేశారు. ఆర్భాటాలకు కాకుండా, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే వినియోగించే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తరువాత కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 90 మంది లబ్ధిదారులకు రూ.37 లక్షల 97 వేల 500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయి కుమార్, ఖమ్మం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడీఓ, ప్రజా ప్రతినిధులు, మత్స్యకార సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గేయం వందేమాతరం 150 వ సంవత్సరం వేడుకలు



తెలంగాణ పత్రిక శ్రీరంగాపూర్ నవంబర్ 13 2025

గురువారం రోజు వనపర్తి జిల్లా, శ్రీరంగాపురం మండలంలో, మన భారతదేశంలో ఉన్న 140 కోట్ల జనాభా అందరూ ఐకమత్యంగా ఉండాలని, మరియు స్వాతంత్రానికి ముందు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కొల్లగొట్టిన మన భారత హిందూ మత, మరియు ఇతర మతస్తుల సామాన్య ప్రజల నినాదం వందేమాతరం జాతీయ గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున భారత గౌరవ ప్రధాని మరియు ఇతర అన్ని రాజకీయ పార్టీలు,మరియు కుల సంఘాలు, మత సంఘాలు అందరూ కూడా జాతీయ గేయం వందేమాతరం పాడి భారత దేశ చరిత్రలో అన్ని కులాలు మరియు మతాలవారు ఐకమత్యంగా ఉండాలని ఈరోజు జాతీయ గేయం అన్ని పార్టీలకు అతీతంగా ఆలపించడం జరిగింది. ఇందులో భాగంగా జూనియర్ కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులు, మరియు గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులు, మరియు ప్రైవేట్ స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు,వివిధ కుల సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా పాల్గొన్నవారు సభిరెడ్డి వెంకట్ రెడ్డి , మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, పెద్దిరాజు, నలువోతుల విష్ణువర్ధన్ నాయుడు, రాములు యాదవ్, రాజేష్, చరణ్, ఆశన్న, నీరడి ఆనందు సాగర్, లక్ష్మీనారాయణ, మరియు డాక్టర్ రాములు శ్రీరంగాపురం మండల నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. సహకరించిన విద్యార్థులు, విద్యార్థినిలు, మరియు స్కూలు యజమాన్యం, కళాశాల యాజమాన్యం, ప్రైవేటు కళాశాలల నిర్వాహకులకు అందరూ కూడా పాల్గొనడం జరిగింది.

## బస్సు లేక కాలినడక తప్పని విద్యార్థులు

-పట్టించుకోని అధికారులు



తెలంగాణ పత్రిక శ్రీరంగాపురం మండలం తేదీ 13 నవంబర్ 2025

గురువారం మండల పరిధిలోని కంబాలపూర్ గ్రామం నుండి దాదాపు 40 మంది బాలికలు ప్రతినిత్యం మండల కేంద్రానికి పై చదువుల కోసం వెళు చున్నారు. కానీ చదువు ముగించుకొని సాయంత్రం సొంత గ్రామం చేరడానికి ఐదు గంటలకు పాఠశాల వదలగా అప్పుడు వారికి గ్రామానికి రావడానికి బస్సు సౌకర్యం లేనందున ప్రతిరోజు నడుచుకుంటూ కంబాలపురం చేరుకుంటున్నారు. మార్గం మధ్యలో అనేక పాములు చూసుకుంటూ జాగ్రత్తగా నడవాల్సి వస్తుంది. కాబట్టి వారు ఇంటికి వచ్చే సమయం రాత్రి 7 కావస్తుంది. కాబట్టి ఇట్టి విషయాన్ని విద్యార్థులు స్వయంగా వెళ్లి జిల్లా కలెక్టర్ గారికి మరియు డిపో మేనేజర్ గారికి సాయంత్రం ఐదు గంటలకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం అందించడం జరిగింది. ఇప్పటికైనా ఆలస్యం చేయకుండా అధికారులు వెంటనే స్పందించి చదువుకునే విద్యార్థులకు సాయంకాలం ఐదు గంటలకు శ్రీరంగాపూర్ నుండి కంబల్లాపూర్ వెళ్లే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కంబల్లాపూర్ నల్లబోతుల విష్ణువర్ధన్ నాయుడు బిజెపి శ్రీరంగాపూర్ మండలాధ్యక్షుడు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.

ఎండి ఉమర్, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి

కోదాడ: నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)



బాలల దినోత్సవం సందర్భంగా గురువారం మండల లీగల్ సర్వీస్ కమీటీ ఆధ్వర్యంలో కోదాడ తేజ టాలెంట్ స్కూల్ లో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే చట్టాల పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తేజటాలెంట్ నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో బాలకార్మిక వ్యవస్థ, చైల్డ్ మేరేజ్, మత్తు పదార్థాలు, మోటారు వాహన చట్టాలు, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులని,భారతదేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో ఉందన్నారు. పిల్లలు మంచి క్రమ శిక్షణతో చదువులో ముందుంటూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి



ఇష్టపడి చదవాలన్నారు. చాచా నెహ్రూ,అబ్దుల్ కలాం లాంటి మహానుభావుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్. సత్యనారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య, పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు సోము నాయక్, న్యాయవాదులు దొడ్డా శ్రీధర్, మంద వెంకటేశ్వర్లు, సక్రాం, చిన్నాబ్బయ్, సిబ్బంది మౌనిక, పారా లీగల్ వాలంటరీలు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధికారుల సమన్వయ కృషితో శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

భిక్నూర్, నవంబర్ 13 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలంలోని జంగంపల్లి గ్రామంలో,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఇటీవల వేగవంతమయ్యాయి, గ్రామ పంచాయతీ



కార్యదర్శి బాబు, ఏపియం ,సాయిలు, సీసీ,స్వాతి, గ్రామస్థాయిలో లబ్ధిదారులకు తగిన సూచనలు అందిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లక్ష రూపాయల నిధులు విడుదల అవుతున్నాయి, లబ్ధిదారుల గృహనిర్మాణ పనులను పరిశీలిస్తూ, సమయపాలనతో నిర్మాణం పూర్తి చేయాలని పలు సూచనలు చేశారు, అదే సమయంలో మరికొంత మంది లబ్ధిదారులు మాట్లాడుతూ, అమౌంట్ రావడంలో ఆలస్యం జరుగుతుందని పేర్కొన్నారు, ఈ విషయంపై అధికారులు మాట్లాడుతూ అన్ని రకాల అర్హులకు త్వరితగతిన నిధులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు తెలిపారు, స్థానిక ప్రజలు అధికారుల చురుకైన పాత్రను ప్రశంసిస్తూ ఈ విధంగా గ్రామ స్థాయిలో సమన్వయం ఉంటే ప్రభుత్వ పథకాలు ఫలితం త్వరగా చేరుతుందని అభిప్రాయపడ్డారు.

## రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

-రైతుల నుండి తరుగు పేరుతో కొట్టేసిన ధాన్యం మొత్తాన్ని రికవరీ చేయాలిలి
-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కామారెడ్డి టౌన్, నవంబర్ 13 ( తెలంగాణ పత్రిక )



కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్లు దోపిడీని అరికట్టాలని దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రైస్ మిల్లర్లలో కొందరు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని వారి దోపిడిని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు వరి ధాన్యం కొనుగోలు సెంటర్లనుండి అదనంగా కొందరు రైస్ మిల్లు యజమానులు 5 నుండి 8 కిలోల వరకు రైతులు నుండి తరుగు పేరుతో రైస్ మిల్లర్లు సొమ్ము చేసుకుంటున్నారని సెంటర్ నిర్వాహకులకు సైతం రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నార న్నారు అలాంటి రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లులపై అధికారులు చర్యలు తీసుకోవాలని గన్ని సంచులు ఇవ్వకుండా రైతులను నష్టపరుస్తున్నారని గన్ని సంచుల ఇవ్వకుండా కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు ఇలాంటి రైస్ మిల్లర్లు వారి నుండి రికవరీ చేయాలని తేమ శాతంతో నిమిత్తం లేకుండా కొనుగోలు వేగవంతం చేయాలని బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు బోనస్ డబ్బులు బోనస్ డబ్బులు ఇంకా జమ చేయలేదని వెంటనే వాటిని జమ చేయాలని డిమాండ్ చేశారు రైస్ మిల్లర్ల దోపిడి పై త్వరలో జిల్లా కలెక్టర్ గారి దృష్టికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీసుకెళ్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు




**కాంట్రాక్టర్ పై చట్టపరిచిన చర్యలు తీసుకోవాలి**
**-భీమారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్**

భీమారం, నవంబర్ 13, తెలంగాణ పత్రిక:

భీమారం మండలంలోని బూరుగుపల్లి గ్రామపంచాయతీ నుండి గేర్రగూడెం మీదుగా దాంపూర్ వరకు రోడ్డు నిర్మాణం పనులను మే నెలలో చెన్నూర్ ఎమ్మెల్యే మరియు కార్మిక, బొగ్గు గనుల మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మూడు కోట్ల 30 లక్షల సిఆర్ఆర్ నిధులతో పిడబ్ల్యుడి రోడ్డుకు శంకుస్థాపన చేసిన రోడ్డు విషయంపై ఇటీవల పత్రికల్లో కథనాలు రాగా సంబంధిత కాంట్రాక్టర్ రామారావు పాత్రికేయులపై మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ మినిస్టర్ బట్టి విక్రమార్కను ,మంత్రి వివేక్ వెంకటస్వామిని మరియు స్థానిక రైతులను దుర్భాషలాడాటం సమంజసం కాదని, జర్నలిస్టులను దుర్భాషలాడిన కాంట్రాక్టర్ రామారావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భీమారం ప్రెస్ క్లబ్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో భీమారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు రవి,గౌరవ అధ్యక్షులు పోగుల మల్లేష్,కోశాధికారి నంది శివ కుమార్, జాయింట్ సెక్రటరీ నూతి నాగరాజు ప్రెస్ క్లబ్ సభ్యులు మంత్రి గజానంద్,నాంపల్లి చంద్రశేఖర్, మరియు కాల్వ నరేష్ పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపు తథ్యం: మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



నార్సింగి నవంబర్ 13 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ రేపు విజయం సాధించబోతున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవీన్ యాదవ్ 30 నుంచి 50 వేల ఓట్ల మెజారిటీతో గెలువబోతున్నారని ఆయన చెప్పారు. జూబ్లీ హిల్స్ ప్రజల కష్టాలు పంచుకునే నాయకుడు నవీన్ యాదవ్ అన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు రెండేళ్ల అభివృద్ధి పాలనకు బేరీజు వేసుకొని ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని పేర్కొన్నారు. కొన్ని చానల్స్‌తో ఫేక్ సర్వేలు చేయించుకొని బీఆర్ఎస్ కుట్రలు చేసినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కలిసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని బలి చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఎన్ని కుప్పి గంతులు వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని చెప్పారు. బిఆర్ఎస్ నేతలు పొర్లు దండాలు పెట్టిన గెలిచేది మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థే అని స్పష్టం చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,అమలు చేస్తున్న సంక్షేమం చూసి విపక్షాలలో వణుకు పుడుతోందని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషనులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. దీనికి బీజేపీ అడ్డుపడుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రిక్కా బజార్ హై స్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం

(తెలంగాణ పత్రిక నవంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం : ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్ గత మూడు సంవత్సరములుగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సాహిత్య , సాంస్కృతిక , శరీర సౌష్టవ , పోటీలను నిర్వహిస్తున్నారు . అందులో భాగంగా రిక్కా బజార్ హై స్కూల్ నందు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు విజేతలకు ప్రోత్సాహక బహుమతులు ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కడవెండి వేణుగోపాల్ సౌజన్యంతో వారి చేతుల మీదుగా అందజేయడం జరిగినది . ఈ సందర్భంగా సామాజికవేత్త డాక్టర్ కడవెండి వేణుగోపాల్ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణం బాగుంటే సమస్తము బాగుంటుంది . కావున మన జీవిత ప్రయాణంలో పచ్చదనం పరిశుభ్రత కు ప్రాధాన్యతను ఇచ్చి మనం ముందుకు పోవాలని సూచించారు .

# విజయ రాఘవ చాంబర్స్ రూ.50 లక్షల ప్రాపర్టీ ట్యాక్స్ ఎగవేత, అధికారులు, బిల్డర్ కుమ్మక్కు?

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 13, ( తెలంగాణ పత్రిక )

జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21, పరిధిలో మరో పెద్ద ఎత్తున పన్ను ఎగవేత ఘటన వెలుగులోకి వచ్చింది. అధికార పార్టీకి చెందిన ప్రముఖ బిల్డర్ మిరియాల రాఘవ రావు యాజమాన్యంలో ఉన్న విజయ రాఘవ చాంబర్స్ వ్యాపార వాణిద్య భవనానికి సంబంధించిన ప్రాపర్టీ ట్యాక్స్‌లో దాదాపు ?50 లక్షల ఎగవేత జరిగినట్లు తేలింది.ప్రజా ప్రయోజనాల కోసం పని చేసే జనం కోసం సంస్థ ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. సంస్థ ప్రతినిధులు చందానగర్ ట్యాక్స్ అధికారి మరియు డిప్యూటీ కమిషనర్‌లను ప్రత్యక్షంగా కలసి వివరాలు సేకరించగా, ట్యాక్స్ లెక్కల్లో పెద్ద ఎత్తున గందరగోళం ఉన్నట్లు నిర్ధారించబడింది.

**ఎలా జరిగింది ఎగవేత?**

మున్సిపల్ రికార్డుల ప్రకారం, బిల్డర్ కొన్ని వాణిజ్య యూనిట్లను రెసిడెన్షియల్ యూనిట్లుగా చూపించి తక్కువ పన్ను శ్రేణిలో నమోదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విధంగా వందల చదరపు గజాల విస్తీర్ణం గల కమర్షియల్ స్పేస్‌లకు చెల్లించవలసిన పన్ను మొత్తాన్ని తగ్గించి, మున్సిపల్ ఖజానాకు నష్టం కలిగించారు. అధికారుల పాత్రపై అనుమానాల జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21 ,ట్యాక్స్ శాఖలో కొంతమంది అధికారులు ఈ లావాదేవీలకు మౌన సమ్మతి తెలిపారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాంకేతికంగా పన్ను లెక్కలు తక్కువగా చూపడానికి లోపలే సర్టిఫికెట్లు జారీ చేయబడినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఉన్నతాధికారుల నిర్లక్ష్యం లేదా కుమ్మక్కు అయ్యారేమోనని అనుమానాలు తలెత్తుతున్నాయి.

**దీనిపై ప్రజా స్పందన.**

ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మన డబ్బుతో నగర అభివృద్ధి జరగాలి, కానీ బిల్డర్‌లు,అధికారులు కలిసి దోచుకుంటున్నారు, అంటూ చందానగర్ స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. స్థానిక పౌర సంఘాలు ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు కోరుతున్నాయి.

**రాజకీయ ప్రతిస్పందనలు.**

ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఈ వ్యవహారంపై స్పందిస్తూ, అధికార పార్టీ నేతల బిల్డర్‌లకు ప్రత్యేక రక్షణ ఉంది. అందుకే ఇలాంటి ఎగవేతలు బయటపడినా చర్యలు ఉండవు అని విమర్శించారు. మున్సిపల్ కమిషనర్ స్థాయిలో




విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

**జనం కోసం స్పందన.**

ప్రజా ధనం ప్రజలదే. అధికారులు మరియు బిల్డర్‌లు కలిసి దాన్ని దోచుకునే హక్కు ఎవరికీ లేదు. ఇది వ్యవస్థాపిత అవినీతి ఉదాహరణ. ఈ వ్యవహారం పూర్తిగా బయటపడి బాధ్యులు శిక్షించబడే వరకు మేము వెనక్కి తగ్గము, అని జనం కోసం ప్రెసిడెంట్ క కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, తెలిపారు..

# నేడే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు

**-జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్..**
**-గంటలోపే జూబ్లీహిల్స్ ఫలితాల ట్రెండ్..**
**-మధ్యాహ్నంలోపే ఫలితాలు వెల్లడి**
**-ఉదయం 8 గంటలకు కౌంటింగ్ షురూ**
**-కౌంటింగ్ కోసం 42 టేబుల్స్ ఏర్పాటు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 13:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల కోసం అభ్యర్థులు, పార్టీలతో పాటు రాష్ట్ర ప్రజలంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈవీఎంలు తరలించిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం చుట్టూ కేంద్ర బలగాలతో మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం జరగనున్న ఓట్ల లెక్కింపునకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 8 గంటలకు కౌంటంగ్ ప్రారంభం కానుండగా మధ్యాహ్నం 1 గంట వరకు లెక్కింపు పూర్తయ్యే అవకాశం ఉంది. అయితే కౌంటింగ్ మొదలైన గంటలోనే ట్రెండ్ తెలిసే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. మొత్తం 407 పోలింగ్ స్టేషన్లకు 42 టేబుల్స్ ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలోనే పూర్తిస్థాయి ఫలితాలు తేలనున్నాయి. ఒక్కో టేబుల్ వద్ద ముగ్గురు అధికారులు కౌంటింగ్‌లో పాల్గొంటారు. అభ్యర్థులు,వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో నుంచి ఈవీఎంలను తీసుకొచ్చి కౌంటింగ్ ప్రారంభిస్తారు.

**ముందుగా హెూం ఓట్ల లెక్కింపు..**

ఈ ఉప ఎన్నికలో బుధవారం సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఒక్కటీ రాలేదు. దీంతో ముందుగా హెూం ఓటింగ్ ఓట్లు లెక్కిస్తారని తెలుస్తోంది. హెూం ఓటింగ్ కోసం 103 మంది నుంచి అప్లికేషన్లు రాగా, 101 మంది ఓటు వేశారు. ఇద్దరు చనిపోయారు. ఈవీఎంలో ముందుగా షేక్ పేట్ డివిజన్ ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. చివరగా ఎర్రగడ్డ డివిజన్ ఓట్లను లెక్కించనున్నారు. ఒక్కో రౌండ్ పూర్తయిన వెంటనే ఫలితాల వివరాలను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు.




మరోవైపు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4,01,365 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 2,08,561, మహిళలు 1,92,779, ఇతరులు 25 మంది ఉన్నారు. ఇందులో 1,94,631 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 99,771 మంది పురుషులు,94,855 మహిళలు, ఇతరులు ఐదుగురు ఉన్నారు. మొత్తం 48.49 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఎన్నిక కౌంటింగ్ నేపథ్యంలో గురువారం యూసఫ్ గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలోనీ మీడియా సెంటర్ లో పాత్రికేయులకు కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. కౌంటింగ్ ప్రక్రియను ఈసీఐ సాధారణ పరిశీలకులు,ఈసీఐ బృందంలు పరిశీలిస్తారని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియకు 186 మంది సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. వీరిలో కౌంటింగ్ సూపర్ వైజర్ లు, కౌంటింగ్ అసిస్టెంట్ లు, కౌంటింగ్ మైక్రో అబ్జర్వర్స్ ఉంటారని అన్నారు. ఎల్ఈడి స్క్రీన్ ద్వారా, ఈసీ యాప్ ద్వారా అప్డేట్ ఇస్తామని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, వారి ఏజెంట్లకు, కౌంటింగ్ ఏజెంట్ లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండదని జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ స్పష్టం చేశారు. జాయింట్ సిపి తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ రేపు కౌంటింగ్ కోసం ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అన్ని విభాగాల పోలీసు బృందాలు అందుబాటులో ఉంటాయని, రేపు కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, రిటర్నింగ్ అధికారి పి సాయిరాం,విజిలెన్స్ అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# నూతన వధువరులను ఆశీర్వదించిన



**-ఎమ్మెల్యే మాణిక్ రావు**
**-ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 13(తెలంగాణ పత్రిక)

హైదరాబాద్ ఆనంద్ కన్వెన్షన్ లో జరిగిన మాజి మంత్రివర్యులు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ సోదరుడు గంగుల సుధాకర్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని



నూతన వధువరులను ఆశీర్వదించారు మరియు ఘట్ కేసర్ లక్ష్మీ కన్వెన్షన్ లో జరిగిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కాసాల బుచ్చి రెడ్డి కోడలి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు మరియు హైదరాబాద్ లోని భ్రమరాంబ మల్లికార్జున గార్డెన్ లో



జరిగిన అంధోల్ మాజి శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ మేనల్లుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన సంగారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శాసనసభ్యులు ప్రభాకర్ జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు.

# మధుమేహ ముప్పు పెరుగుతోంది

అంతర్జాతీయ మధుమేహ దినోత్సవం..
డా. కృష్ణా రెడ్డి తాడూరి. కన్సల్టెంట్
ఎండోక్రైనాలజిస్ట్,
కిమ్స్ హాస్పిటల్స్, కొండాపూర్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 13,(తెలంగాణ పత్రిక)

ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకునే ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా, ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించిన అంశం "ప్రతి ఒక్కరిలో మధుమేహ నియంత్రణ అనే దానితో ముందుకు వెళ్తున్నారు. ఈ అంశం ద్వారా, మధుమేహంతో జీవిస్తున్న ప్రతి ఒక్కరికీ సమగ్ర వైద్యం, సహాయక వాతావరణం, మరియు ఆరోగ్యాన్ని, నియంత్రణను ప్రోత్సహించే విధానాలు అందుబాటులో ఉండాలనే సందేశాన్ని అందిస్తోంది. భారతదేశంలో యువ వయస్సులో మధుమేహం పెరుగుతోంది 2025లో వెలువడిన ఒక అధ్యయనం ప్రకారం, భారతదేశంలో 40 ఏళ్ల లోపు వయస్సు గల వ్యక్తుల్లో 17.2% మందికి టైప్%-%2 మధుమేహం ఉందని తేలింది. వీరిలో పురుషులలో 10.6%, మహిళల్లో 6.5% మందికి ఈ వ్యాధి కనిపించింది. వయస్సు పెరిగేకొద్దీ మధుమేహం ప్రబలత మరింతగా పెరుగుతూ, ముఖ్యంగా 36-40 సంవత్సరాల వయసు గలవారిలో అత్యధికంగా కనిపిస్తోంది. కోవిడ్ ప్రభావం కూడా గణనీయమే కోవిడ్ మహమ్మారి సమయంలో ప్రజలలో శారీరక చురుకుదనం తగ్గిపోవడం, నిద్రలో అంతరాయం, అనారోగ్యకరమైన ఆహార అలవాట్లు పెరగడం వంటి మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ మార్పులు ముఖ్యంగా యువతలో మధుమేహ ప్రమాదాన్ని మరింత పెంచాయి. దక్షిణాసియన్లలో జన్యుపరమైన ప్రభావం - జీవనశైలి కారణాలు మన దక్షిణాసియన్లలో జన్యుపరమైన మధుమేహ ప్రాధాన్యత ఉన్నదే కాకుండా, తీవ్రమైన ఉద్యోగ జీవితం, ఆరోగ్యానికి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం, యువతో స్థూలకాయం పెరగడం వంటి అంశాలు కలిసి యువతలో మధుమేహం ముప్పును పెంచుతున్నాయి.

**ప్రతి దశలోనూ మధుమేహంపై శ్రద్ధ అవసరం**

మనం "జీవితంలోని ప్రతి దశలో మధుమేహాన్ని జాగ్రత్తగా చూడాలి". యువ వయస్సులోనే అధిక ప్రమాద గల వర్గాలను స్క్రీనింగ్ చేయడం ద్వారా తొందరగా గుర్తించడం చాలా ముఖ్యం. ఒకసారి మధుమేహం నిర్ధారణ అయిన తర్వాత, గుండెపోటు, బ్రెయిన్‌స్ట్రోక్, కాళ్ల తొలగింపు (అంప్యుటేషన్), కంటి వ్యాధులు, మూత్రపిండ వైఫల్యం, నరాల నష్టం వంటి సంక్లిష్టతలను నివారించడంపై దృష్టి పెట్టాలి.

**మధుమేహాన్ని సమర్థవంతంగా నియంత్రించాలంటే:**

ఆహారపు అలవాట్లపై క్రమం తప్పని పర్యవేక్షణ, వ్యాయామం, సరైన నిద్ర, ఒత్తిడి నియంత్రణ,



రక్తపరీక్షలు, వైద్యుని క్రమతప్పకుండా కలవడం, పేషెంట్ సపోర్ట్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం, కుటుంబ సభ్యుల సహకారం, రోగి స్వయంగా నిర్ణయాల్లో పాలుపంచుకోవడం ఇవన్నీ అత్యంత కీలకమైనవి. ప్రతి దశలోనూ మధుమేహంపై శ్రద్ధ వహిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటే మధుమేహంతో కూడిన జీవితాన్ని కూడా ఆరోగ్యవంతంగా, గౌరవప్రదంగా, సంతోషంగా గడపవచ్చు..

# ఎండినవడ్లను వెంటనే లారీల్లో రైస్ మిల్లులకు తరలించాలి

కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , నవంబర్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలింగం పేట మండలం ఎల్లారాం గ్రామం లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలిస్తున్న కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. గురువారం లింగం పేట మండలం ఎల్లరాం గ్రామం లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా వరి ధాన్యాన్ని హమాలీలు సంచులలో నింపి ప్యాక్ చేస్తున్న తీరును స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా తో మాట్లాడుతూ ఎక్కడి నుండి వచ్చారు అని అడిగి తెలుసుకొని త్వరగా వడ్లను సంచుల్లో నింపి త్వరగా లారీ లలో లోడ్ చేయాలనీ, త్వరితగతిన పూర్తి చేయాలని, ట్యాబ్ ఎంట్రీ లు అవుతున్నాయా, పెమెంట్ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డి టి ఎఫ్ నూతన మండల శాఖ ఎన్నిక





మోతె నవంబర్ 13 తెలంగాణ పత్రిక గురువారం

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ ఎన్నికల నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పబ్బతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని పెండింగ్ డి ఏ లను మంజూరు చేయాలని అలాగే ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కొచ్చర్ల వేణు జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద భాస్కర్ పాల్గొన్నారు ఎన్నికల అధికారిగా చెరుకు సింహాద్రి పరిశీలకులుగా పద్ధతి వెంకటేశ్వర్లు వ్యవహరించి ఎన్నికలు నిర్వహించి ఏకగ్రీవంగా డి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్షులుగా ఆర్ నాగయ్య , ఉపాధ్యక్షులుగా అనంతుల వెంకన్న , చకిలం కవిత , ప్రధాన కార్యదర్శిగా పి వీరాంజనేయులు , కార్యదర్శి రాంబాబు , ఎం జానయ్య , బి శ్రీనివాస చారి , జిల్లా కౌన్సిలర్స్ గా చెరుకు సింహాద్రి , వనజ ,నాయకపు పరమేష్ , ఆడిట్ కమిటీ కన్వీనర్ గా గురిజాల రమేష్ , సభ్యులుగా సిహెచ్ రాజేశ్వరి , క్రాంతి కుమార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ఆధిపత్య కులాల కుట్రలను ఎండగట్టాలి - ఈరప్ప యాదగిరి యాదవ్



నార్సింగి నవంబర్ 13 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఎస్బిఐ చౌరస్తా లో గురువారం బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్య,ఉద్యగ,స్థానిక సంస్థ ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల సాధనకై ఉదయం నుంచి సాయంత్రం వరకు బీసీల ధర్మ పోరాట దీక్ష చేపట్టునున్నట్లు అన్నారు. బీసీలను విభజించు-పాలించు అనే పద్ధతిలో అగ్రవర్ణ కులాలు కుట్రలు చేస్తున్నాయని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పరాయి దేశస్థుడిపై పోరాడిన ప్రజలు నేడు వారి హకుల కోసం దేశంలోని ఆధిపత్య కులాలపై పో రాటం చేయాల్సిన దుస్థితి దాపురించింద ని ఆవేదన వ్యక్తంచేశారు. దేశ సంపదను సృష్టించే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు లేని కారణంగా అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్నారని తెలిపారు. బీసీలు ఏకం కాకుండా వారిలోని ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న ఆధిపత్య కులాల కుట్రలను బీసీ సమాజం ఎప్పటికప్పుడు ఎండగట్టాలని బీసీ జేఏసీ నేతలకు సూచించారు. తెలంగాణ తరహా లో ఉవ్వెత్తున లేస్తున్న బీసీ ఉద్యమాన్ని నీరుగార్చేందుకు అగ్రవర్ణాల కులాలు కుట్రలు చేస్తున్నాయని అన్నారు.

# అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

-ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం.
మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) నవంబర్13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడమే ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం జిల్లా కేంద్రంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న ముస్లిం కమ్యూనిటీ హాల్, 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న సైన్స్, కంప్యూటర్ ల్యాబ్ లకు, 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న తెలంగాణ గెజిటెడ్ భవనానికి, 10 లక్షల రూపాయలతో నిర్వహించనున్న నాన్ గెజిటెడ్ భవనానికి, గట్టమ్మ వద్ద మూడు కోట్ల 62 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న 33/11 తేదీ విద్యుత్ ఉపకేంద్రానికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేయగా, 61 లక్షల రూపాయలు ఏర్పాటుచేసిన బండారిపల్లి జంక్షన్, సుందరీకరణ పనులకు, ఐ లవ్ యు ములుగు సింబల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ తాను చేస్తున్న అభివృద్ధి పనులను చూసి



మీ ఆడబిడ్డగా ఆదరించాలని కోరారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ నిధుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేయలేకపోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ, నేడు మంత్రిగా ప్రజా ప్రభుత్వంలో కొనసాగుతూ పూర్తి స్థాయిలో నిధులు కేటాయించి వివిధ పనులను చేపట్టడం జరుగుతున్నదని వివరించారు. ఇప్పటికే జిల్లాలో 50 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, మరో 50 కోట్ల రూపాయలను మంజూరు చేయించి మిగిలిన రోడ్డు పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని కులాల వారు వారి వారి దేవతలు నెలకొన్న ఆలయాలకు ప్రత్యేక నిధులను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ములుగు మండలం జంగాలపల్లి క్రాస్ రోడ్డు వద్ద రామప్ప శిల్పాలతో కూడిన సింబల్ ను ఏర్పాటు చేయడంతో పాటు శివుడి లింగం ఏర్పాటు చేయడం జరుతుందని, ఇవి పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, అదే తరహాలో ములుగులో ఐ లవ్ యు ములుగు పేరుతో సింబల్ చూడముచ్చటగా ఉందని కొనియాడారు. ఇలాంటి సింబల్ లను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందిన ములుగు జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ములుగు ప్రాంతానికి ఘట్టమ్మ గుట్ట తలమనికంగా ఉంటుందని మన ప్రాంతానికి వచ్చే శాసనసభ సభ్యులు పార్లమెంట్ సభ్యులు విశిష్ట అతిథలు భక్తులు ఉన్నత అధికారులు పర్యాటకులు మొదటగా గట్టమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని అదే విధంగా ఈ ప్రాంతంలోనే నూతనంగా సమీకృత కలెక్టరేట్ నిర్మాణం, మెడికల్ కాలేజ్, జిల్లా కోర్టు సముదాయం, గిరిజన సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణాలు జరుగుతుండటంతో ఈ ప్రాంతం ఒక సింబాలిక్ గా మారిందని పేర్కొన్నారు. ములుగు జిల్లాలో ఒక హబ్ గా మార్చడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల దొంగతనాలు జరగడం వల్లప్రజలు అప్రమత్తంగా ఉండాలి



తెలంగాణ పత్రిక

గద్వాల్ పట్టణంలోని పాత హౌసింగ్ బోర్డు కాలానీలో నిన్న విజయ్ కుమార్ ఇంట్లో దొంగతనం జరిగిందికగానేడు సంఘటన స్థలానికి గద్వాల పట్టణ ఎస్ఐ కల్యాణ్ కూమార్ పరిశీలించారుఈ సందర్బంగా ఎస్ఐ మాట్లడుతూ దొంగతనంలో దాదాపుగా 3తులాలు బంగారం మాత్రమే చొరి జరిగిందని వెండి ఇంట్లోనే ఉన్నదని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# వివాహా వేడుకలలో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 13(తెలంగాణ పత్రిక)
జహీరాబాద్ నియోజకవర్గం
ఝరాసంఘం మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో ఈ రోజు జరిగిన ఝరాసంఘం గ్రామం జి.భవాని.కీ.శే.బాబు కుమార్ ల కుమార్తె వివాహా వేడుకల్లో మరియు జహీరాబాద్ పట్టణంలోని తవకల్ ఫంక్షన్ హాల్ లో ఈ రోజు జరిగిన జహీరాబాద్ పట్టణం చౌహన్ కిషన్ (టీచర్) కుమార్తె వివాహా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజి చెర్మన్ వై.నరోత్తం పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ వివాహా వేడుకల్లో శికారి గోపాల్, యం.జైపాల్,అర్జున్ చౌహాన్, సంగ్రామ్ పాటిల్,చెంగల్ జైపాల్,మధు చౌహన్,పవన్ రాథోడ్ సాయి కుమార్ రాజు కుమార్ మహేష్ రాథోడ్ మేఘనాథ్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన లేబర్ పాలసీ శ్రమశక్తి నీతి-2025 రాజ్యాంగ విరుద్ధం

-సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు




పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 13 తెలంగాణ పత్రిక
కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన లేబర్ పాలసీ శ్రమశక్తి నీతి–2025 రాజ్యాంగ విరుద్ధమని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు విమర్శించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో గురువారం శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రమశక్తి నీతి–2025 పై సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ చుక్క రాములు, “ఈ లేబర్ పాలసీతో కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోంది. సమిష్టి బేరసారాల హక్కును హరించి, ఐఎల్ఓ సూత్రాలను పక్కన పెట్టి, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ఈ పాలసీ తెచ్చారు,” అని అన్నారు. దేశంలో కార్మికశక్తిని ఐక్యం కానీయకుండా, కార్పొరేట్ల రాజ్యంలా మార్చడానికి ఈ శ్రమశక్తి నీతి%–%2025 దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. “మన రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం, సమానత్వం, శ్రమకు గౌరవం వంటి విలువలకు ఇది పూర్తిగా విరుద్ధం,” అని ఆక్షేపించారు. దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి పునాది అయిన కార్మికవర్గ హక్కులపై యూనియన్లతో చర్చించకుండా ఏకపక్షంగా అమలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని చుక్క రాములు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ పాలసీని రద్దు చేయాలని, కార్మికవర్గమంతా ఐక్యమై పోరాటాలకు సిద్ధంకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పి. పాండురంగా రెడ్డి, ఎమ్. మనోహర్, ఎ. వీరారావు, ఎమ్. సత్తిబాబు, మాజీ ఆఫీస్ బేరర్లు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం

-దగ్ధమవుతున్న ఫైల్లు
-ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది




తెలంగాణ పత్రిక కుత్బుల్లాపూర్ నవంబర్ 13:
జిహెచ్ఎంసి సర్కిల్ కుత్బుల్లాపూర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అక్కడ ఉన్న ఫైల్ అన్ని తగలబడుతుండడంతో దట్టమైన పగలు అలముకున్నాయి. దీంతో కార్యాలయంలోని ఉన్న సిబ్బంది హుటాహుటిన బయటికి పరుగులు తీశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# టిఎన్జీవోస్ యూనియన్ భవనాల శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) నవంబర్13 తెలంగాణ పత్రిక
ములుగు జిల్లా స్టాపర్::
ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షత అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., టీజీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క సంక్షేమం కోసం మా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఉద్యోగుల సంక్షేమం కోసం మరి కొన్ని కార్యక్రమాలు చేపట్టి వారికి ఏజెన్సీ ప్రాంతాలలో కూడా ఏలాంటి ఇబ్బంది లేకుండా ఉద్యోగం చేసుకునే విధంగా సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీజీవో టీఎన్జీవో భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయుటకు వసతులు సమకూరుస్తామనీ ఉద్యోగుల సంక్షేమానికి కృషి వేస్తామని తెలియజేశారు. ఢటీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ భవన నిర్మాణానికి, గృహ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రి సీతక్కని కోరడం జరిగింది. భవన నిర్మాణాలకు అనుమతించిన జిల్లా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ ఏ సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జగన్మోహన్రావు, టీఎన్జీవో ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు సెక్రటరీ చైతన్య డిజిఓ యూనియన్ సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, సంఘ నాయకులు దీప, కోల రాజేష్ గౌడ్ ఆసనాల శ్రీనివాస్ రాజ్ కుమార్ కిరణ్ కుమార్ శిరీష, కొమురయ్య, రఫిక్, ప్రవీణ్, రాజు, ప్రకాష్ రెడ్డి యశ్వంత్ సంఘ నాయకులు అధికారులు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున దేవస్థానం స్వామి జాతర టెండర్లకు ఆహ్వానం...



గొల్లపల్లి నవంబర్ 13 తెలంగాణ పత్రిక
గొల్లపల్లి మండలం లోని మల్లికార్జున స్వామి జాతరకు సంబంధించిన టెండర్లను ఈనెల 15,వ శనివారం ఉదయం 11 గంటలకు దేవాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు పత్రికా ప్రకటనలో తెలిపారు. గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో గల ప్రసిద్ధ శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఈ నెల 26 తేదీ నుండి వచ్చే నెల డిసెంబర్ 18 వరకు జరగనున్నదని తెలిపారు. కావున ఏడు వారాల పాటు జరిగే శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల్లో కొబ్బరి కాయలు బెల్లం, దుకాణ స్థలాలు, ప్యాలాలు పుట్నాలు, కొబ్బరి ముక్కలు, వాహనాల పార్కింగ్ మొదలైన వాటికి టెండర్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున ఆసక్తి కలిగిన వారు ఈనెల 15 శనివారం రోజు ఉదయం 11 గంటలకు నిర్వహించే టెండర్ లో పాల్గొనవలసిందిగా కోరారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.



రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 13 తెలంగాణ పత్రిక.
రాజేంద్రనగర్ తాసిల్దార్ కార్యాలయంలో గురువారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మొత్తం లబ్ధిదారులు 631 మంది కాగా రూ. 6 కోట్ల 31 లక్షల 73 వేల 196. రూపాయలను ఈ కార్యక్రమంలో పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ సిబ్బంది కార్పొరేటర్లు స్థానిక నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చండి సారు.

-తాగునీటి కొరకు అవస్థలు పడుతున్న గ్రామస్తులు.
-రోడ్డుపై బైఠాయించి ఖాళీ బిందెలతో నిరసన.

కోటగిరి తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 13.



కోటగిరి: తాగునీటి సమస్య తీర్చండి సారు అంటూ నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పలు కాలనీవాసులు గురువారం రోడ్డుపై కాళీ బిందెలతో నిరసన తెలిపారు. గ్రామంలో పూర్తిస్థాయిలో సింగిల్ ఫీజ్ మోటార్ల ద్వారా తాగునీరు అందడం లేదన్నారు. కాలనీలలో కొన్ని రోజులుగా నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనిలో నీటి సరఫరా లేకపోవడంతో విషయాన్ని కార్యదర్శికి సమాచారం తెలిపినట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆగ్రహానికి గురైన కాలనీ వాసులు ఖాళీబందలతో నిరసన వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. కార్యదర్శి వివరణ..... పంచాయితీ ట్యాంకుల నుండి గ్రామ ప్రజలకు కాలనీవాసులకు రెండు పూటలు నీటిని అందిస్తున్నామని అన్నారు. సింగిల్ పీస్ మోటార్ల వద్ద కాలనీవాసులు బట్టలు ఉతకడం స్నానాలు చేయడం నీటిని వృధా చేస్తున్నారని ఆమె అన్నారు. గ్రామపంచాయతీ నందు నేటి వరకు రెండు లక్షల రూపాయలు స్వంతంగా ఖర్చు చేయడం జరిగిందన్నారు. నిధులు రాకపోవడంతో గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను సింగిల్ పిజ్ మోటర్ మరమ్మత్తులు చేపట్టలేక పోతున్నానని తెలిపారు. గ్రామస్తులు ఇంటి పనులు వివిధ పనులు కట్టకపోవడంతో సకాలంలో మరమ్మత్తులను చేపట్టలేకపోతున్నానని కార్యదర్శి తెలిపారు. ఎన్ని రాసాన కార్యక్రమంలో పాల్గొన్న వారు సాయిలు పోచయ్య శరత్ రమేష్ సైదయ్య పెద్ద సైదయ్య రమేష్ సాయిబాబా పెద్ద రాజన్న కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇస్మాయిల్ ఖాన్ పేట్ ఎస్సీ/ఎస్టీ



నవంబర్ 13 తెలంగాణ పత్రిక.
బాలుర హాస్టల్‌లో చోటుచేసుకున్న ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. సంఘటనపై పూర్తి నివేదికను కోరుతూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ ను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ అందించిన వివరాల ప్రకారం, నవంబర్ 12 రాత్రి హాస్టల్ వాచ్‌మెన్ శేఖర్ మద్యం సేవించి, వండిన అన్నం గిన్నెలో కాళ్లు పెట్టిన ఘటన చోటుచేసుకుంది.´ంగారెడ్డి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పి .జానకి దేవి ఇచ్చిన రిపోర్టు ప్రకారం ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనకు బాధ్యుడైన వాచ్‌మెన్ శేఖర్‌ను విధుల నుండి తక్షణమే తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కాంట్రాక్టర్‌కు హెచ్చరిక జారీచేశారు. ప్రతిరోజు హాస్టల్ పర్యవేక్షణ కోసం ఒక ఉపాధ్యాయుని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాల్సిందిగా ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వసతి గృహాలను పర్యవేక్షించాలని అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.

# లోక కళ్యాణం కోసమే జన కళ్యాణ్ దివస్

-బహుజనుల ఆర్థిక సహాయంతో బహుజనుల ఆర్థిక అభివృద్ధి,రక్షణ

(తెలంగాణ పత్రిక13) జోగులాంబ, గద్వాల్,జిల్లా ఇటిక్యాల

-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు

జోగులాంబ ఇటిక్యాలలోక కళ్యాణం కోసమే జన కళ్యాణ్ దివస్ అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు అన్నారు. బహుజనుల ఆర్థిక సహాయంతో ఏర్పడిన ప్రభుత్వం మాత్రమే బహుజనులను అభివృద్ధి చేస్తుందని, మరియు వారికి రక్షణ ఉంటుందన్నారు. గురువారం ఇటిక్యాల మండల కేంద్రంలో ఆయన కార్యకర్తలతో కలిసి విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హాయంలో బహుజనులపై దాడులు , హత్యలు , హత్యాచారాలు జరుగుతున్నాయని.. ఈ ప్రభుత్వాలను, ఘటనలను ఎదుర్కొనేందుకు బహుజనులు అందించే విరాళాలు ఒక ముడి సరుకు లాంటివని అన్నారు. బహుజన ఉద్యమంను ముందుకు తీసుకెళ్లడానికి ఇవి దోహదపడతాయన్నారు. బహుజనులు ఐక్యత చాటే సమయం ఆసన్నమైందన్నారు. బీసీ , ఎస్సీ , ఎస్టీ కులాలు విరాళాలను అందించి బహుజన ఉద్యమానికి సహాయ పడాలన్నారు. అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ కల్పించినటువంటి రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగాలు పొందిన బహుజన ఉద్యోగులు సైతం "పే బ్యాక్ టు ద సొసైటీ "చేయాలన్నారు.



బహుజనులు ఏ సామాజిక వర్గం నుండి అభివృద్ధి చెందారో ఆ సామాజిక వర్గానికి సేవ చేయాల్సిన సమయం కూడా ఆసన్నమైందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ దేశంలో బహుజనులు అభివృద్ధి చెందాలన్న మరియు వారికి రక్షణ కావాలన్నా కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , నారాయణ గురు , పెరియర్ ఈవి రామస్వామి నాయకర్ , బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ గార్ల ఆశయాలు కొనసాగించాలంటే తప్పనిసరిగా బహుజనులు ఆర్థిక విరాళాలను అందించి బహుజన ఉద్యమానికి తోడ్పడాలని సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహెదా బీ , కురువ రామకృష్ణ , బోయ చిన్నరాజు , తిమోతి సునీల్ ఇతరులు పాల్గొన్నారు.

# తాగునీటి పంపిణీలో ఇబ్బందులు తలెత్తితే ఉద్యమాలకు సిద్ధం -ఎమ్మెల్యే జిఎంఆర్ హెచ్చరిక

రిజర్వాయర్లలో నీటి నిల్వలు ఉన్నా పంపిణీలో జాప్యం ఎందుకు? అధికారులపై తీవ్ర అసహనం ప్రజల దాహార్తి తీర్చిన తర్వాతే పరిశ్రమలకు నీటి సరఫరా

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 13 తెలంగాణ పత్రిక

మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి ప్రతి రోజు స్వచ్ఛజలాలు అందించాల్సిన గ్రామీణ నీటిపారుదల విభాగం అధికారులు పంపిణీ వ్యవస్థలో ఘోరంగా విఫలమవుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) తీవ్రంగా విమర్శించారు. గురువారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ మరియు గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యుఎస్) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం, లకడారం, ఇస్నాపూర్, పాశమైలారం, క్యాసారం, చిట్కుల్, తెల్లాపూర్ పరిధిలోని పోచారం, ఇంద్రేశం పరిధిలోని బచ్చుగూడ, ఇంద్రేశం, రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్నకంజర్ల, ఐనోలు గ్రామాలతో పాటు అమీన్పూర్ పరిధిలోని సుల్తాన్పూర్, వడకపల్లి, దాయర తదితర ప్రాంతాలకు



గత రెండు సంవత్సరాలుగా మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీరు సరఫరా సక్రమంగా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు."మూడు నెలలకు ఒకసారి సైతం మంచినీరు రావడం లేదు. ప్రజలు ఎలా బతకాలి?" అని ప్రశ్నించిన ఎమ్మెల్యే, "సింగూరు, కాళేశ్వరం రిజర్వాయర్లలో సరిపడా నీటి నిల్వలు ఉన్నప్పటికీ పంపిణీలో జాప్యం ఎందుకు?" అంటూ అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై గతంలోనూ సమీక్షలు చేసినా మార్పు రాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. పాశమైలారం పారిశ్రామిక వాడకు మాత్రం నిరాటంకంగా మంచినీరు సరఫరా అవుతుందని పేర్కొంటూ, "పరిశ్రమలకు నీళ్లు ఇవ్వడాన్ని మేము వ్యతిరేకించము. కానీ ప్రజల దాహార్తి తీర్చిన తర్వాతే పరిశ్రమలకు సరఫరా జరగాలి" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల జీవనాధారమైన తాగునీటి విషయంలో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజా ఆగ్రహం తప్పదని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాలు, కాలనీల ప్రజల నుండి తాగునీటి సమస్యలపై ప్రతిరోజూ వందలాది ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. "ఖాళీ బిందెలతో రహదారులపై తిరిగే పరిస్థితులు తలెత్తకుండా తక్షణమే పంపిణీ చర్యలు చేపట్టాలి" అని అధికారులను ఆదేశించారు.

నిధుల కొరత ఎదురైతే తాను నేరుగా ప్రభుత్వంతో మాట్లాడతానని, అవసరమైతే సిఎస్ఆర్ నిధులు కూడా వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. రాబోయే వారం రోజుల్లో పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి ప్రతి గ్రామానికి నిర్దేశించిన విధంగా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్, ఈఈ విజయలక్ష్మి, డీఈలు హరీష్, శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న బిస్లరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

-తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

-కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని వినూత్న నిరసన

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 13 తెలంగాణ పత్రిక

పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ (సిఐటియు) కన్వీనర్ అతిమేల మాణిక్ నేతృత్వంలో గురువారం పాశమైలారం పారిశ్రామిక వాడలో గల బిస్లరీ వాటర్ పరిశ్రమ ముందు కార్మికులు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని వినూత్నంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ, కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ



యూనియన్ ఏర్పాటు చేసుకున్న కార్మికులను బిస్లరీ యాజమాన్యం అన్యాయంగా తొలగించిందని తీవ్రంగా విమర్శించారు. యూనియన్ పెట్టుకున్నందుకే ఉద్యోగాల నుంచి తొలగించడం చట్ట విరుద్ధమని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమతో కోట్ల లాభాలు గడుస్తున్న యాజమాన్యం, వారి భద్రత, సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని అన్నారు. శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులను బెదిరించడం అన్యాయం అని తెలిపారు. యాజమాన్యం వెంటనే సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిస్లరీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ శేఖర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు నాగరాజు, కోశాధికారి నవీన్, సిఐటియు నాయకులు రాజు, వెంకటేష్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తిక ఏకాదశి సందర్భంగా లక్ష బిల్వార్చన



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 13 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్టలో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తిక మాస ఏకాదశి సందర్భంగా శనివారం ఉదయం స్వామివారికి లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి అనుగ్రహం పొందాలని ఆయన కోరారు.

# పూడూరులో రామాలయ నిర్మాణానికి విరాళాలు



కోడిమ్యాల నవంబర్ 14. తెలంగాణ పత్రిక

కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించబడుతున్న శ్రీ రామాలయ నిర్మాణానికి గ్రామస్థులు ఉదారంగా విరాళాలు అందించారు.కోటగిరి స్రవంతి కమలాకర్ (రాజేశం) రూ. 25,116/- విరాళం అందించగా, ఎగుర్ల లక్ష్మి బీరయ్య ( ఏల్లయ్య) రూ. 11,116/- విరాళం సమర్పించారు.దాతల సేవాభావాన్ని కొనియాడుతూ రామాలయ కమిటీ సభ్యులు కడారి మల్లేశం, కాట్నాపల్లి అనిల్, వడ్లకొండ నర్సయ్య, పైడిపల్లి సతీష్ రావు, ఇనుకొండ ప్రభాకర్ రెడ్డి, తాడ్వాయి అన్వేష్ రెడ్డి, కుంట శ్రీనివాస్, ఏముండ్ల తిరుపతి, కుంట రవి తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్థులు కూడా రామాలయ నిర్మాణానికి విరాళాలు అందిస్తున్న వారిని అభినందించారు.ఇంకా దాతలు వస్తురూపకంగా ధన వస్తు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలి (టి యు సి ఐ) పార్టీ డిమాండ్

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 13.



మల్టీ నేషనల్ కంపెనీల ప్రయోజనాలకై పనిచేస్తున్న మోడీ విధానాలను వ్యతిరేకిద్దాం. ఈపీఎఫ్ కార్మికులందరికీ 9వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి. ముఖ్య మంత్రి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన బీడీ కార్మికులందరికీ జీవనభృతిని ఇవ్వాలి. బి. మల్లేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) జిల్లా ఉపాధ్యక్షులు. మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలంటూ కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బి మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం నాడు బోధన్ పట్టణంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు మరెన్నో త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి బడా కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని తీవ్రంగా విమర్శించారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల మూలంగా కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకోవాలన్న, సమ్మెలు చేయాలన్న, తమ హక్కులకై పోరాటాలు చేయాలన్నా ఇప్పటి మాదిరిగా చేయలేరని వీటిలో అనేక మార్పులను చేశారని దాంతో కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈపీఎఫ్ కార్మికులకు ఇచ్చేటటు వంటి పెన్షన్ 9వేల కు పెంచి ఇవ్వాలని, కార్మికుల పిఎఫ్ డబ్బులను షేర్ మార్కెట్లో పెట్టొద్దని, పీఎఫ్ లో ఉన్న తప్పులను సరిచేసి కార్మికులకు రావలసిన డబ్బులను వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన బీడీ కార్మికులకు అందరికీ జీవ నభృతిని ఇవ్వాలని ఇతర హామీలను కూడా అమలు చేయాలని బి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి.లక్ష్మి, హరి ప్రియ, సవిత, కవిత, నవీన, సునందా, గంగామణి, లక్ష్మి మరియు కార్మికులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు అన్నదానం.

కోదాడ : నవంబర్ 13 (తెలంగాణ పత్రిక)



మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామం సాయి మందిరం లో దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటీనిడి శ్రీనివాసరావు సుజాత దంపతులు అన్నదాతలుగా వ్యవహరిస్తూ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నల్లబండగూడెం గ్రామానికి చెందిన హేమశ్రీ హైదరాబాదులోని శ్రీదేవి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అసాధారణ ప్రతిభను కనబరిచి రెండు బంగారు పతాకాలను దక్కించుకోవడంతో ఆమెను ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, శరభయ్య, ఆదినారాయణ, రామారావు, కొత్త గురవయ్య, శివరామకృష్ణ పాపారావు, అర్చకులు సాయి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వధించిన బండి సంజయ్



**ముస్తాబాద్ నవంబర్ 13(తెలంగాణ పత్రిక)**

ముస్తాబాద్ మండలంలోని రామలక్ష్మణ పల్లె గ్రామ మాజీ సర్పంచ్ ధమ్మ రవీందర్ రెడ్డి కూతురు వివాహానికి కేంద్ర హెూం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపీ,మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్,రమేష్ రెడ్డి,పొన్నాల సత్యం,చిట్నేని శ్రీనివాసరావు వంశీ,సుధాకర్,పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్,బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాల ను ముందుగానే అరికట్టవచ్చు...

**-మీ భద్రత మా బాధ్యత**
**సీఐ విశ్వేశ్వర్**

**పరకాల నియోజకవర్గం నవంబర్ 13 తెలంగాణ పత్రిక**



ఇటీవలి కాలంలో కొన్ని ప్రాంతాలలో దొంగ గతనాలు చోటుచేసుకోవడంతో, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి కింది సూచనలను తప్పనిసరిగా పాటించగలరు. రాత్రి వేళల్లో ఇళ్ల తలుపులు, కిటికీలను బిగించి మూసి ఉంచండి. ఇంటి ముందు, వెనుక భాగాల్లో లైట్లు వెలిగించి ఉంచండి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గమనించిన వెంటనే గీసుగొండ పోలీస్ స్టేషన్ లేదా 100కు డైల్ సమాచారం ఇవ్వండి. బంగారు నగలు, నగదు వంటి విలువైన వస్తువులను ఇంట్లో కాకుండా సురక్షిత ప్రదేశాల్లో భద్రపరచండి. మీ ఇళ్ల వద్ద సిసి టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగ తనాలను ముందుగానే అరికట్టవచ్చు. పోలీసు రాత్రి గస్తీ బృందాలకు పూర్తి సహకారం అందించండి.గ్రామాల యువత అలర్ట్‌గా ఉండి, అనుమానిత వ్యక్తులు లేదా తెలియని వాహనాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగలరు.ప్రజల సహకారమే దొంగ గతనాల మరియు నేరాల నివారణకు ప్రధాన బలం. మీ భద్రత - మా బాధ్యత. గీసుగొండ పోలీస్ -ప్రజల సేవలో ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది.మీ ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్‌జి.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి



**ఆమనగలు నవంబర్ 13 తెలంగాణ పత్రిక**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల్ చుక్కాపూర్ గ్రామ పంచాయతీలోని చుక్కాపూర్ యాదవ సంఘం అధ్యక్షుడు కాగుల శేఖర్ యాదవ్ తండ్రి పరమపదించిన విషయం తెలుసుకొని వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ మరియు చుక్కపూర్ మాజీ ఎంపీటీసీ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. అతని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం కల్పించారు. ఈ నివాళులర్పించిన వారిలో చుక్కాపూర్ రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మకొండ మల్ రెడ్డి, చుక్కాపూర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్నమోని మల్లేష్, చుక్కపూర్ మాజీ వార్డ్ మెంబర్ శ్రీను, శ్రీధర్ రెడ్డి, కోడిగంటి వెంకటయ్య,రవి, నదు నరేష్ రెడ్డి, సంతోష్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు.

# ఫెడరేషన్ ద్రోహి బసవపున్నయ్య...

**సంఘం నుంచి శాశ్వత బహిష్కరణ**
**15న రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం**

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 13:**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లో అనేక అక్రమాలకు అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్న ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య సంఘ ద్రోహి అని, అతనిని ఫెడరేషన్ యూనియన్ నుంచి శాశ్వతంగా బహిష్కరిస్తున్నట్లు పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, వ్యవస్థాపక సభ్యులు ప్రకటించారు. గురువారం హైదరాబాద్ లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన అత్యవసర సమావేశంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్, వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు,కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడి బాపురావు, సీనియర్ జర్నలిస్టులు, వ్యవస్థాపక సభ్యులు ఎం.యాదగిరి, కే. సారంగపాణి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడినైన మామిడి సోమయ్యతో పాటు మరో నలుగురు సీనియర్ నాయకులు, వ్యవస్థాపక సభ్యులను సంఘం నుంచి బహిష్కరించినట్లు బసవపున్నయ్య ప్రకటించడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర కార్యవర్గం జరగకుండానే జరిగినట్లు అబద్ధపు వార్తలు సృష్టించి ప్రకటన చేయటం హాస్యాస్పదమని, బైలా ప్రకారం సంఘం అధ్యక్షుడిని, ఇతర ఆఫీస్ బేరర్లను బహిష్కరించేందుకు కార్యవర్గానికి గానీ, సంఘ ప్రధాన కార్యదర్శికి గానీ ఎటువంటి హక్కు లేదని సమావేశంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసిందని,కొత్త కమిటీని ఎన్నుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయకుండా, విస్తృత సమావేశం ఏర్పాటు చేయాలన్న అధ్యక్షుడి విజ్ఞప్తిని పట్టించుకోకుండా తన పదవిని కాపాడుకునేందుకు బసవ పున్నయ్య అడ్డదారులు తొక్కుతున్నారని ధ్వజమెత్తారు. దీనిపై ఇప్పటికే ఆయనకు లీగల్ నోటీస్ కూడా జారీ చేయటంతో పాటు లీగల్ నోటీసు సంబంధించి పబ్లిక్ నోటీస్ కూడా వార్తాపత్రికల్లో ప్రచురించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బెంబేలెత్తి పోయిన బసపున్నయ్య హడావిడిగా ఈ ప్రకటన జారీ చేశారని అన్నారు. ఇది చెల్లదని, ఒకవేళ సంఘంలో జరుగుతున్న పరిణామాలకు ఆయన సమాధానం చెప్పదలుచుకుంటే లీగల్ నోటిస్ కు సమాధానమిచ్చి లేబర్ కమిషనర్ కు తెలియజేసి, తన వాదనను వినిపించాలని అన్నారు. సంఘం ఎవరిదో... దాంట్లో ఎవరికి ఏమేమి హక్కులున్నాయో వాటిని సాధించుకోవచ్చని,అది చేయకుండా మతిభ్రమించి సంఘం కోసం, జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేస్తున్న నాయకులను, బహిష్కరిస్తున్నామని ప్రకటించడం దుర్మార్గమని అన్నారు.మహాసభ నిర్వహించే గడువు దాటిపోయి సంవత్సరం అవుతున్నా, తర్వాత కూడా మహాసభ నిర్వహించకుండా కాలయాపన చేస్తూ, అతనే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పునాదులు వేసి, సమావేశాలు నిర్వహించకుండా, బాధ్యత రహితంగా ప్రవర్తిస్తూ, అధ్యక్షునితో ఏ విధమైన సంబంధాలు లేకుండా, మాట్లాడకుండా,శత్రువుగా తయారై... ఈ అక్రమ చర్యలకు పాల్పడుతున్నాడని అన్నారు. సంఘం ఆర్థిక లావాదేవీల విషయంలో పదేళ్లుగా బసవపున్నయ్య అనేక అక్రమాలకు పాల్పడి సభ్యులకు లెక్కలు చెప్పకుండా నిధుల దుర్వినియోనికి పాల్పడిందే కాకుండా ప్రత్యారోపణలు చేస్తూ మొండిగా, మూర?ంగా వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. అంతేకాకుండా సంఘాన్ని బలోపేతం చేయకుడా, కార్యక్రమాలు నిర్వహించకుండా సంఘాన్ని కుంటుపరిచాడని అన్నారు. సంఘం విచ్చిన్నం కావడానికి బాధ్యుడు బసవపున్నయ్యనే అని,ఆయనపై చర్యలు తీసుకునేందుకు, సంఘం బాధ్యతల నుండి తప్పించేందుకు సభ్యులంతా ఆలోచిస్తున్న తరుణంలో ఈ చర్యలకు పాల్పడి సంఘాన్ని ఆబాసు పాలు చేయడానికి పూనుకున్నాడని అన్నారు. రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తిని, లిఖిత పూర్వకంగా పంపిన నోటీసులను ఖాతరు చేయకుండా, ఎటువంటి సమాధానం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడని అన్నారు. ఇది చాలా పెద్ద తప్పిదమని, ఫెడరేషన్ లో 18 ఏళ్ళు ప్రజాశక్తి, నవతెలంగాణ పత్రిక ప్రతినిధిగా బసవపున్నయ్యకు పెద్ద పీట వేసామని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధ్యక్షులుగా, తెలంగాణలో ప్రధాన కార్యదర్శి గా, రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యులుగా అతనికి అవకాశం ఇచ్చామని అన్నారు. 18 ఏళ్ళు సభ్యులను మోసం చేశాడని, సంఘంలో ఏ ఒక్క జర్నలిస్టుకు న్యాయం చేయలేదని అన్నారు. గత రాష్ట్ర మహాసభలో ప్రజాస్వామ్య బద్ధంగా ఫెడరేషన్ కు ఎన్నికలు జరగాలని కోరినా వినకుండా దుర్మార్గంగా వ్యవహరించాడని అన్నారు.18 ఏళ్ళ పదవీ కాలంలో "తొండ ముదిరి ఊసరవెల్లి" అయినట్లు అధికార దాహం పట్టుకుని, ఫెడరేషన్ ను నిర్మాణం చేసిన వారి మీద గర్జించడం ప్రారంభించడని అన్నారు. చివరికి రాష్ట్ర కమిటీని తనే రాసుకునే స్థాయికి ఎదిగాడని మండిపడ్డారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన రాష్ట్ర మహాసభలను గడిచిన పదకొండేళ్ళలో కేవలం ఒక సారి మాత్రమే మహాసభను నిర్వహించాడని చెప్పారు.

**అప్రాజస్వామికంగా వ్యవహరిస్తున్న పున్నయ్య...**

టిడబ్ల్యూజేఎఫ్ కు సేవకుడుగా కాకుండా, పెత్తనం చేసే వ్యక్తిగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఆయన వ్యవహారం, పనితీరుపై పలుమార్లు ఆయన పనిచేస్తున్న సంస్థ అధిపతులకు, పెద్దలకు కూడా వివరిస్తూలిఖితపూర్వకంగా తెలియజేసి నప్పటికీ ఏ విధమైన మార్పు రాలేదని అన్నారు. ఈ గందరగోళ పరిస్థితుల పట్ల సంఘం సభ్యులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, దీనిపై ఇప్పటికే చర్చించేందుకు విస్తృతస్థాయి సమావేశం ఈనెల 15వ తేదీన హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని విషయాలపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సంఘం కార్యకలాపాలను ముందుకు తీసుకుపోయేందుకు మహాసభలు జరగని జిల్లాల్లో మహాసభలు జరపడం జరుగుతుందన్నారు. అదే విధంగా సంఘాన్ని విచ్చినం చేస్తూ, తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్,రాష్ట్ర వ్యవస్థాపక సభ్యులు యాదగిరి, సీనియర్ జర్నలిస్టు సారంగపాణి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండలంలో ఐకెపి, పిఎసిఎస్. ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబరు 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-**





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, అయోధ్యాపురం, మచ్చర్ల ,బొద్దుగొండ, గూడూరు మండల కేంద్రంలోనూ ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్ గురువారం రోజున, ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ కు ఘన స్వాగతం పలికారు. రైతులు పండించిన పంటపై తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ, "రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం చే ప్రతి రైతు కుటుంబానికి మద్దతు లభిస్తోంది అని పేర్కొన్నారు. గ్రామ రైతులు, నాయకులు ఎమ్మెల్యే కు నాగలి బహుకరించి, రైతు పక్షపాతి ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేరు గడిస్తున్నదని కొనియాడారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది. ఐకెపి, పిఎసిఎస్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు న్యాయమైన మద్దతు ధర ( ఎం ఎస్ పి ) అందుతుందని, ధరతోపాటు ప్రతి క్వింటాకు 500 రూపాయల చొప్పున బోనస్ ను రెండు మూడు రోజుల వ్యవధిలోని రైతులకు చెల్లిస్తుందని అన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల యాజమాన్యం రైతులను ఇబ్బందులు పెట్టవద్దని, వరి ఫేమశాతం వరి తేమ 17% ఉంటే కొనుగోలు చేయాలని, అంతకంటే తేమ శాతం ఎక్కువగా ఉంటే రైతులు వరి ధాన్యాన్ని ఆర మూవరి ధాన్యాన్ని ఆరబోసి కొనుగోలు కేంద్రాలకు విక్రయించాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంటను విక్రయించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ధైర్యంగా ముందుకు సాగాలి, రైతు కష్టానికి విలువ ఇవ్వడం మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం, అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయ రంగానికి బంగారు యుగం మొదలైంది. రైతుల శ్రమ ఫలించే రాష్ట్రాన్ని మనం నిర్మించుకుందాం, అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డైరెక్టర్లు, వ్యవసాయ అలాగే రెవెన్యూ అధికారులు, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావో

**రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 13 తెలంగాణ పత్రిక.**

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి లో గురువారం నాడు బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న వయసులో వివాహాలు చేయవద్దని ప్రతి అమ్మాయికి గ్రాడ్యుయేషన్ అయిన తర్వాత మాత్రమే పెళ్లి చేయాలని అమ్మాయికి భవిష్యత్ ముఖ్యమని ప్రతి ఒక్కరూ అమ్మాయిల చదువుకు తోడ్పడాలని ముఖ్యంగా ముస్లిం కమ్యూనిటీలో ప్రతి అమ్మాయికి చదువు పోషకాహారం అందివ్వలని కుటుంబ నియంత్రణ పాటించాలని 18 సంవత్సరాలు నిండిన అమ్మాయిలకు మాత్రమే వివాహాలు జరపాలని సూచించారు. ఎక్కడైన బాల్యవివాహాలు జరిపినట్లైతే 1098 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత, మైలార్ దేవుపల్లి ఏఎస్ఐ, సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ టీచర్స్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ పాల్గొన్నారు.



# పేదవారి సొంటింటి కలను నేరవెర్చేందుకు సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి







**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 13**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులను గురువారం కలెక్టర్ పర్యవేక్షించారు.పేదవారి సొంటింటి కలను నేరవెర్చేందుకు సింగిల్ బెడ్ రూమ్ ఇంటి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.పట్టణంలో రామస్వామి గుట్ట వద్ద సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు మొత్తం 2160 మంజూరయ్యాయని బ్లాక్ కి 16 ఇండ్లు చొప్పున 135 బ్లాక్ లో నిర్మాణం చేపడుతున్నామని ఇప్పటికే 124 బ్లాక్ లలో 1984 ఇల్లులు పూర్తయ్యాయని, 11 బ్లాక్ లోని 176 ఇల్లులు స్లాబ్ పూర్తి అయి గోడల పనులు జరుగుతున్నాయని వాటిని త్వరగా పూర్తి చేస్తామని, సెప్టిక్ ట్యాంక్,రెండు నీటి సంపులు,సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు పురోగతిలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ ఇందిరమ్మ కాలనీ మొత్తం తిరుగుతూ గృహాలను, రోడ్లను అలాగే నిర్మాణంలో ఉన్న నీటి సంపూ,సెప్టిక్ ట్యాంక్,హాస్పిటల్ పనులు అలాగే విద్యుత్ సరఫరా లాంటి తదితర పనులు పరిశీలించడమే గాకుండావేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ ఏటీసీ ద్వారా మంచి నైపుణ్యాలు నేర్చుకొని ఉపాధి కల్పన పొంది జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. తదుపరి వేపలసింగారం పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ చేసి సీరియల్ రిజిస్టర్ ను పరిశీలించి ఎంతమంది ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చారని అడగగా ఇప్పటి వరకు 14 మంది తెచ్చారని, తేమ శాతం 17 రాగానే ధాన్యం శుభ్రపర్చి కాంటా వేసి మిల్లులకు తరలిస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం హుజూర్ నగర్ ఆర్డీఓ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో 338 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని రైతులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మౌళిక వసతులు కల్పించామని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధరతో పాటు సన్నాలకు బోనస్ పొందాలని కోరారు.ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెంటనే ట్యాబు ఎంట్రీ చేసి 48 గంటల లోపు రైతుల అకౌంట్ లో డబ్బులు జమ అయ్యేలా చూస్తున్నామని తెలిపారు. డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, ఆర్ %ఉ% బి అతిథి గృహం నిర్మాణ పనుల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించానని అన్నారు.జిల్లాలో భూ భారతి దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ప్రతి రోజు భూ భారతి, ధాన్యం కొనుగోలు పై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఆర్డీఓ శ్రీనివాసులు,హౌజింగ్ పిడి సిధ్దార్థ, ఎంపిడిఓ సుమంత్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డి ఈ జంగయ్య, డి టి నాగేందర్, ఏ ఈ సాయి రాం రెడ్డి,వర్క్ ఇన్స్ పెక్టర్ అబ్దుల్లా, పి ఏ సి ఎస్ సి ఈ ఓ వీరబాబు, సెంటర్ ఇంచార్జి హరీష్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పరిమితికి మించి రవాణా చేయవద్దు.

**మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు.**

**ప్రయాణ సమయంలో మూలమలుపుల వద్ద ఇండికేటర్స్, లైట్స్ తప్పనిసరిగా ఉపయోగించాలి.**

**సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక): నవంబర్ 13**





పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంగాలో భాగంగా హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలో రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల ప్రజాకు అవగాహన కోసం ఎఫ్ సి ఐ గూడం వద్ద కూలీల తో హుజూర్ నగర్ ఎస్ ఐ డి.మోహన్ బాబు తో పాటు సీఐ జి.చరమంద రాజు ముఖ్య అదితిగా వచ్చి ఈ క్రింది సూచనలు చేసినారు.

ఆటోలలో ప్రయాణికులను ఎక్కువగా ఎక్కవద్దు. కూలి పనులకు వెళ్లే కూలీలను పరిమితికి మించి రవాణా చేయవద్దు. కూలీలను గూడ్స్ వాహనాలలో ఎక్కించవద్దు.మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు వ్యవసాయ వాహనాలను తప్పుడు మార్గంలో తీసుకెళ్లవద్దు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు. గూడ్స్ వాహనాలలో ప్రయాణికులను ఎక్కించవద్దు. రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయవద్దు.ఎక్కడపడితే అక్కడ రోడ్లను దాటవద్దు. రైతులు, పశువుల కాపర్లు పశు వులను రోడ్ల వెంట తొలకెళ్లవద్దు. ప్రయాణ సమయంలో మూలమలుపుల వద్ద ఇండికేటర్స్, లైట్స్ తప్పనిసరిగా ఉపయోగించాలి.మద్యం మత్తులో, నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దు. దూర ప్రయాణాలు చేసే సమయంలో మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవడం ముఖ్యం. క్లిష్ట పరిస్థితుల్లో, క్లిష్ట సమయాల్లో వాహనాలను నడపవద్దు, ప్రయాణాలు వాయిదా మంచిది. వాహనాలు కండిషన్ లో ఉండాలి, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి, అనుమతి పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. ఇట్టి కార్యక్రమం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధిక లాభాలు చేకూర్చే ఆయిల్ పామ్ పంటను రైతులు సాగు చేసేలా చూడాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) నవంబర్ 13**





సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లాలోని పిఎసిఎస్ ,అధ్యక్షులు,కార్యదర్శులు ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగుపై సమావేశం నిర్వహించారు. భారత దేశం మలేషియా, ఇండోనేషియా, ఆగ్నేషియా దేశాల నుండి లక్ష కోట్లు ఖర్చుపెట్టి ఏడీబుల్ ఆయిల్ ను దిగుమతి చేసుకుంటున్నదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాలలోని భూములు ఆయిల్ ఫామ్ కు సానుకూలంగా ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వం 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా ఎంచుకొని ముందుకెళ్తుందని, జిల్లాలో ఇప్పటికే 5560 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరిగిందని, 2025-26 సంవత్సరానికి 3000 ఎకరాలు లక్ష్యంగా ఎంచుకోగా, 2011 ఎకరాలను గుర్తించి, 1139 ఎకరాలకు సబ్సిడీ మంజూరు చేయగా 696 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం పూర్తి అయినదని స్పష్టం చేశారు. వరిలాంటి సాంప్రదాయ పంటలనుండి అధిక లాభాలను చేకూర్చే ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకి ఎకరానికి .50,918 రూపాయలు సబ్సిడీ ద్వారా అందిస్తున్నదని ,ఒక్కసారి మొక్క నాటితే మూడు నుంచి నాలుగు సంవత్సరాల నుండే పంట దిగుబడి వస్తుందని, అలాగే అంతర పంటగా కూరగాయలు, పూలు , కంది,పెసర లాంటి పంటలు సాగు చేసి లాభాలు పొందవచ్చని తెలిపారు. తక్కువ శ్రమతో, తక్కువ నీటి వనరులతో,ఎక్కువ కాలం లాభాలు చేకూర్చే ఆయిల్ ఫామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటలకు తీసుకొని వెళ్లి అక్కడ రైతులకు సాగు కు అయ్యే ఖర్చు, శ్రమ,వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వ్యాపారం, ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతాలలో నివసించే వారికి స్వగ్రామంలో భూములు ఉంటే పామాయిల్ సాగు అనుకూలంగా ఉంటుందని ఆసక్తి ఉన్న అలాంటి వారిని గుర్తించి సాగు చేసుకునేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు ఈ సంవత్సరం నుండి ప్రతి సహకార సొసైటీ పరిధి లో వెయ్యి ఎకరాల చొప్పున 47 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను అవగాహన పరచాలని సొసైటీ అధ్యక్షులకు,కార్యదర్శిలకు కలెక్టర్ సూచించారు. రైతులు పండించిన పంటను నిలువ చేసేందుకు స్థలం ఉన్న పిఎసిఎస్ లు నాబార్డ్ ద్వారా రుణాలు తీసుకొని గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించుకోని వాటిని అద్దె ప్రతిపాదికన లీజుకి ఇచ్చి రుణాలు చెల్లించుకోవాలని సూచించారు తదుపరి హర్టికల్చర్ టెక్నికల్ అధికారి మహేష్ పి పి టి ద్వారా ఆయిల్ పామ్ సాగు కి సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి ప్రవీణ్, ఉద్యానవన అధికారి నాగయ్య, వ్యవసాయ అధికారి నివేదిత,నాబార్డ్ డీడీఎం వినయ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య, పిఎసిఎస్ అధ్యక్షులు, కార్యదర్శులు,అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

# అంబేద్కర్ భవన్ కు దారి లేక ఇబ్బందులు : స్థానిక ప్రజలు

**జన్నారం మండల ప్రతినిధి నవంబర్13(తెలంగాణ పత్రిక)**



మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ కు దారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు తెలిపారు. జన్నారంలోని రామాలయం నుండి అంబేద్కర్ భవన్ కు కచ్చా రోడ్డు ఉంది. అయితే ఆ భవనం కుంట ప్రాంతంలో ఉండడంతో రహదారికి ఇరువైపులా డ్రైనేజీ నీరు ప్రవహిస్తోంది. ఇటీవల కలెక్టర్ ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు రోడ్డును నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు స్పందించి అంబేద్కర్ భవన్ కు రోడ్డు నిర్మించాలని వారు కోరారు.

# రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య (ఆర్ బి ఎస్ కే)ఆధ్వర్యంలో విద్యార్థుల కు వైద్య పరీక్షలు



**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 13)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి ప్రాథమిక పాఠశాలలో ఈరోజు రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం(ఆర్ బి ఎస్ కే) ద్వారా వైద్యులు విద్యార్థులకు, అనీమియా, రక్త పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని పౌష్టికాహారం తినాలని చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డా. లహరిక,డా. పావని, ఘోస్ ఫార్మసిస్ట్, సౌజన్య ఏఎన్ఎం, ప్రధానోపాధ్యాయులు జి. గురుదేవ్,ఉపాధ్యాయులు రాజశేఖర్,అలాగే అంగన్వాడీ టీచర్ భారతి, పాల్గొనడం జరిగింది

# ఆదిభట్ల మున్సిపాలిటిలో ఏసీబీ దాడులు

**-75 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వరప్రసాద్ ఆదిబట్ల మున్సిపాలిటి**

**నవంబర్ 13 (తెలంగాణ పత్రిక):-**



రంగారెడ్డి జిల్లా,అధిబట్ల మున్సిపల్ ఆఫీస్ లో ఏసీబీ గురువారం సోదాలు నిర్వహించింది.ఆధిబట్ల మున్సిపల్ (టి.పి.ఓ) టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వర ప్రసాద్,అసిస్టెంట్ వంశీ ఇల్లు పర్మిషన్ విషయంలో ఆనంద్ అనే వ్యక్తి నుండి 75 వేల రూపాయలు తీసుకుంటుండగా పక్క సమాచారంతో ఏసీబీ దాడులు నిర్వహించింది.హైదరాబాద్ సిటీ రేంజ్-2 డీఎస్పీ శ్రీధర్ ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి.

# మొక్క జొన్న రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు...

**-వెయ్యి క్వింటల్ల ధాన్యం ఇప్పటికే కొనుగోలు చేసాం..**

**-మొక్కజొన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలి..**

**-మార్కెట్ కమిటీ ఛైర్మన్ భీమ సంతోష్**

**గొల్లపల్లి నవంబర్ 23 తెలంగాణ పత్రిక**



గొల్లపల్లి మండలంలో అడ్డూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ యార్డులో స్థలం లేకపోవడం వలన శ్రీరాముల పల్లె గ్రామంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఇప్పటికే 1000 క్వింటాళ్ల మక్కలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కాబట్టి రైతులు కొంతమంది చేసే అసత్య ప్రచారాలను నమ్మకుండా ఇంటి వద్ద మక్కలను 14 శాతం తేమ వచ్చేలా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ పొరపాటు రాజిరెడ్డి, డైరెక్టర్లు రైతులు పాల్గొన్నారు.